ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వినాయకచవితి ప్రత్యేక సంచిక



31-8-1979

75 పైసల

పౌష్టిక అనుభవము
మరొకటి ఇవ్వజాలదు

ఔను! యమ్మీ యమ్మీ ట్రూ బిస్కట్లు ఆనందంతో అనుభవింపదగినవి రుచికరంగా కరకరలాడుతూంటాయి. ఎన్నిసార్లైనా అల్లా నోట్లో వేసుకోకుండా వుండలేరు! తేనె, గ్లూకోజ్, పాలపొడి, ఏలక్కాయల ఎసెన్స్, తాజా ఎండు కొబ్బరి మొదలైన సహజ పౌష్టిక పదార్థాలు అతి జాగ్రత్తగా సూత్రీకరింపబడి విస్తృత ప్రయోగ ఫలితంగా ఏర్చి కూర్చిన శ్రేణి.

హనీ గ్లూకోజ్

తీయని బలవర్ధకమైన బిస్కట్లు, తగినంత అధిక పాళ్ళలో తేనె, ద్రవరూపంలో గ్లూకోజు చేరియున్నవి. ప్రతీ ప్యాకెట్ 350 క్యాలరీల శక్తిని కలిగిస్తుంది.

నీస్

కమ్మని కొబ్బరి బిస్కట్లు - తాజా ఎండు కొబ్బరి పుష్కలంగా వుండటంచేత అసలైన కొబ్బరి రుచినిస్తాయి.

"యాలక్కాయి" కస్టర్డ్ క్రీమ్

చప్పరించడానికి స్వాదుష్టమైన క్రీమ్ బిస్కట్లు అసలైన యాలకులతో. ఎంతో ఉత్తమమైన క్రీమ్ బిస్కట్లు.

మారీ

కొంచెం తీపితో గరగరలాడుతూ కాఫీ, టీలతో తీసుకోడానికి అనువుగా వుంటాయి. మీ పానీయాలతోపాటు తినడానికి ఆదర్శమైనవి


ఇంకా ఎన్నెన్నో

వీటిలో ప్రతిదీ కూడా విశిష్టకరమైన పొట్లంలో ఉంటుంది. వాస్తవానికి బిస్కట్ల తయారీలలో మేమొక్కరమే సెలోఫేన్ (పొట్లం కట్టడానికి ఖరీదైన కాగితం) ధారాళంగా.వుపయోగిస్తాము. నేరుగా బిస్కట్లను చుట్టివుండటంచేత బిస్కట్లు సువాసనతో ఉంటాయి - గరగరలాడు తూంటాయి - ఫ్యాక్టరీనుంచి అప్పుడే వచ్చినట్టు తాజాగా వుంటాయి

మీరు మీ కుటుంబం పుష్టికరమైన రకరకాల బిస్కట్లతో విందు చేసుకోండి. వాటి విశిష్టత మీరే గ్రహించండి.

ట్రూ బిస్కట్లు

TRUE biscuits





4 'మాండీ' పతకాల విజేత


AUROFOOD

ఇండియాలో అధునాతనమైన ఫ్లోర్ మిల్ మరియు ఉత్తమమైన బిస్కట్ల తయారీ ఫ్యాక్టరీలో తయారు కాబడినవి

Headstart/ATM/104


ఎమల్షన్ పెయింట్ మీకు అందుబాటులో లేదని ఎవరంటారు?
సూపర్ డెకోప్లాస్ట్ వాడి చూడండి!
asian paints
SUPER
DECOPLAST
WATER THINNABLE INTERIOR/EXTERIOR WALL PAINT
సూపర్
డెకోప్లాస్ట్
ఏషియన్ పెయింట్స్
Adroit 1728 TEL

లోకంపోకడ - రామన



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

|1938 1972|

శుక్రవారం 31-8 '79

సిద్ధార్థినామ సం. భాద్రపద శు. అష్టమి

సంపుటము 73 · సంచిక 1

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60

ఆరు మాసాల చందా రు. 20-80

విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :

సాట్ల గణపతి

(చిత్రం : శంభు)

మనలో మాట

శ్రీ విఘ్నేశ్వర చవితి ఆంధ్రసచిత్ర వారపత్రికకు పుట్టినరోజన్న సంగతి పాఠకులకు తెలుసు. డెబ్భై రెండు సంవత్సరాలుగా ఆంధ్రుల అభిమాన పత్రికగా రాణిస్తూ వచ్చిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక యిప్పుడు డెబ్భైమూడవ సంవత్సరంలో అడుగిడుతున్నది. ఆబాలగోపాలానికి యిష్టమైన ఈ పర్వదినాన యీ శుభ సమయంలో ప్రియతమ పాఠకులకు, రచయితలకి, ఈ సంచికను తీర్చిదిద్దటంలో యితోధిక కృషి చేసిన కార్టూనిస్ట్ కు, ప్రకటన కర్తలకు, ఏజెంట్లకు అందరికీ మా శుభాకాంక్షలు.

* * *

దీపావళి కథల పోటీ గడువు యీసారి సెప్టెంబర్ 8 వ తేదీతోనే తీరిపోతున్నది. కారణం దీపావళి పండుగ అక్టోబర్ 20 వ తేదీన పడటమే — రచయితలు పోటీకి కథలను పంపేముందు— నిబంధనలు : మరోకసారి చదివి — కవర్ మీద దీపావళి కథల పోటీకి అని స్పష్టంగా వ్రాసి తమ తమ రచనలను పంపవలసిందిగా మనవి.

* * *

ఈ వారం కొన్ని మామూలు శీర్షికలు చోటు చాలక వెయ్యలేకపోయాము. మిగతా అంశాల మాట అటుంచి, కొత్త సీరియల్ 'ప్రేమ పాశం' కూడా యీ ప్రత్యేక సంచికలోనే పడ్డది. ఇది మా పాఠకుల ఆదరణ చూరగొనగలదని ఆశిస్తున్నాము.



ముఖచిత్రం

ఈవారం ఆంధ్రపత్రికపై సావిత్రి ముఖచిత్రం చూసిన తర్వాత ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది. మాకు సావిత్రి అనగానే ఆనాటి అందమైన ముఖమే మనసులో మెదిలేది. ఇప్పుడు ఈ ముఖచిత్రం చూస్తుంటే చాల బాధ కలిగింది.

— దావర్ల కృష్ణవేణి నెల్లూరు

* * *

10.8.79 ఈవారం పత్రిక ముఖచిత్రం చూశాక ఈ ఉత్తరం వ్రాయకుండా ఉండలేకపోయాను.

సావిత్రిబొమ్మను చూశాక ఏదోలా అన్పించింది. నిజంగా సావిత్రియేనా అన్పించింది? కళ్ళతో నవరసాలు పలికించే ఆ సావిత్రియేనా అన్పించింది. అప్పుడు ఆ సావిత్రియే ఎలా అయిపోయిందో కదా అంది హృదయం. ఆమె ఎలా ఉన్నా, ఏ తీరులో ఉన్నా ఆమె పంచిపెట్టిన అనుభూతులక్షులందం తగదు. ఆ ఆనందం ఎప్పటికీ లోటుకాదు. ఆ కళాతపస్విని జీవితమికనైన చల్లగా సాగాలనివాంఛిస్తున్నాను.

—ఒద్దేటి రమేష్ అనంతపురం

సీరియల్

27.7.79న మాధవి ముఖచిత్రంతో వెలువడిన మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎంతో ఆకర్షణీయంగా యున్నది. చిట్టారెడ్డి సూర్యకుమారిగారి నళిని సీరియల్ జల జలపారే సెలయేరులా సాగిపోతున్నది.

ఎన్. శ్రీనివాస్, హైదరాబాదు.

* * *

3.8.79 పత్రికపై హేమం ముఖచిత్రం వెరీ ఫైన్‌గా ఉన్నది. రాగరేఖలు, నళిని సీరియల్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉన్నాయి. భ్రమర పంచకం, లాండ్ లార్డ్స్ కథలు చాలా బాగున్నాయి.

ఎం.లలిత, సరోజిని, నాగేశ్వరి, గోపి, బాబు, అంబవరం.

కథలు

3.8.1979 నాటి [మీ]మా పత్రిక సర్వాంగ సుందరంగా ఉంది. అట్టపై హేమం చిత్రం పత్రికకే హైలైట్. భ్రమర పంచకం కథ చాలా బావుంది.

ఎస్. దామోదర్, పెద్దపల్లి.

* * *

3.8.79 తేదీ ఆంధ్ర సచిత్రవారపత్రికలో వెలువడిన కథలన్నీ చాల బాగున్నాయి. రాగరేఖలు సీరియల్ చాల బాగున్నది. గండం గడిచి పిండం బయట పడితే సామెత కథ చాల బాగున్నది.


టి. సువర్చలాదేవి, ఒంగోలు.

స్కైలాబ్

3.8.79 మీ (మా) పత్రికలో రాసిన స్కైలాబ్ బూచి చాలాబాగుంది. అది ఏదో పెద్ద రాక్షసి అని భయపడ్డ వాళ్ళుంది. వీరాజీ గారు రాసినది చూసి హమ్మయ్య స్కైలాబ్ అంటే యిదా! అనుకోక తప్పదు.

ఎస్. కుమారి, ఎస్. వి. ఎస్. గాంధి, బాపూనగర్


(50 వ పేజీ చూడండి)



వినాయకుడు విఘ్నరాజు ఎలా అయాడు ?

ఈ సందేహం అందరికీ కలుగుతుంది, గణపతి విఘ్నాలకు అధిపతి ఎలా అయాడని. గణపతిని గురించి చాలా కథలున్నవి. అందులో ఈ విషయాన్ని తెలిపే కథ స్కాందపురాణంలోని కథలలో ఒకటి.

అందరూ సుఖాలనూ, భోగాలనూ కోరుతారు కాని కష్టాలు కోరరు. స్వర్గంలో సుఖాలేగాని దుఃఖాలు లేవనీ, అక్కడికి వెళ్ళితే భోగాలు అనుభవించవచ్చుననీ భూలోకంలోని ప్రజలు తీవ్రమైన తపస్సులుచేసి, స్వర్గలోకానికి వెళ్ళసాగారు. క్రమంగా స్వర్గం మానవులతో నిండిపోతూ వచ్చింది. వాళ్ళ ప్రభావం ఎక్కువై పోయింది. కొద్ది కాలంలో మానవులు స్వర్గాన్ని ఆక్రమించి, ఇంద్రుడినీ, దేవతలనూ అక్కడి నుండి తరిమివేస్తారేమో అనే భయం దేవతలకీ, ఇంద్రుడికీ కూడా పట్టుకుంది. వారందరూ కైలాసానికి వెళ్ళి శివుని కాళ్ళ మీద పడ్డారు. మానవులు స్వర్గానికి వచ్చి తమ్ము బాధపెట్టకుండా ఉండడానికి ఏదైనా మార్గం చూడాలని వినయంతో ప్రార్థించారు.



దేవతలపైని ఎక్కువ అభిమానం గల పరమేశ్వరుడు, దీనికి తగిన మార్గం ఏదైనా చూడాలనే అభిప్రాయం సూచిస్తూ, తన ప్రక్కను కూర్చుని వున్న గౌరీదేవి ముఖం వైపు చూచాడు. ఆమె క్షణకాలం ఆలోచించి తన శరీరాన్ని గట్టిగా చేతులతో రాచి, మురికిని తీసి, దానిని ఒక ముద్దగా చేసి ఆ ముద్దతో వింతైన విగ్రహాన్ని తయారు చేసింది. దానికి ఏనుగు ముఖం, నాలుగు చేతులు, కుండబొజ్జ ఉన్నాయి. వెంటనే ఆ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ జరిగింది.

తర్వాత ఆ గజాననుడు తన్ను సృజించిన పార్వతీదేవికి నమస్కరించి "తల్లీ ! ఏమి ఆజ్ఞ?" అని ప్రశ్నించాడు. ఆమె "భూలోకంలోని మనుష్యులు పుణ్యకార్యాలు చేసి, స్వర్గానికి పోతున్నారు. దేవతలకు చాలా బాధగా ఉన్నది. నీవు అక్కడికి పోయి వారి పుణ్యకార్యాలకు విఘ్నాలు కలిగిస్తూ ఉండు. పుణ్య కార్యాలు చెయ్యకపోతే వాళ్ళు స్వర్గానికి పోలేరు. నీకు సహాయంగా నంది, మహాకాళుని స్వాధీనంలో ఉన్న గణాలు ఉంటారు. ఆ గణాలకు నీవే అధిపతివయి 'గణాధిపతి' నామం పొందగలవు." అని ఆదేశించింది. "విఘ్నాలు కలిగించడమేనా నా పని?" అని అతడు మళ్ళీ అడిగాడు. పార్వతీదేవి "నువ్వు విఘ్నరాజువు. విఘ్నాలను కలిగించనూ గలవు. పోగొట్టనూ గలవు. నిన్ను పూజించేవారి పనులకు మాత్రం అడ్డు రావద్దు. వారి పనులకు విఘ్నాలు కలిగించకు. స్వర్గ, మోక్షాలకు పోదలచిన వారికే విఘ్నాలు కలిగించు" అని చెప్పినది. గణపతి "సరే !" అన్నాడు.

తర్వాత గౌరీదేవి అతనికి తీర్థ, ఔషధాలతో అభిషేకం చేయించింది! అతనికి గణాధిపత్యం లభించినది. ముప్పయి మూడు కోట్ల దేవతలు అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు. మహేశ్వరుడు అతనికి వాడియైన పరశువును ఆయుధంగా ఇచ్చాడు. అందరికీ కడుపు నిండా అన్నం పెట్టే గౌరీదేవి మోదకాలతో నిండిన పాత్రను ఇచ్చింది. కార్తికేయుడు వాహనంగా మూషికాన్ని ఇచ్చాడు. బ్రహ్మదేవుడు గణాధిపతికి త్రికాల జ్ఞాన శక్తిని అనుగ్రహించాడు. విష్ణువు బుద్ధినిచ్చాడు. ఇంద్రుడు సౌభాగ్యాన్నీ, కుబేరుడు ఐశ్వర్యాన్నీ ఇచ్చారు. సూర్యుడు ప్రకాశాన్నీ, చంద్రుడు కాంతినీ ఇచ్చారు. ఇలా దేవతల వల్ల వరాలు పొందిన వినాయకుడు గణాలకు విశిష్ట నాయకుడై భూలోకం ప్రవేశించాడు. ఎవరైతే స్వర్గ, మోక్షాలకు ప్రయత్నం చేస్తున్నారో వారి ప్రయత్నాలన్నిటికీ ఏవో ఆటంకాలు కలిగిస్తూనే వచ్చాడు. మానవులు విసుగెత్తి ఆ ప్రయత్నాలను మానుకోవలసి వచ్చింది.

విశేషమేమిటంటే - స్వర్గ ప్రయత్నాలు చెయ్యకుండా, ఇతరాలైన సత్కార్యాలకు పూనుకొని, తనకు విఘ్నం కలిగించవద్దని ప్రార్థిస్తూ తన్ను పూజించేవారి జోలికి మాత్రం పోకుండా, వారి పనులకు ఏ యితర ఆటంకాలూ లేకుండా చూచేవాడు. అందువల్లనే ఎవరు ఏ కార్యం తలపెట్టినా ముందుగా అతనిని పూజించి, అతని అనుగ్రహం పొందేవారు.

వినాయకుడు విఘ్నరాజు కావడానికి ఇదే కారణం! గణపతిని గూర్చిన కథలన్నిటిలో ఇది ముఖ్యమైనది.


"అంగిరస"

కర్జూర పండ్ల పచ్చడి

కావల్సినవి :- కర్జూరపళ్ళు 8, ఎండు ద్రాక్ష 1 టేబుల్ స్పూన్, చింతపండు నిమ్మకాయంత, కారం ఒక స్పూన్, ఉప్పు తగినంత, కొద్దిగా బెల్లం.

తయారుచేసే విధానము:- కర్జూరం, ద్రాక్ష, పళ్ళలో గింజలు తీసి ఉంచుకుని, చింతపండు రసం తీయాలి. కర్జూరం, ద్రాక్ష, బెల్లం, ఉప్పు, కారం అన్నీ కలిపి రోటిలో వేసి నూరాలి. మెత్తగా మెదిగాక చింతపండు రసం వేసి తిరిగి నూరాలి. ఈ చట్నీ రొట్టెలలోకి, అన్నంలోకి చాలా బాగుంటుంది. ఈ చట్నీ గుజరాత్ వాళ్ళు తరచు చేసుకుంటూ ఉంటారు. ఇప్పుడు 'కర్జూరం' బజార్లో బాగా దొరుకుతోంది కనుక చేసుకుంటే చాలా రుచిగా ఉంటుంది.

—వల్లీశ్రీ నాగరాజ్



చిదంబర రహస్యం

బండారు లక్ష్మి

కావలెను :- ఒక సంవత్సరంలో రిటైరవబోతున్న కాలేజీ ప్రిన్సిపాలుకు వధువు కావలెను సుమారు నలభై సంవత్సరముల వయసు చదువు సంస్కారము కలిగిన స్త్రీల నుండి అప్లికేషన్లు కోరబడుచున్నవి. విశాంతులు అయినను అప్లై చేయవచ్చును.

ప్రకటన చదివి పకపకా నవ్వేడు భాస్కర్, పేపరు ఎదుటి సీటులో వున్న రవికిస్తూ.

"మావాళ్ళు మనవాళ్ళకు దసరా పండుగని, రిటైరయిపోతూ పెళ్ళి చేసుకుంటాడట. పాపం ఈ-యనెవరో, ఇన్నాళ్ళకు పెళ్ళిమీద పోయింది మనసు" అంటూ మళ్ళీ నవ్వేడు

రవి ప్రకటన చదివి "మన దేశంలో యువకులైన వాళ్ళకే పెళ్ళో పెళ్ళో అంటారు గాని అసలు పాతికేళ్ళ వయసులోనే పెళ్ళి చేసుకుంటారట. రిటైరయ్యాకే కదా భార్య అవసరం" అన్నాడు.

రవి ఆఫీసయిపోయాక తిన్నగా పార్కులోకి వెళ్ళి కూర్చున్నాడు. అతని ఆలోచనలన్నీ అక్క కస్తూరి మీదే వున్నాయి.

ఆ ప్రకటనలోని ప్రిన్సిపాలు గారికి అక్కయ్య కస్తూరిచేత అప్లయి చేయిస్తే బాగుంటుంది. కాని ఆ మాటంటే నే కస్తూరి కరవటానికి వస్తుంది. ఎంత ఆలోచించినా రవికి ఆలోచన తట్టలేదు పరే ఏమైతే అయిందని, మర్నాడు ఆఫీసుకు శలవు పెట్టి కస్తూరి ఫోటో ఒకటి తీసుకొని ప్రిన్సిపాలుగారి దగ్గరకు బయలుదేరాడు రవి భార్యకు కూడా చెప్పకుండా.


కస్తూరి ఇంటర్ చదువుతుండగానే తండ్రి సుబ్బరామయ్య సంబంధాలు చూడడం మొదలు పెట్టేడు. కస్తూరి పట్టుదలగా చదివి ఇంటర్ ప్యాసయింది బి.ఏ. లో చేరకుండానే కస్తూరికి పెళ్ళి సంబంధం కుదిరిపోయింది. అప్పుడే పెళ్ళి చేసుకోనని కస్తూరి ఎంత పట్టుపట్టినా సుబ్బరామయ్య వూరుకోలేదు. మంచి సంబంధం అనుకున్న వ్వాళ్ళా దొరుకుతుందా అని వాదించి పెళ్ళి చేసేసేడు.

పెళ్ళయిన తరువాత కూడా కస్తూరి అత్తో సుఖపడలేదనే చెప్పాలి పల్లెటూరు, వుండడానికి పెద్దలోగిలి, వందెకరాల భూమి వున్నా ఆ యింట్లో నౌకర్లకు జీతం భత్యం లేని పని మనుషుల్లాగ ప్రొద్దస్తమానం పనితోనే సరిపోయేది.

పిల్లలతోనూ, పురిటికొచ్చిన ఆడపిల్లలతోనూ, వచ్చేపోయే చుట్టాలతోనూ ఆ యిల్లు విజయవాడ రైల్వే ప్లాటు ఫారంలా వుండేది. కాసేపు ఏదైనా పుస్తకం చదువుకుందామన్నా తీరుబడి వుండేది కాదు.

కస్తూరి భర్త కూడా ఏహో వ్యాపకాలతో పగలంతా బయటే తిరిగి ఏ రాత్రికో యింటికి చేరేవాడు. ఈ సంబంధంలో కూతురు ఏం సుఖపడి పోతుందని సుబ్బరామయ్య అనుకున్నాడో కస్తూరికి అర్థమయ్యేది కాదు. అన్నిటికంటే తోడికోడళ్ళ పుల్లవిరుపు మాటలు మరీ భరించలేకపోయేది కస్తూరి.

మొదటి పండుగకు వెళ్ళి తిరిగివచ్చిన పదిరోజులకు లాగుంది ఓ సాయంకాలం "విద్దు కుమ్మేసింది" అంటూ పనోళ్ళు మోసుకొచ్చి మంచంమీద పడేసేరు కస్తూరి



భర్తను. నాలుగు రోజులు యమ బాధపడి, యిక వడలేక అందరి దగ్గరా శలవు తీసుకొని కస్తూరి నుదుటి కుంకుమను తీసుకు పోయాడు కస్తూరి భర్త. తల వొడిన కూతుర్ని చూసి వలవలా ఏడుస్తున్న సుబ్బరామయ్య వైపు తలెత్తి ఒకసారి సూటిగా చూసింది కస్తూరి.

కాలుతున్న గునపంతో గుండెల్లో పొడిచినట్లయింది సుబ్బరామయ్యకు.

"చక్కగా చదువుకుంటున్న దాన్ని కావాలని ఈ నరకంలో తోసేవు. యింకేమ్మ డెందుకు నాన్నా 'ఏడుస్తావు?'" అని ప్రశ్నించినట్లున్న ఆ చూపను సుబ్బరామయ్య చచ్చిపోయేవరకూ కూడా మర్చిపోలేదు.

కూతురి వైధవ్యాన్ని సుబ్బరామయ్య భరించలేకపోయాడు. మంచాన పడ్డాడు. పోయేముందు రవిని పిలిచి "అక్కకు నావల్ల చాలా అన్యాయం జరిగిపోయింది. దాని యిష్టానికి వ్యతిరేకంగా ఏమీ చెయ్యకు." అని చెప్పి మరీ పోయాడు సుబ్బరామయ్య.

తరువాత కస్తూరి బి. ఎ. ప్యాసయిం బి. ఇడి. అయి ఆ వూర్లోనే స్కూల్లో టీచరుగా జాయినయింది.

రవికి మనసులో అక్క మళ్ళీ పెళ్ళి చేసుకుంటే బావుణ్ణని ఎంత కోరికగ వున్నా భయపడి ఆ విషయం అక్క ముందు అనలేకపోయేవాడు.

అక్కడికీ ఒకసారి ధైర్యాన్ని కూడ దీసుని "అక్కా మా కామర్సు లెక్చరరు గారు నీ గురించి అడుగుతున్నారు. అయ

చిదంబర రహస్యం

నకు లేని అభ్యంతరం నీకెందుకు" అన్నాడు రవి, కస్తూరి కొంచెం వుల్లాసంగా వున్న ట్లు చూసి.

కస్తూరి చెప్తున్నవని ఆపుచేసి "నేనే వైజా పల్లెటూరికి బదిలీ చేయించుకుందా మనుకుంటున్నాను" అంది మృదువుగా.

"నువ్విక్క డుండడం యిష్టంలేక. అలాగడుగుతున్నావనుకుంటున్నావా అక్కా" అన్నాడు రవి గద్గదికంగా.

"నీ మనసు నాకు తెలుసు రవీ, ఈ ప్రస్తావన యింకెప్పుడూ నా దగ్గర తీసుకు రావని అలాగన్నాను" అంది కస్తూరి రవి తల నిమురుతూ.

చదువుకొని తన కాళ్ళమీద తను నిలబడి అప్పుడు తన ఆశయాలకు తగినవాణ్ణి చేసుకొని బ్రతుకులో బంగారం పండించుకుందా మనుకున్న అక్క జీవితం యిలా ముగ్గిపోవ

స్థానబలం

గోపయ్య ఎన్నికకు నిలిచాడు
కొండెక్కి దేవుణ్ణి కొలిచాడు
గోపయ్య ఎన్నికలో గెలిచాడు
ఆపైన మంత్రిగా మారాడు
దేవుడే కొండదిగి వచ్చాడు
గోపయ్యను దర్శించి పోయాడు

— నాగభైరవ.

డిపోవడం రవికి చాలా బాధని కలిగి స్తోంది. అక్కకు యిప్పుడు తెలియడంలేదు గాని జీవితపు చరమాంకంలో నిలబడి తను ఎంత నిస్సారమయిన జీవితాన్ని గడిపిందీ తలుచుకుంటే గుండె బద్దలవదా?

పూరినించి వచ్చినదగ్గర్నుంచీ రవికి మనసు మనసులో లేదు. ప్రిన్సిపాలు రామచంద్రరావుగారు రిటైరు అయిదేళ్ళ దగ్గర పడుతున్నా, నియమబద్ధమైన జీవితం గడపడం వల్లనేమో చాలా ఆరోగ్యంగా నలభై ఏళ్ళ యువకుడిలా వున్నారు. ఆయన చదువూ, సంస్కారం, మేనర్సు, రవిని ముగ్ధుడ్ని చేసేయి. ఆయనతో మాట్లాడడమే ఏదో మధురమయిన అనుభవం అని పించింది రవికి.

విశాలమైన ఫాలభాగంతో కలువరేకుల్లాంటి కళ్ళతో అందంగా వున్న కస్తూరి ఫోటో చూసి ఆయన ముగ్ధులయ్యారు. చదువు, వయసు, అందం, అన్నీ తనుకోరుకున్నట్లుగానే వున్నాయి. తను పెళ్ళంటూ చేసుకుంటే ఈ అమ్మాయినే చేసుకోవాలి. లేకపోతే మాట్లాడకుండా వూరుకోవడం వుత్తమం అంటూ తన నిర్ణయాన్ని రవికి తెలియజేసేరు రావుగారు.

రవి కస్తూరి గురించి అన్ని విషయాలూ చెప్పి రావుగార్ని తమ యింటికి ఆహ్వానించి, తిరిగి వచ్చేసేడు.

*　　*　　*

కస్తూరి స్కూలునుండి యింటికి వచ్చే టప్పటికి భార్యాభర్తలిద్దరూ ఇల్లంతా సర్దేస్తూ తెగకష్టపడి పోతున్నారు.

హాలు ప్రక్కన గదిలోని యిక్కొక్కటి భారసాల నాటి ఫొటోలన్నీతీసి అటకెక్కించి ఆ యింట్లో సుధ తెచ్చిన మంచం, డ్రెస్సింగ్ టేబిలు గట్రా వేసి నానా హంగామా చేస్తున్నారు రవీ సుధాకలసి. "ఏమిట్రా ఈ హడావిడి" ఆశ్చర్యపోతూ అడిగింది కస్తూరి. "మా కాలేజీ ప్రిన్సిపాలుగారు ఈ వూరు వస్తున్నారు. ఏదో సెమినారులో వుపన్యాసం యివ్వడానికి. ఈ వారమంతా ఈ వూర్లోనే వుంటారట. నేను ఎంతో బ్రతిమిలాడి మనింట్లో ఈ నాలుగు రోజులూ వుండడానికి ఒప్పించాను. ఆయన వుండడానికి యీ గది తయారు చేస్తున్నాం" అన్నాడు రవి టేబిలు తుడుస్తూ. "నీకు నెలనుపోయేది నెత్తికి


రానుకోవడం బాగా తెలుసుగా రవీ. ఆయన ఓ హోటల్‌లో మకాం చేసేక ఒకరోజు భోజనానికి పిలిస్తే సరిపోయేదిగా. వంటి పిల్లాడితో యిది ఏం చెయ్యగలదూ." అంది కస్తూరి.

"నేను వరంగల్‌లో వుండేటప్పుడు నాళ్ళింట్లో చిన్నిరోజులు భోంచేసే వాణ్ణి

కస్తూరి చేతికిచ్చి "సుధా" అంటూ భార్యని కేకేసేడు కంగారుగా.

"ఫాదర్ ఫీరియస్ స్టార్ట్" సుధ అన్న టెల్రిగ్రాం, యిచ్చాడు. సుధకు కాళ్ళాడలేదు చేతులాడలేదు. సోఫాలో కూలబడి ఏడుపు లంకించుకుంది.

సుధ తండ్రి కొకర్తే కూతురు. ఆయనకు



అటువంటేది మళ్ళీ ఆయనను అవమాన పరచడం కూడానా! రేపొక్క రోజు మనింట్లో వుండి ఆయనకు మర్యాద చేసేవంటే ఎల్లుండి ప్రొద్దుట కల్లా పేహొచ్చేస్తాను. చెప్పు. సుధను పంపించెయ్యనా."

సుధ నీళ్ళు నిండిన కళ్ళతో కస్తూరి వైపు చూస్తోంది.

రవి, సుధలను పంపించి, కస్తూరి పని మనిషిని కేకేయించి సాయం పడుకో బెట్టుకుంది.

వుదయం లేచి స్నానంచేసి, పెసరట్టు, ఉప్మా తయారుచేసింది. టాక్సీ ఆగిన చప్పుడు విని కిటికీలో నించి చూసింది కస్తూరి. సూటులో, పొందాగా, పొడుగ్గా వున్న రావుగార్ని చూసేటప్పటికి కస్తూరి గుండెలు దడ దడా కొట్టుకున్నాయి. ప్రిన్సిపాలుగారనగానే బట్టబుర్ర ముసలా యనుకుంది కస్తూరి.

"రవీ" కేకేసేరు రావుగారు.

కర్తవ్యం గుర్తుకు తెచ్చుకొని గబగబా గుమ్మందగ్గర కొచ్చి ముఖం మీదికి నవ్వు తెచ్చుకొని నమస్కారం చేసి "లోపలికి

తెలుసా? 'నాకో కూతురుంటే నిన్ను తప్ప కుండా అల్లుణ్ణి చేసేసుకుందును రవీ' అనే వారు. అటువంటాయన రాకరాక యీ వూరొస్తుంటే హోటలులో పెట్టనా! మీ వదినా మరదళ్ళు కనికరించకపోతే వెన్నైనా చెప్పు కాల్చుకొని ..."

"చాలే నువు చెప్పు కాల్చుకుంటే ఆయన కడుపలా అప్పడంలా కాలవలసిందే" అంది కస్తూరి. సుధ పక్కున నవ్వింది. కావలసిన సామాన్లన్నీ తెచ్చి యింట్లో పెట్టేసేడు రవి. "శిష్యుడి ప్రయోజకత్వానికి గురువు గారు ఐస్సైపోవాలి" రవి హడావిడి చూసి కస్తూరికి నవ్వొచ్చింది.

"రేపుదయం తొమ్మిది గంటలకు రావు గారొచ్చేటప్పటికి ఉప్మా పెసరట్ తయారు చేసి..." ఆగిపోయాడు రవి.

"ఎదురుగా పెట్టి కెళ్ళవుగాని" అంటూ రవి చూపు ననసరించి చూసింది కస్తూరి.

టెలిగ్రాం సంతకం చేసి తీసుకున్నాడు రవి "రావుగారి ప్రయాణం కేన్సిలయిందే మోరా" అంది కస్తూరి. టెలిగ్రాం సుధన్నా, రవి అన్నా వల్లమాలిన ప్రేమ

"ఏడుగంటలకేదో ట్రైనున్నట్టుంది. సుధ నెక్కించి వస్తాను" అన్నాడు రవి దిగులుగా సుధ వైపూ కస్తూరి వైపూ చూస్తూ.


"అదసలే ఏడుస్తుంటే ఒక్కదాన్నీ రైలెక్కిస్తావా? ఆయన కెలా వుందో యేమో. నువ్వు కూడా సుధతో వెళ్ళి మామయ్యగారిని చూసిరా. లేక పోతే బావుండదు" అంది కస్తూరి.

"మరి మా ప్రిన్సిపాలుగారు" తెల్ల మొహం వేసి అడిగాడు రవి.

కస్తూరికి ఒళ్ళు మండింది.

"నీ ప్రిన్సిపాలు తగలెయ్యా. రవి అర్జంటుగా వూరికెళ్ళేడు" అని టెలిగ్రాం చూపిస్తాలే. "నువ్వొచ్చాక పేశతాశాలతో యింటికి తీసుకొద్దువుగాని" అంటూ విసుక్కుంది కస్తూరి

"అయ్యా బాబోయ్. అలాగయితే సుధ నొక్కదాన్నే పంపేస్తాను. 'అంతటాయన మనింటికి రావడమే మనకు గొప్ప గౌరవం.



కుడుములు ఉండ్రాళ్లు

కుడుములు

బియ్యం శుభ్రంగా కడిగి నానబెట్టి పిండి దంపించాలి. శేరు పిండికి సావుకిలో బెల్లం, అరసోల పచ్చిసెనగపప్పు.

ఒక గిన్నెలో కాసిని నీళ్ళుపోసి మరగనివ్వండి. పచ్చిసెనగపప్పు ముందే నానబెట్టి వుంచుకోవాలి. బెల్లం సన్నగా తరిగి పెట్టుకోవాలి. నానిన పప్పు, తరిగిన బెల్లమూ, బియ్యపుపిండి, చిటికెడు ఉప్పు ఒక బేసినులో వేసి గడ్డలు లేకుండ కలపాలి. మరుగుతున్న నీళ్ళు కొద్ది కొద్దిగా చల్లుతూ ముద్దలా కలపాలి. ఈ ముద్దని నిమ్మకాయంత వుండలు చేసి అరచేతిలో వేసి వత్తినట్టయితే కుడుము ఆకారంలో వస్తుంది. అన్నీ అలా బిళ్ళలు చేసుకున్నాక పెద్ద గిన్నెగాని అన్నం వండుకునే పాత్రగాని తీసుకుని కాస్త గడ్డి వేసి కొద్దిగా నీళ్ళుపోసి పొయ్యిమీద పెట్టాలి. నీళ్ళు కాగి ఆవిరి వస్తుండగా చేసి వుంచుకున్న కుడుములు వరసగా గడ్డిమీద పేర్చాలి. పైన పరికన్ని గడ్డి వేసి మరో వరస పేర్చాలి. ఇలా గిన్నె నిండా అంచెలంచెలుగా పేర్చి మూత పెట్టాలి. అరగంటలో కుడుములు వుడికి గట్టిపడుతుంటే గిన్నె పొయ్యిమీద నుంచి దించి చల్లారాక తీసి పెట్టుకోవాలి. ఆ బాన వసతిలేనివారు ఇడ్లీ కుక్కరులో వండవచ్చు.

ఉండ్రాళ్లు

బియ్యం శుభ్రంగా కడిగి బట్టమీద ఆరబోయ్యాలి బాగా ఎండనిచ్చి వస్తాని తడిచేత్తో నిమ్మకాయంత వుండలు చేసుకుని కుడుములు వండినట్టే వండాలి.

జిల్లేడుకాయలు

శేరు బియ్యపు పిండి, శేరు పచ్చిశెనగ పప్పు, కిలో బెల్లం, 5 గ్రాము ల యాలక్కాయలు.

పచ్చిశెనగపప్పు పలుకు లేకుండా వండి రోట్లోవేసి తొక్కాలి. అందులో బెల్లం, యాలక్కాయలు కూడా వేసి కాసేపు తొక్కి పూర్ణంముద్దలా తయారుచెయ్యాలి. బియ్యపు పిండిలో కొద్దిగా తరిగిన బెల్లం (తోపు పిండి పప్పుగ లేకుండా వుండడానికి)



రండి, రవి వస్తాడు'' అంటూ సాదరంగా ఆహ్వానించింది.

గుమ్మంలోనే ఎదురైన కస్తూరిని చూసి రావుగారు మంత్రముగ్ధుడిలా నిలబడిపోయారు.

ఆయనకు రవి, సుధ, కష్టపడి సర్దిన గది చూపించి పనిమనిషి చేత సామానులు లోపల పెట్టించింది.

ఆయన బట్టలు మార్చుకొని మొహం కడుక్కొని వచ్చేసరికి టిఫినూ, ఏపిల్ ముక్కలూ ప్లేట్లలో పెట్టి టేబిల్ పంపించింది కస్తూరి. మళ్ళి మర్యాదకు బంగారు మోసని మంచినీళ్ళ గ్లాసు తీసుకొని తనే వెళ్ళింది.

రావుగారు డ్రెస్సింగ్ టేబిలు ముందు కూర్చుని తలదువ్వుకొంటున్నారు. కస్తూరిని అద్దంలో చూసి వెనక్కి తిరిగి "కూర్చోండి. రవి ఎక్కడికి వెళ్ళేడూ," అన్నారు ఆమెను పరీక్షగా చూస్తూ. రాత్రి వచ్చిన టెలిగ్రాం సంగతి వివరంగా చెప్పింది కస్తూరి. "ఇదంతా అనకూ కస్తూరికి ఏకాంతం కలిగించడానికి రవి చేసిన గిమ్మిక్కేమో''

చిదంబర రహస్యం

అన్న అనుమానం వచ్చింది రావుగారిక్కి. "అరె యిలా అని తెలిస్తే నేనేదైనా హోటల్లో దిగుదును కదా. అనవసరంగా మీకు యిబ్బంది కలిగించేను'' అంటూ నొచ్చుకున్నారు రావుగారు.

"యిబ్బందేం లేదండి. రవి రేపు మధ్యాహ్నానికల్లా వచ్చేస్తాడు. ఏదో ఆ సెమినారు పనిఅని లేకపోతే మీలాంటి వారు మా యింటికి వస్తారా'' అంది కస్తూరి.

కస్తూరి ఆ మాటలు ముఖస్తుతి కోసం అనలేదు. నిజంగానే అంది.

"ఏ సెమినారు'' అని రావుగారు అడుగలేదు! రవి చాలా అబద్ధాలు ఆడేడన్నమాట.

"మీరు కూడా కొంచెం తీసుకోండి'' అంటూ ఏపిల్ ముక్కలు కస్తూరి వైపు జరిపారు.

అతనితో టిఫిన్ తింటుంటే కస్తూరికి ఆ అనుభవం చాలా విచిత్రంగా అనిపించింది. కాఫీ తాగుతూ — ఆమె వుద్యోగం గురించీ, స్కూలు గురించీ వుత్సాహంగా వివరాలు అడిగారు రావుగారు.

"ఏమైనా పుస్తకాలు చదువుతారా ?'' అడిగారు రావుగారు కాఫీకప్పు టిపాయిమీద పెడుతూ.

పుస్తకాలనేటప్పటికి కస్తూరికి ఎక్కడ లేని ఉత్సాహం పుట్టుకొచ్చింది.

"మూన్ నవల్నేదైనా చదివారా''సంభాషణ కొనసాగించారు రావుగారు.


"చదవడం కాదు. ఆయన నవల్నొకటి యింటో వుంచి రోజూ దొరికినప్పుడల్లా చదువుతుంటాను'' అంది కస్తూరి హుషారుగా. సంభాషణ సాగుతుండగానే పనిమనిషి వచ్చి వంట సంగతి గుర్తు చేసింది

కస్తూరి లేచి, "నేను వంటపని పూర్తి చేసేసి వస్తాను. మీరు కాసేపు రెస్టు తీసుకోండి. ఏం కావలసినా పిలవండి. మీకు ఏ మాత్రం మర్యాద లోపం జరిగినా మా రవి వూరుకోడు. నన్ను క్షమించడు'' అంటూ నవ్వి బయటకు వచ్చేసింది కస్తూరి నవ్వుతుంటే ఆమె అందమైన పలువరుస చూస్తూ వుండిపోయారు ఆయన. రావుగారికి కస్తూరి చాలా ఉత్సాహంగానే కని

రవ్వ సాదిరి విసురు కోవాలి శేర రవ్వకి అరకిలో బెల్లం. ఒక కొబ్బరికాయ.

బెల్లం సన్నగా తరిగి పెట్టుకోవాలి. కొబ్బరి రెండు చిప్పల్నీ తురుముకోవాలి. రవ్వ కొలుచుకుని గ్లాసుకి రెండు గ్లాసుల చొప్పున నీళ్ళు వక గిన్నెలో పోసి పొయ్యిమీద పెట్టి మరగనివ్వాలి. మరుగుతున్న నీటిలో చిటికెడు వుప్పు, తరిగిన బెల్లం, కొబ్బరి కోరూ, రవ్వాపోసి కలపాలి. తర్వాత మూత పెట్టి సన్నని సెగన వుమ్మగిల నివ్వాలి. వలుకు లేకుండా వుమ్మగిలాక దించి చల్లారనివ్వి చిటికెడు వుప్పు వేసి మరుగుతున్న నీటితో ముద్దలా కలుపుకోవాలి. దానిని విమ్మకా యంత వుండలు చేసుకుని వక్కొక్కవుండని అరచేతిలో వేసుకుని రెండి చేత్తో వెడల్పుగా తట్టుకోవాలి అందులో తగినంత పూర్ణం ముద్ద పెట్టి చుట్టూ పిండితో కప్పివేసి దోసిలితో మృదువుగా నొక్కి నట్లయితే జిల్లేడుకాయ ఆకారం వస్తుంది (కజ్జికాయ మాదిరి అనుకోండి) యిలా అన్ని కాయలూ చేసుకుని కుడుములు వండినట్లే వండాలి.

— శ్రీమతి సరస్వతి.



పించింది తనంటే అయిష్టత యేమీ కని పించలేదు. పెళ్ళంటే ఏమంటుందో. చదువూ సంస్కారం వున్నవాళ్ళెవరయినా అతిథితో యిలా గే ప్రవర్తిస్తారు. అమ్మాత్రానికే తను ఆమెమీద ఆశలు పెంచుకో వక్కర్లేదు, అనుకున్నారు. కాసేపు ఫిల్మ్ ఫేర్ తిరగేసేరు. ట్రెయిన్‌లో కని తీసుకొన్న లైఫ్ తిరగవేసేరు. తన ఆప్త మిత్రులందరూ తన మీద తిరుగుబాటు చేసినట్లుగా ఒంటరిగా ఫీలయ్యారు రావుగారు ఒక్క అక్షరం మీదా మనసు నిలవక.

యింతకాలం తను పెండ్లి లేకుండా ఎలా వున్నాడు. కస్తూరి కాసేపు వంటింట్లోకి వెళ్ళేసరికి తనకేమీ తోచడం లేదు, అని ఆశ్చర్యపోతూ లేచి వంటింటి వైపు వెళ్ళేరు

వంటింట్లో కస్తూరి ఝాన్సీ రాణీలా నడుంచుట్టూ కొంగు బిగించి వంటగిన్నెలతో యుద్ధం చేస్తోంది. చెమటకు జాకెటు తడిసి ఒంటికి ఆప్యాయంగా అంటుకుపోయింది.

నేనా జాకెట్ను నయితే ఎంత బావుణ్ణు అనిపించింది రావుగారికి. తన వూహాకి తనకే నవ్వొచ్చింది ఈ వయసులో రావలసిన వూహాలు కావివి. కాని తన కిప్పుడే వయసొచ్చి నట్టుంది.

కస్తూరి ఆయన్ని చూసి తడబడి పైట సర్దుకుంది.

"నాకు పదింటికి కాలేజీకి వెళ్ళగానే ఒక కప్పు కాఫీ త్రాగడం అలవాటు. మీరు శ్రమనుకోకపోతే..."

"అయ్యో ఆదేంటండీ. మీరు పిలిస్తే నేను వచ్చేదాన్నిగా. వుండండి నేను కాఫీ చేసి పట్టుకొస్తాను." అంటూ కంగారు పడింది కస్తూరి.

"మీరు నన్ను అతి మర్యాద చేస్తే భరించ లేనండోయ్. కంగారేం లేదు. నెమ్మదిగా చెయ్యండి" అంటూ అక్కడున్న మ్మూలు మీద కూర్చున్నారు. ఏ పొలయినా పొంగి కస్తూరి చేతిమీద పడితే, తను ఆమె చేతిని తన చేతిలోకి తీసుకొని, తన వూహలకు తనకే నవ్వొచ్చింది. కాఫీ త్రాగుతూ, కబుర్లు చెపుతూ కూర్చున్నారు రావుగారు వంటింట్లో కస్తూరికి కంపెనీ ఇస్తూ.

మధ్యాహ్నం కస్తూరి భోజనం వడ్డిస్తుంటే,

"మీరు కూడా కూర్చోండి. యిద్దరం వడ్డించుకు తిందాం" అంటూ రావుగారు ఆమెను బలవంతంగా కూర్చోబెట్టేరు. "మా నాయురు ఏం కూరంటే మాట్లాడడు. మనం తిని పిల్లైతే రుచిని బట్టి ఏ కూర అనుకుంటే అదే" అంటూ కబుర్లు చెపుతూ రావుగారు నవ్వు కలుపుతున్న కస్తూరికి నెయ్యి వడ్డించారు. కస్తూరి తలెత్తి అతని వైపు చూసింది. రావుగారు కూడా ఆమె కళ్ళల్లోకి ఆప్యాయంగా చూసేరు.

రావుగారు గుత్తివంకాయ కూరను మెచ్చుకుంటుంటే కస్తూరికి గుండెలో గిలిగింతలు పెట్టినట్టయింది.

వెండిగిన్నెలో పాయసం స్పూన్‌తో తింటూ పక్కున నవ్వేరు.

"నా వంట చూస్తే నవ్వొస్తుందా మీకు." అందంగా కోపగించుకుంది కస్తూరి.

"ఆయామ్ సారీ. మీరలా అపార్థం చేసుకోకండి. నేననుకున్నదేంటంటే యిలా మీ చేతి వంట పదిరోజులు తిన్నానంటే నా సూట్లన్నీ బిగువయిపోతాయి. అందుకని నవ్వొచ్చింది." రావుగారు అంటుంటే కస్తూరి పకపకా చిన్నపిల్లలా నవ్వేసింది. తరువాత కస్తూరికి చాలా ఆశ్చర్యంవేసింది. తను యింత ఫ్రీగా మాస్టారితో నవ్వి ఎంత కాలమయింది

రవి ఎప్పుడో తనను నవ్వించడానికి ప్రయత్నం చేసినా పెదాలు విడీవిడనట్లుగా చిరునవ్వేగాని యింత గలగలా నవ్వలేదు. లాగ తన విర్లిప్తత అంతా కొట్టుకు పోయే టట్లు ఎప్పుడూ నవ్వలేదు.

కస్తూరి మనసంతా చాలా హుషారుగా వుంది.

యిద్దరు చదువుకున్నవాళ్ళు, పుస్తకాల పిచ్చివాళ్ళు కలుస్తే యిక కబుర కు

చిదంబర రహస్యం

లోతే ముంటాయి. మానసికంగా ఒకరి సాన్నిధ్యం మరొకరికి చాలా యిష్టంగా కూడా వుంది.

"ప్రొఫెసర్లకు మతిమరుపంటారు కదా. మీ అనుభవం ఏదైనా చెప్పండి" అంది కస్తూరి.

రావుగారికి "తను పెళ్లి కానివాడినన్న విషయం రవి ఆమెకు చెప్పేడో లేదో" అనుమానం వచ్చింది.

ఒకసారి మాకు మెకానికల్ సెక్షన్ లోకి ప్రొఫెసరొకాయన వచ్చేరు క్రొత్తగా. ఆఫీసులో నాతో మాట్లాడుతూ, "మీ కభ్యంతరం లేకపోతే సాయంత్రం సినిమాకు వెళ్దాం" అన్నాడు. సరేనన్నాను. "ఫేమిలీతో వెళ్దామండీ" అన్నాడు. సరే నన్నాను.

"రెడీగ వుండమని ఇంటికి ఫోన్ చేస్తే మంచిది కదా" అన్నారాయన

అలాగేనని ఫోన్ చేసేను. నాయర్ పలికేడు.

"సినిమా కెళ్దాం అమ్మగార్ని రెడీగా వుండమను" అన్నాను

నాయరుకి మతి పోయింది. "ఏ అమ్మగారండీ" అన్నాడు

నాకు జ్ఞాపకం వచ్చి ఫోన్ పెట్టేసి, "సారీసార్. నేను పెళ్లి చేసుకోలేదు. అందుకని అమ్మగారు లేరు" అన్నాను


"ఆయనక్కడే పడి పడి నవ్వేరు తరువాత ఆయన యింటికి వెళ్లి పెళ్ళాంతో చెప్పి నవ్వుకొని వుంటారు" అన్నారు రావుగారు.

రావుగారి మాటలకు కస్తూరి కూడా తెగ నవ్వింది

"జోక్ బాగానే వుంది. యింతకీ మీరు పెళ్లి చేసుకోవడం మర్చిపోయారా" అంది కస్తూరి నవ్వుతూ.

"మర్చిపోలేదండీ. ప్రేమించి పెళ్లి చేసుకుందామనుకున్నాను. ఛాన్సు దొరకలేదు" అన్నారు రావుగారు ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

మరదలు సుధ పుట్టింటి కెళ్ళినప్పుడు కలవాస్తే మహా బోరుగా వుండేది కస్తూరికి. అటువంటిది ఆ వేళ ఎంత హాయిగా గడిచింది. రావుగారికి పెళ్ళికాలేదన్న సంగతి విన్నాక అతనికి తనకూ మధ్యనున్న



దూరం మరీ తగ్గిపోయినట్లనిపించింది.

రాత్రి పదింటికి కస్తూరి వేడిపాలు తీసుకొచ్చి అందించి "గుడ్‌నైట్" చెప్పి వెళ్ళిపోతుంటే ప్రపంచమంతా శూన్యమైపోయినట్లనిపించింది రావుగారికి.

తలుపు గెడ వేసుకొని పడుకున్న కస్తూరికి ఏవేవో ఆలోచనలు సినిమా రీళ్ళలా మనసులో తిరుగుతుంటే చాలా సేపు నిద్ర పట్టలేదు.

గడియారం పన్నెండు కొడుతుంటే కస్తూరి లేచి బయటికెళ్ళొచ్చి పడుకుంది. మాగన్నుగా పడుతుంటే తలుపు కున్న వెక్క గెడ బయట నుంచి తీసిన చప్పుడయి చటుక్కున కళ్ళు తెరచి చూసింది. సగం తెరుచుకున్న తలుపు కవతల జీరో బల్బ్ వెలుతురులో కనబడ్డ నల్లని ఆకారం చూసి గుండెలవిసేలా కెవ్వున గట్టిగా అరచి కళ్ళు గట్టిగా మూసుకుంది కస్తూరి భయంగా.

నిద్రకోసం అవస్థ పడుతున్న రావుగారు గబగబా పరిగెత్తుకొచ్చేరు.

భయంతో వణుకుతున్న కస్తూరిని భుజం మీద చెయ్యివేసి దగ్గరగా అదుముకొని, "ఏమయింది కస్తూరీ పీడకలేమైనా వచ్చిందా" అన్నారు, రెండో చేత్తో కస్తూరి ముఖం మీద చేతులు తీసేస్తూ.

"దెయ్యం" అంది కస్తూరి, ఆ మాట ఉచ్చరించడానికి మరింత భయపడుతూ.

"కస్తూరీ, మైడియర్, నేన్నీదగ్గరుండగా ఏ దెయ్యం నీ దగ్గరకు రాలేదు" అంటూ ఆమె తలను తన విశాల వక్షానికి అదుముకొని ఆమె నుదురుమీద ఆప్యాయంగా ముద్దు పెట్టుకున్నాడు.

కస్తూరికి ఒద్దు అనాలనిపించలేదు.

మర్నాడు ఉదయం భార్యతో సహా వచ్చిన రవి శోభనపు పెళ్ళికూతురులా వున్న కస్తూరిని చూసి తృప్తిగా నవ్వేడు.

రవి రిజిస్ట్రారాఫీసుకి వెళ్ళొచ్చి "రేపు రమ్మన్నారండీ" అన్నాడు.

"ఏం యివేళ కుదరదా" అంటున్న రావుగార్ని చూసి పక్కున నవ్వింది సుధ.

"రవీ కట్నం యివ్వందే నేను పెళ్ళి చేసుకోనోయ్. మీ ఆవిడకు మంచిలోకువగా నుంది." అన్నారు రావుగారు గంభీరంగా మొహం పెట్టి.

రవి సుధవైపు తప్పైందన్నట్లు చూసేడు.

"మీకో అబ్బాయి పుట్టగానే యివ్వ దున్న అమ్మాయిని మాకివ్వాలి." అన్నారు రావుగారు చిరునవ్వుతో.

"యిప్పట్నించీ అయితే అడ్డమని. వీలాగా ప్రిన్సిపాల్ రావుగారి బుర్రంటే జీనియస్ బుర్ర" అంది సుధ నవ్వుతూ.

మాటల్ని మింగకు

మాటల్ని మింగకు చేదుబిళ్ళలా.
చూపుల్ని గ్రామలోకి విసరి
ఆ కారణంగా హత్య చేయకు
ఆత్మీయతా స్వాదకణ్ని.

అంతగా కణకణలాడితే
ఆవతలికి విసిరేయి అందాల్ని.
అంతో ఇంతో కనికరమూరితే
ఆచ్ఛాదించుకో నేత్రాల్ని.

నీ కళ్ళలోంచి దూకుతున్నాయి
నల్లకలువల వెల్లువలు.
నీ చూపులోంచి దిగుతున్నాయి
తీగ మెరుపుల వ్యాగన్ను.


ఇదే నేను తట్టుకోలేనిది.
ఇంత మౌనంగా జరిగే చిత్రహత్యకు
బెదురు తిరగకుండా
వీలా తప్పుక నేది.

— డా॥ సి. నారాయణరెడ్డి.

ప్రక్క గదిలోవున్న కస్తూరికి నవ్వాగలేదు.

"అంతా సరేగాని నిన్న శంకరం పెళ్ళాం దగ్గర నల్లచీరెందుకు తీసుకున్నారండీ" ఎవరూ లేకుండా చూసి అనుమానంగా అడిగింది సుధ.

"అది చెప్పను. చిదంబర రహస్యం" అంటూ గదిలోనుంచి బయటకు వచ్చి పాపనెత్తుకొని తృప్తిగా ముద్దు పెట్టుకున్నాడు రవి.



యమధర్మరాజు కొడుకును మింగిన గణపతి!

వినాయకచవితి కేవలం మన ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కాక, తమిళనాడులో పిళ్ళారిచవితి గా, మహారాష్ట్రలో గణేశచతుర్థిగా, మన ఇతర రాష్ట్రాల్లో కూడా ఒకే సమయంలో జరిగే ఈ పర్వమును బాలగంగాధరతిలక్ గారు జాతీయ ప్రశస్తికి వ్యాప్తం చేసియున్నారు. మనదేశమే కాక జపాన్‌లో బినాయకియా, నేపాల్‌లో ధాన్యదేవతగా, గ్రీకులలో జెనుపిటర్ గా, రోమ్‌లో జెనస్ గా, టోంగాలో అలోపలో గా ఆరాధించబడుచున్న ఏకైక దైవం వినాయకుడు. సర్వ జనావళికి పునీత పర్వదినం వినాయకచవితి.

భాద్రపద శుక్ల చతుర్థ్యాం సిద్ధి వినాయక వ్రతమ్.

అని ధర్మసింధు మొదలైన గ్రంధాలు సూచించుచున్నవి. వరాహపురాణము ప్రకారం శుద్ధ చతుర్థి నాడు వినాయక వ్రతం ఆచరించవలెనని, భవిష్యపురాణమునందు శ్రావణ లేక మార్గశీర్షము నందు వినాయకపూజ గావించవలెనని, పలుపురాణములు పలురీతులుగా వినాయకచవితి సమయాన్ని గూర్చి చర్చించుచున్నా భాద్రపద శుద్ధచవితి నాడు వినాయకుని పూజించవలెనని సమయాన్ని నిర్ణయించే పండితులు, సిద్ధాంతులు అనేకం వున్నందున, ముఖ్యంగా గణేశపూజకు ప్రాముఖ్యతనిచ్చే పలు శాస్త్రాలు భాద్రపద మాసంలో విశేషంగా ఆచరించబడుతున్న ఈ వాదం మరింత బలపడి స్థిరపడిపోయినది.

తొండపుసామి ఆకారం

వినాయకుని ఆకారం చాలా విచిత్రమైనది. గజ శిరస్సు, ఏకదంతం, శూర్పకర్ణాలు లంబోదరం పొట్టకు చుట్టుకొని వున్న సర్పం, మూషికవాహనం— తొండంతో కలసియున్న గజశిరస్సు వరికోతలయ్యాక వరిపోగా ప్రపంచమ్ముపై నిడుకొని వినబడుతున్న కర్షకునికి, ఏకదంతపు వైర్యకోసే కొడవలి శూర్పకర్ణాలు ధాన్యం తూర్పారబట్టే చేటలకు చిహ్నాలు, లంబోదరం ధాన్యపుగాదెకు, వినాయకునికి ప్రీతిపాత్రమైన కుడుములు, ఉండ్రాళ్ళు పంటకు ఉపలక్షణాలు. ఎలుక పంటను నాశనము చేయును. కనుక వినాయకుడు దాన్ని అణచి దానిపై తన వాహనంగా చేసుకొనెనని కొందరి అభిప్రాయము. వినాయకుడు బ్రహ్మచారి అయినా సిద్ధి, బుద్ధి అనే ఇద్దరు భార్యలు వున్నారని కొందరంటున్నా విశ్వకర్మ పుత్రికలు యున్నారు. సిద్ధి అంటే కార్యసిద్ధి, బుద్ధి అంటే ఉత్తమబుద్ధి. అయినను కొలిచేవారికి తప్పక కలుగు తాయని అర్థమును గ్రహించవలెను. ఈ శబ్దాలు స్త్రీలింగ శబ్దాలు కావటంచేత వినాయకునిభార్యలుగా రూపకల్పన జరిగియుండవచ్చును.

దూర్వా యుగ్మమ్ పూజ యామి — అని సిద్ధివినాయక వ్రతకల్పం లో విఘ్నేశ్వరుని గరిక పోచలతో ఇరువదియొక్కసార్లు అర్చించాలని చెప్పబడుచున్నది. గణపతిని గరిక పోచలతో అర్చించుటలో ప్రత్యేకార్థమూ, ఆధారగాథలూ ప్రాధాన్యమూ వున్నాయి.

యమ ధర్మజుని కొడుకు

యమధర్మరాజుకు అనలాసురుడను కుమారుడుండెనని, అతడు తన రక్కసప్రవృత్తిచే ముల్లోకములను అల్లకల్లోలము చేయగా, దేవతల ప్రార్థనల నాలకించి గణపతి వానిని ఒక ఉండగాచేసి మ్రింగివేసెనట. ఆ అనలాసురుడు గణపతి గర్భములో వేడి అధికతాపము కల్గించెనట. ఆ తాప నివారణార్థం దేవతలెన్ని శీతలోపచారములు కావించినను ఫలితం కలుగకపోగా, దేవతలంతా గంగాధరుని ప్రార్థించిరట. అయన సాక్షాత్కరించి ఇరువది యొక్క గరిక పోచలు ఒంటిపై పెట్టి, ఇరవై ఒక్కసార్లు వినాయకుని శరీరముపై కప్పమన్నాడట. అట్లు చేసినతరువాత తాపం తగ్గినదట. కనుక గణపతికి గరికపూజ ప్రీతిపాత్రమను ఆచారం రూపొందినదని పురాణగాథ. అంతేకాక గరికపోచలలో ఔషధగుణమున్నట్లు, నొప్పి, విరుపు మున్నగు వాటిని మంత్రించేవాళ్ళు గరికపోచలు వాడుట గమనార్హంగా భావింపబడి ఈ పరాగ్నికి వైజ్ఞానిక తత్త్వవిస్తృత కార్యం ఆపాదించబడినది.

[సేకరణ : "మారుతి"]



(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

రొంపకి చిట్కా –

అల్లు రామలింగయ్య



వినాయక చతుర్థి సమయంలో కొన్నిచోట్ల చినుకులుపడడం కద్దు. ఒకసారి ఒకాయన వర్షంలో బాగా తడిశాడేమో – ఒణుక్కుంటూ అల్లురామలింగయ్య వద్దకు వచ్చి, "బాబయ్యా, నీకు హోమియోపతి వైద్యం మాత్రమేనా? ఆయుర్వేదం కూడా ఏమైనా తెలుసా?" అని అడిగాడు.


"ఎందుకేమిటి ?" అన్నారు అల్లు.

"నాకు బాగా పడిశెం పట్టేంది, బాబయ్యా! ఆయుర్వేదం మందులు తప్ప మరేవీ నా శరీరానికి పట్టవు. అంచేత, నీకేమైనా చిట్కాలు తెలిస్తే చెప్పు!"

"సాంబ్రాణి, పసుపు, గంధపుచెక్క, కొబ్బరిమానె కలిపి నిప్పులో వుంచి పొగ పీలిస్తే, మూడు రోజులలో యెంతటి రొంపయినా తగ్గిపోతుంది."

"అలాగా ? చాలా థాంక్స్, బాబయ్యా!"

"కాస్త ఆగు మరీ – చెప్పేది పూర్తిగా విని వెళ్ళవుగాని లే... ఇందాక చెప్పిన ఆ పొగ పీల్చకపోయినా కూడా – మూడ్రోజుల్లో రొంప ఉఫ్‌మని తగ్గిపోతుంది. రొంప సంగతి అంతే," అన్నారట అల్లు. ★



'రంగూన్ రౌడీ'లో కృష్ణంరాజు

సినిమా విశేషాలు

—జీ.వి.జీ.

"రారా కృష్ణయ్య"లో

ముసలి ముచ్చట్లు

ముట్టు కాలుస్తున్న బాబూరావుకి ఏం పాలుపోడంలేదు. "నా గదిలోకి తేలు రావడం ఏమిటి ? ఆ విషయం వాడి గదిలో వాడుండి చెప్పడమేమిటి ? మధ్య నీ గాభరా ఏమిటి ? అసలీ వేళప్పుడు నువ్వక్కడి కెందుకెళ్ళావ్ ?"

"గుళ్ళో హరికథ చెప్తున్నారు కదా – తోడొస్తుందేమో – తీసుకెళ్దామని," అంది అతని భార్య పాపాయమ్మ.

"ఈ వేళప్పుడు ఆ అమ్మాయినా ? నువ్వెళ్లే సరికి తలుపులు మూసి ఉన్నాయా ?"

"అవునూ! ఏం ?"

"మరింకేం ? ఇక్కడికి తేలు వచ్చిన మాట నిజమే. ఆ పిల్లకి జ్వరం వచ్చిన మాట నిజమే!"

"అదేమిటి ?"

"అదంతే... ఇంట్లో కొత్త దంపతుల మధ్యకి అర్ధరాత్రి వెళ్ళగలిగేది రెండే! ఒకటి – జ్వరం. రెండు – తేలు. మొదటిది నువ్వు, రెండోది నేను... బుద్ధిగా ఆ దీపం తీసేసి పడుకో!"

ఆ ముసలిదంపతులు జె. వి సోమయాజులు, జి. నిర్మల.

డైరెక్టర్ యోగి నవ్వుకుంటూ, "పక్క వాటాలో కొత్తగా చేరిన కొత్త దంపతులకు పానకంలో పుడకలా ఈ పాత దంపతులు అప్పుడప్పుడు అడ్డు తగుల్తుంటారన్న మాట," అని వివరించారు. సుప్రభాతా ఆర్ట్ ప్రొడక్షన్స్ "రారా కృష్ణయ్య" వర్ణచిత్రానికి కొత్త సాంబశివరావు, అనుమాం బాలాజీ చంద్రశేఖర్ నిర్మాతలు

"శ్రీ వినాయక విజయం"లో గణాధిపత్య మహోత్సవం

కైలాసంలో గణాధిపత్య మహోత్సవం జరుగుతూంది.

విష్ణువు : లోకకళ్యాణార్థమై అవతరించిన చిరంజీవి గజాననునకు — దేవతలలో అగ్రస్థానాన్నీ, అన్ని గణాలపై అధిపత్యాన్నీ ఇస్తున్నాం.

బ్రహ్మ : ఇక నుంచి ఏ యజ్ఞ యాగాదులలో గనీ, ఏ శుభ కార్యములయందు గానీ — గణపతినే మొట్టమొదట పూజించాలని శాసించుచున్నాము.

విష్ణువు : త్రిమూర్తులతోసహా ముక్కోటి దేవతల శక్తులూ ఈ క్షణం నుంచి గణపతికే సంక్రమిస్తాయి.

శివుడు : చిరంజీవీ! సర్వ గణపతివై, సర్వశక్తి సమన్వితుడవై — శిష్టరక్షణ, దుష్టశిక్షణ గావించుము.

పార్వతి : పదునారు రూపముల షోడశ గణపతివై, పదునాల్గు లోకములకూ పూజనీయుడవు కావయా!

గణపతి : ధన్యోస్మి.

దేవతలందరూ వరాలిచ్చి దీవించగా నాటి నుండి గజాననుడు గణపతిగా కీర్తింపబడ్డాడు.

శివుడు (కృష్ణంరాజు), విష్ణువు (రామకృష్ణ), బ్రహ్మ (పోలంపల్లి), పార్వతి (వాణిశ్రీ), గణపతి (మదన్ గోపాల్) పాల్గొన్న జగన్మాతా ఆర్ట్స్ "శ్రీ వినాయక విజయం" వర్ణచిత్రాన్ని కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో జాగర్లమూడి రాధాకృష్ణమూర్తి నిర్మించారు. సహనిర్మాతలు ఎన్.ఎన్. స్వామి, పి. రాంబాబు.

'శృంగార రాముడు'లో లత, ఎన్.టి.ఆర్.



అవును జ్యోతిలక్ష్మీ!.... నీది జానెడు పొట్టే! నాది బానకడుపు...ఎంత పొట్టకి అన్ని తిప్పలనుకో!



మహాశక్తి

"సుబ్బారాయుడు - సుబ్బలక్ష్మి"

పై పేరుతో ఒక హాస్య ప్రధాన చిత్రాన్ని తీయనున్నట్లు ప్రకటించారు దర్శక నిర్మాత కె. హేమాంబరధరరావు. "సుబ్బారాయుడుగా నూతన్‌ప్రసాద్, సుబ్బలక్ష్మిగా కవిత నటిస్తారు. నాగభూషణం, అల్లు రామలింగయ్య కూడా ఉంటారు. భమిడిపాటి రాధాకృష్ణ స్క్రిప్టు రాస్తున్నారు. సత్యం సంగీత దర్శకుడు," అన్నారాయన.

సినిమా

"కల్యాణి"లో రాజారావు పాత్రం

ఆనంద్ పాత్రలో మురళీమోహన్, రాజారావు పాత్రలో మోహన్‌బాబు కెమెరాముందు సిద్ధంగా నిలుచొని ఉన్నారు. రైటర్-డైరెక్టర్ దాసరి నారాయణరావు 'టేక్'కు 'ఆర్డర్' ఇచ్చారు.

"ఇవ్వాళ ఉద్యోగం దొరకడానికి ఎన్ని అవస్థలు పడుతున్నారో తెలిస్తే, నువ్వింత సింపుల్‌గా ఉద్యోగానికి రిజైన్ చెయ్యవు," అన్నాడు రాజారావు.


"ఆ కాలేజీలో ఉద్యోగం చెయ్యడంకంటే పట్టపగలు దోచెయ్యడం మంచిది కష్టపడేవాడికి ఎక్కడైతేనేం ? వేరే కాలేజీలో ట్రై చేస్తా," అన్నాడు ఆనంద్.

"ఒరేయ్ నాయనా! ఏ కాలేజీలోనైనా కొందరు అలాంటి స్టూడెంట్స్ ఉండకపోరు. కొన్ని అలాంటి మేనేజ్‌మెంట్స్ ఉండకపోవు. రోజులతోటి, మనుషులతోటి రాజీపడి నెగ్గుకు రావాలిగాని, రాజీనామా ఇచ్చి పారిపోయి రాకూడదురా !"

"ఏ ఎండకా గొడుగుపట్టి, ఏ నిమిషానికి ఆ అవతారం ఎత్తడం నావల్ల కాదు"

"ఏం ? నువ్వు శ్రీరాముడివా ? సత్య హరిశ్చంద్రుడివా ? ఆ రోజు దేవుళ్ళే సాయపడక పోతే – వాళ్ళూ కాంప్రమైజ్ అయిపోయేవాళ్ళు. ఒరే సన్నాసీ ! ఒకటి గుర్తుపెట్టుకోరా. ఏ కాలంలోనైనా మంచి చెబితే ఎవరన్నా విన్నారా ? గాంధీగారు మంచి చెబితే ఏంచేశారు ? కాల్చేశారు. క్రీస్తు చెబితే ? శిలువేశారు. మహమ్మదు చెబితే ? రాళ్ళతో కొట్టారు. నా దొక్కటే ప్రిన్సిపుల్ ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకో చెడు విను. చెడు చూడు. చెడు మాట్లాడు. కాని, చెడిపోకు. అంతే... అంతే... అది నా మాత్రం."

మాదిరెడ్డి సులోచన కథ ఆధారంగా శ్రీమతి అన్నపూర్ణా నాగేశ్వరరావు సమర్పించే అన్నపూర్ణా స్టూడియోస్ చిత్రం "కల్యాణి"కి అక్కినేని వెంకట్ నిర్మాత. రమేష్‌నాయుడు సంగీత దర్శకుడు.



'కెప్టెన్ కృష్ణ'లో శ్రీప్రియ, కృష్ణ



9 రాత్రులు 10 అవతారాలు

— రమాప్రభ

మా బంధువుల్లో ఒక ముసలాయన వుండేవాడు. చాలా పిసినారి. ఎంత పీనాసి అంటే – ఏడాది కొక్క సినిమాకే వెళ్ళేవాడు నేల టిక్కెట్టు కొనుక్కొని. అది వినాయకచవితి రోజునే. మా ఊళ్ళో ఆ రోజుల్లో రెండు టూరింగ్ టాకీస్‌లు వుండేవి. ఒక వినాయక చవితినాడు – ఒక టెంట్‌లో "నవరాత్రి" చిత్రం, మరో డేరాలో "దశావతారాలు" చిత్రం ఆడుతున్నాయి.

నేను మామూలులాగే ఆయన్ని అడిగాను: "ఏం పెద్దాయనా! ఈవేళ వినాయకచవితి కదా ? ఏ సినిమాకు వెళ్తావు ?" అని. దానికాయన 'నవరాత్రి' సినిమాకన్నా 'దశావతారాలు' సినిమాకు వెళ్ళడం మంచిదన్నాడు ఎందుకన్నాను ... దానికి ఆ పెద్దమనిషి అన్నాడు కదా – "పావలా సమర్పెట్టి తొమ్మిది రాత్రులు చూడడంకన్నా పది అవతారాలు చూడవచ్చు కదా ?" అని ! ఆ విషయం ప్రతి వినాయకచవితి రోజున నాకు గుర్తొచ్చి, నవ్వుకుంటూంటాను.

ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ వారి మరో చిత్రం

"శంకుతీర్థం – అనంతరం సింగపూర్‌లో ఒక ఆక్షన్ చిత్రాన్ని తెలుగు, మలయాళ భాషల్లో నిర్మిస్తాం. రంగనాథ్, చిరంజీవి, సీమ తెలుగు వర్షనలో వుంటారు. ప్రముఖ మలయాళ డైరెక్టర్ బేబీ దర్శకుడు," అని తెలియజేశారు మిద్దె సోదరులు.

కృష్ణతో డైరెక్టర్ వాసు తొలి చిత్రం

"ఏది పాపం, ఏది పుణ్యం" అనంతరం టి. వి. ఫిలిమ్స్ నిర్మించే వర్ణ చిత్రానికి జంధ్యాల రచయిత, సత్యం సంగీత దర్శకుడు, కె. మహేంద్ర– టి. వెంకటేశ్వర్లు నిర్మాతలు. కృష్ణగారితో "ఇది నా తొలి చిత్రం ఔట్‌డోర్ షూటింగ్ బొంబాయిలో జరుగుతుంది," అన్నారు డైరెక్టర్ కె. వాసు.

సంస్థ పేరుతోనే చిత్రం పేరు

రచయిత, దర్శక నిర్మాత కె. ఎ. అబ్బాస్‌కు పేరు తెచ్చిన చిత్రం మూడు దశాబ్దాల క్రితం తయారైన "నయా సంసార్" ఆ తర్వాత అదే పేరుతో చిత్ర నిర్మాణ సంస్థ నెలకొల్పి, ఎన్నో చిత్రాలు తీశాడు. ఇప్పటి సంస్థ కొత్త చిత్రం "నక్సలైట్" కొన్ని కారణాలవల్ల చిత్రం పేరు మార్చవలసివచ్చేసరికి "నయా సంసార్" పేరును స్థిరపరిచాడు. అంటే – నయా సంసార్‌వారి 'నయా సంసార్' చిత్రంగా విడుదలవుతుందన్న మాట !

కనకమేడల స్మృతి

ప్రముఖ సాహితీవేత్త, చిత్ర దర్శక నిర్మాత శ్రీ 'కనకమేడల' వెంకటేశ్వరరావు ఆగస్టు 7 ఉదయం మద్రాసు రంగరాజపురంలోని తమ స్వగృహంలో నిధను లయ్యారు. ఈయన మూడు చిత్రాలు నిర్మించారు. వాటిలో "ఒక అమ్మాయి కథ" విడుదలకు సిద్ధంగా ఉంది. తల్లి, భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, బంధు మిత్రులను దుఃఖ సాగరంలో ఉంచి కన్ను మూసిన కనకమేడల వయసు 48.



మచ్చ వున్న మనిషి - నూతన్‌ప్రసాద్

"నేను మచ్చ వున్న మనిషండోయ్!" అన్నారు నూతన్‌ప్రసాద్

"అంటే ?"

"చూడండి," అంటూ కుడి మోకాలు కింద వున్న ఓ మచ్చను చూపించి, "నేను థర్డ్ ఫామ్ చదివే రోజుల్లో అనుకుంటా – యమ ఆక్టివ్‌గా తిరిగేవాడ్ని. వినాయకచవితికి రెండు మూడురోజుల ముందు నుంచి, అయితే ఇక చెప్పక్కర్లేదు. మా ఊళ్ళో ఎక్కడ కనబడితే అక్కడంతా పత్రి కోసి, చెడిపోకుండా నీళ్ళల్లో వేసి వుంచేవాడ్ని. మేం అయిదుగురం ఓ జట్టు. మా ఊళ్ళో ఇతరులెవ్వరికీ కలువపువ్వులూ గట్రా దక్కకుండా అంతా మేమే కోసి దాచెయ్యాలని ఆదుర్దా. నాకొక్కడికే ఈత బాగా వచ్చు. చెరువులో దూకి కలువపువ్వులన్నీ కోసేశా. చెరువు మధ్య గుర్తుగా ఒక పొడుగాటి కర్ర నాటబడి వుంది దాని దగ్గరుంది ఆ ఒక్క పువ్వు. అది కూడా మిగల్చకూడదని మా జట్టులోనివారి పట్టుదల ... సరే, ఒడ్డుకు వెళ్లి, మళ్ళీ దమ్ము



సినిమా

"సినిమా పిచ్చోడు"లో సినిమాపిచ్చి

కాలు కాలిన పిల్లిలా ఇటు అటు పచార్లు చేస్తున్న రమేష్, ఆదరాబాదరాగా సీత రావడం చూసి, "ఎక్కడి కెళ్లావ్ ?" అని తీక్షణంగా అడిగాడు.

"పక్కింటి పిన్నిగారు – మీ మామ నటించిన సినిమా వచ్చింది – చూద్దాం రమ్మని బలవంతం చేస్తేనూ..." బిక్కుబిక్కుమంటూ ఆగింది సీత.

"వెళ్లావ్!... ఎలా ఉన్నాడు ?"

"చాలా బాగుందండి. ఎంత బాగా నటించాడో! ఎవరి నోట విన్నా – మామయ్య మాటే! నిజంగా మీరు చూస్తేగాని తెలియదు."

"ఎంతసేపూ 'మామయ్య, మామయ్య'. ఇంక నేనెందుకూ ? వాడ్ని కట్టుకొని ఊరేగలేక పోయావ్ ? కాపరానికొచ్చింది మొదలు చూస్తున్నాను. మనిషిక్కడ – మనసక్కడ... ఆ రోజు స్టేషన్‌లో పక్కన మొగుడున్నాడన్న సిగ్గు కూడా లేకుండా – వాడు 'సీతా!' అనగానే 'మామయ్యా!' అంటూ ఎగబడ్డావ్... పేపర్లో వాడి ఫోటో పడగానే ఎగిరిపడి, తగుదునమ్మా అంటూ నాకే చూపించావ్!"

"ఇవాళ సినిమా చూసిన ఆనందంలో మనసులో మాట చెప్పాను. ఇప్పుడు ఏం చెప్పినా, ఏం చేసినా -అది ఆత్మీయతగాని, మీరనుకుంటున్న నీచమైన సంబంధం కాదండీ!"

"నోర్మూయ్! ఇంకెప్పుడైనా వాడి పేరెత్తావంటే, ప్రాణాలు తీస్తాను," అని సీత (జ్యోతి)ని, రమేష్ (వినోద్‌కుమార్) హెచ్చరించి వెళ్లిపోయాడు.

తమ్మా రంగారెడ్డి సమర్పణలో టి రఘునాధరెడ్డి నిర్మించే భారతీ ఆర్ట్ పిక్చర్స్ "సినిమా పిచ్చోడు" వర్ణచిత్రంలో కొందరు కొత్త తారలను పరిచయం చేస్తున్నట్లు డైరెక్టర్ వై. ఈశ్వరరెడ్డి తెలియజేశారు.

'యుగంధర్' లో

కొత్త గేయ రచయిత

"మనిషి–మృగము, శాంతినివాస్" చిత్రాలకు 'సాహితి' అనే కలం పేరు గల సి. ఎస్. ఆర్. మూర్తి, ఎం. ఎస్‌సి., కొన్ని చక్కని గీతాలు రాశారు. ఈయన లోగడ కొంతకాలంపాటు ఖమ్మం కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేశారు.



తీసుకొని, ఆ పువ్వుకేసి వెళ్లా. నేను చాలాసేపుగా నీళ్ళల్లో వుండడంవల్ల ఎప్పుడో ఒక జలగ ఈ కుడికాలికి పట్టుకుంది. అంతేకాదు; కాస్త చర్మం తొలిచి, కొంతవరకు లోపలికి వెళ్లిపోయింది కూడా. అక్కడంతా రక్తం ఒకటే స్రవిస్తోంది. ఒడ్డుకు చేరుకున్నాక ఎంత లాగినా — ఆ జలగ ఊడిపడదే! నాకు గాభరా ఎక్కువైంది. ఇంతలో మా ఫ్రెండొకడు తన పళ్ళతో ఆ జలగను గట్టిగా పట్టుకొని లాగేశాడనుకోండి ... వినాయకచవితి రోజున వినాయకుని స్మరణతోపాటు ఈ విషయమూ నాకు స్ఫురణకు వస్తూంటుంది," అన్నారు నూతన్‌ప్రసాద్ నవ్వుతూ.

"రంగూన్ రౌడీ"కి తెలియని తండ్రి

ధర్మరాజును చంపి, ఇందును రక్షించి, జైలుపాలయ్యాడు రాజా. అతన్ని చూడ్డానికి తల్లి జానకి వచ్చింది. "రాజా! బిడ్డ జైల్లో ఉన్నాడంటే ఏ తల్లయినా బాధపడుతుంది. కాని, నేనెంతో గర్వపడుతున్నాను. ఆడదానికి ప్రాణం కంటే శీలం గొప్పది. అలాంటి శీలాన్ని కాపాడి, నా బిడ్డ జైలుపాలయ్యాడు. నిజంగా ఆ రోజు నీలాగే ఎవరైనా నా బ్రతుకు కాపాడి ఉంటే, ఈ రోజు మన బ్రతుకు లా..."

"అమ్మా! ఏమిటమ్మా? ఏం జరిగిందమ్మా? చెప్పమ్మా!"

ఆకాశాన ధరలు — సూర్యాకాంతం

అమ్మమ్మమ్మ ... అంతరిక్షానికి వెళ్లిన స్కైలాబ్ అయినా ఏ యంత్రం లోపం వల్లనో భూమికి దిగివచ్చి పడిందిగాని, ఆకాశాన్ని అంటుకున్న వస్తువుల ధరలు మాత్రం కిందికి రాలేదు — యంత్ర లోపం లేనందువల్లనో, మంత్రాంగలోపం వల్లనో ... అంచేత, ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడు కూడా ఉండ్రాళ్ళు చేయడమంటే మాటలా? అందునా నా కడుపు చిన్నదికాదు కూడానూ. కథాక్షింతలు వేసుకొని, మధ్యాహ్నం భోంచేసి చక్కగా నాలుగైదు ఇళ్ళు తిరిగితే — హాయిగా ఉండ్రాళ్ళతో కడుపు నింపుకోవచ్చు ... ఏమంటారు? ఈ ఐడియా మీకూ వచ్చిందా? ఐతే, భేషూ!

"నా మొగుడు బ్రహ్మచారి"

"టైటిల్ బట్టే హాస్య ప్రధాన చిత్రమని తెలిసిపోతోంది కదూ?" అన్నారు డైరెక్టర్ ఎం. ఎస్. కోటారెడ్డి. ఈ వన్నెల చిత్రాన్ని లీలావతి చిత్ర పతాకంలో కె. గుడివారెడ్డి, కె. శంకరరెడ్డి నిర్మిస్తారు. చంద్రమోహన్, జయచిత్ర, రావు గోపాలరావు, అల్లురామలింగయ్య, చక్రవర్తి, ముక్కామల, విజయభాస్కర్ గిరిజ మున్నగువారు నటిస్తారు. జంధ్యాల రచయిత. చక్రవర్తి స్వరకల్పనలో వేటూరి గీతాలు రాస్తారు. పి. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. శిల్పం, కూర్పు, సహకార దర్శకత్వాన్ని భాస్కరరాజు, బి. కృష్ణంరాజు, బి. విద్యాసాగర్‌రెడ్డి నిర్వహిస్తారు.

తొలేటి దర్శకత్వంలో రెండు చిత్రాలు

పి. ఇస్మాయిల్, ఎం. ఎ., డి. సోమశేఖరరెడ్డి నిర్మించే ఓంకార్ ఆర్ట్ ప్రొడక్షన్స్ "చిగురించిన కాపురం" చిత్రం రాజమండ్రి పరిసరాలలో ఒకే నెలలో తయారవుతుంది దీనికి డి. సిహెచ్. వి. రెడ్డి కథ రాశారు.

డి. సిహెచ్. వి. రెడ్డి, డి. ఎవ్. ఎస్. రెడ్డి నిర్మించే విశ్వప్రేమా ఆర్ట్ ప్రొడక్షన్స్ చిత్రానికి పాలపర్తి, ఎం. ఎ., కథ రాశారు.

పాత కొత్త నటీనటులు పాల్గొనే రెండు చిత్రాలకూ జనార్ధన్ ఛాయాగ్రాహకుడు. తంగవేలు ఎడిటర్.

గోవులాంటి పాత్రలో గబ్బర్‌సింగ్

విలన్ అమ్జద్‌ఖాన్ "ఫూల్ ఖిలే హైఁ గుల్షన్ గుల్షన్" చిత్రంలో తొలిసారిగా సాత్వికమైన పాత్ర ధరిస్తున్నాడు.

"ఏంలేదు, బాబూ! ఏంలేదు."

తల్లి ఏదో రహస్యం తనదగ్గర దాస్తోందని శంకించిన రాజు, ఆ రహస్యం తెలుసుకోడానికి జైలునుంచి తప్పించుకొచ్చాడు.

"రాజా! ఏమిట్రా ఇది? ఎలా వచ్చావ్?"

"తప్పించుకుని."

"ఎందుకు?"

"ఒక నిజం తెలుసుకోడానికి... అమ్మా, నీ ఆశలన్నీ పెట్టుకున్నది ఈ కొడుకుమీదేగా? నువ్వు బ్రతుకుతున్నది ఈ కొడుకు కోసమేగా? అటువంటప్పుడు ఈ తల్లీకొడుకుల మధ్య దాపరికాలెందుకమ్మా? నన్నబద్ధం చెప్పొద్దన్నావ్! మరి నువ్వెందుకమ్మా నిజాన్ని దాస్తున్నావ్? లోకంలో ఎందరో పిరికిపందలు చేసినట్లే నా తండ్రీ నిన్ను విడిచిపెట్టి పారిపోయాడనుకున్నా గాని, దాని వెనుక ఏదో కథుందనుకోలేదు. చెప్పమ్మా — నేనసలు ఎవరికి పుట్టాను?"

మహా అవస్థలో పడిపోయిందా తల్లి (జానకి) కొడుకు (కృష్ణంరాజు) అడిగిన ప్రశ్నకు.

వడ్డే కిశోర్ సమర్పించే విజయమాధవీ పిక్చర్స్ "రంగూన్ రౌడీ" వర్ణచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: దాసరి నారాయణరావు. నిర్వహణ: వడ్డే రమేష్. నిర్మాత: వడ్డే శోభనాద్రి.

"మనిషి-మృగము"లో మనిషి, మృగానికి ఎడబాటు

"ఎవరినేమి అన్నావు—ఎవరి సొమ్ము తిన్నావు?
ఎందుకు నీవు ఎవరికీ కానిదానివయినావు?
ఏనాడూ ఒక జీవిని హింసించి ఎరుగవు.
ఎలా నీవు బ్రతికేది, ఎవరు నన్ను కాచేది?"

సత్యం సంగీత దర్శకత్వంలో బాలు పాడిన 'సాహితీ' గీతాన్ని జగ్గయ్యపై చిత్రించాక సందర్భమేమిటని డైరెక్టర్ కె. ఎస్. రెడ్డిని అడిగాను. "ఫారెస్ట్ రేంజర్ రఘునాధరావు, తన మేనకోడలు రాణికి చిన్న వయసులోనే అడవిలో దొరికిన చిరుతపులిని కానుకగా ఇచ్చాడు. దానికి 'రాజా' అని పేరు పెట్టింది రాణి. ఆమెను ఎన్నోసార్లు ప్రాణాపాయ పరిస్థితులనుండి కాపాడింది రాజా.



'తూర్పు వెళ్లే రైలు'లో జ్యోతి

అది వారి ఇంట్లో ఉండడంవల్ల విరోధులకు ఆ ఇంటికి అపకారం చేసేందుకు వీలులేకపోయింది. క్రూరమృగం మనుషులు నివసించే ప్రదేశాలలో ఉండకూడదని ప్రభుత్వంచేత తాఖీదు పంపేలా చేశారా శత్రువులు. దానితో—మనుష్యులు మరిచిపోయిన మమతానురాగాలను పంచిపెట్టిన ఆ చిరుతపులిని అడవుల్లో వదిలిపెట్టిరమ్మని ఆర్డరు జారీచేయక తప్పిందికాదు రఘునాధరావుకి. బోనులో చిరుతపులిని తీసుకెళ్తున్నప్పుడు అసహాయ స్థితిలో ఆయన హృదయం అలా ఆక్రోశించింది," అన్నారు కె. ఎస్. రెడ్డి. ఈయన కూడా ఈ చిత్రంలో నటించారు. జమున, కవిత, నరసింహరాజు, గిరిబాబు, కె వి. చలం, మధుబాబు, సుంకరలక్ష్మి, రాజేశ్వరి, బేబీపద్మ, జయమాలిని మున్నగువారు పాల్గొన్న కమల్ చిత్ర మూవీస్ "మనిషి-మృగము" ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి ఎం. ఎస్. గోపీనాథ్ కథతోపాటు కృష్ణమోహన్‌తో కలిసి సంభాషణలు రాయడమే కాకుండా ఒక హాస్యపాత్రనూ ధరించారు. బి. ఎన్. హరిదాస్ ఛాయాగ్రాహకుడు. ఎస్. పి. రంగారావు అసోసియేట్ డైరెక్టరు. కె. కమలారెడ్డి నిర్మాత.

ఎలికెపాడులో నాటకం - పాట్నిప్రసాద్

ఎలికెపాడులో గణపతి నవరాత్రులు...తమాషా వింటారా ? నిజంగా జరిగిందేనమ్మా ! హాస్య రచయిత కదా – ఏదో జోకాడనుకునేరు !


ఆ గ్రామంలో ఒక నాటకం చాలా గొప్పగా ఆడాములెండి ... మా ట్రూపులో ఒక నాస్తికు డున్నాడు. విఘ్నేశ్వరుడ్ని పూజించడం మూర్ఖత్వమనీ, అక్షింతలు వేసుకోవడం బియ్యం దండగ చెయ్యడమేననీ నాస్తికిస్తూనే నాటకం కంట్రాక్టర్ ఇంట్లో ఉండ్రాళ్ళూ, గారెలూ మాత్రం మా అందరికంటే భక్తితో, శ్రద్ధతో స్వాహా చేశాడు. ఆయాసపడ్తూ, "అబ్బా ! ఇవ్వాళే నాటకం ఆడాలా? రేపు ఆడకూడదూ?" అన్నాడు బద్ధకంగా. జనం ఉండ్రాళ్ళతో కాదు; బండ్రాళ్ళతో కొట్టి వాళ్ళు హూనం చేసి విడిచిపెడతారని హెచ్చరించాడా కంట్రాక్టరు.

సరే ... తప్పుతుందా ? ఇంతకీ, వినాయకుడి వేషం వేసేవాడు ఆ నాస్తికుడే. "నాస్తికుడివి కదా – వినాయకుడి వేషం వేయడానికి యిలా మనసొప్పిందిరా ?" అని అడిగితే, 'జన్మతః నటుడైనవాడు ఏ పాత్ర వేయడానికైనా సిద్ధపడాలి' – అని సమర్థించుకున్నాడు. వాడికి నాయకుడిలా పెద్ద బొజ్జ వుండడం ఆ కేరక్టర్‌కు అదొక ఎస్సెట్ కూడా.

ఇక, నాటకం మొదలైంది ... ధాన్యం గోడౌన్‌లో ఓపెన్ ఎర్ థియేటర్‌లా కట్టిన స్టేజ్ అది. మూడో సీన్‌లో వినాయకుడి ముందు బోల్డన్ని భక్ష్యాలు ఉండగా తెరలేస్తుంది. మా డైరెక్టరు సహజత్వమంటే పడిచస్తాడు. అందు వల్ల ఒక పెద్దసైజు నిజమైన ఎలుకను వినాయకుడి దగ్గర తాడుతో కట్టించాడు. ఇంతలో నారదుడు ప్రవేశించి, వినాయకుని స్తుతిస్తూ ఒక సీస పద్యం బ్రహ్మాండంగా, బ్రహ్మానందంగా పాడేస్తున్నాడు. ఎలుక దృష్టి పక్కెంలోని గారెలు, బూరెలు మీదుంది. ఇంతలోగా సైడ్ కర్టెన్







లోంచి ఒక పిల్లి, పైన కర్టెన్ దూలంమీంచి ఒక పిల్లి ఒక్కసారిగా ఆ ఎలుక మీదికి దూకాయి. ఆ ఎలుక తాడు తెంపాయి – వాటి తాడు తెగా ! దాంతో వినాయకరావుకు ముచ్చెమటలు పోశాయి. ఏం చేయడానికీతోచక ఆపసోపాలు పడిపోతున్నాడు. ఆ రసాభాస సర్దడానికి నారదుడు "ఆహా గణాధిపా! ఏమి నీ వింతలీలలు !" అని సొంత కవిత్వం చెప్పి, ఏదో కీర్తన అందుకోబోయాడు. పిల్లుల బారినుంచి ఎలాగో తప్పించుకున్న ఎలుక చివాలున కలుగు అనుకొని వినాయకుని తొండంలో దూరింది. లోపలంతా డొల్ల అవడం వల్ల వినాయకుడ్ని ఎక్కడ కితకితలు పెట్టిందో ఏమోగాని – మన వాడు తైతక్కలాడుతూ, "చచ్చాన్రో !" అంటూ ప్రేక్షకుల ముందుకు దూకాడు. ఈ గాభరాలో పంకోళ్ళు తల్లకిందులై నారదుడు కాస్తా బోర్లా పడిపోయాడు. అయినా, కీర్తన వదలకుండానే చిరతలు కొట్టసాగాడు. జనంలో ఒకటే గోల !

నాటకం ఇలా పాడైనందుకు ఆ వినాయకరావు మీద కాంట్రాక్టరు, జనం అక్షింతలు వేశారనుకోండి. మొత్తంమీద భలే తమాషా జరిగింది కదూ ? మీకు నవ్వొచ్చిందా ? లేకపోతే బలవంతంమీదనైనా కాస్త నవ్వుతెచ్చుకోండి. ప్లీజ్ ! ★



'సంసార బంధం'లో సుభాషిణి

సినిమా

అమితాబ్ పులి !


రాకేష్ దర్శకత్వం వహించిన "ఖూన్ పసీనా, మిస్టర్ నట్వర్‌లాల్" చిత్రాల్లో హీరో అమితాబ్ బచ్చన్, పులితో పోరాడే సన్నివేశాలున్నాయి. రాకేష్ కొత్త చిత్రం పేరు "టైగర్". అందులోనూ అమితాబ్ ఉన్నాడు.

ఒకే చిత్రానికి ఇద్దరు సంగీత దర్శకులు

యాష్ చోప్రా నిర్మించే "కాలాపత్థర్" చిత్రానికి రాకేష్ రోషన్ గీతాలకు స్వరకల్పన చేస్తే, బాక్‌గ్రవుండ్ మ్యూజిక్‌ను సలీల్‌చౌదరి సమకూరుస్తున్నారు.

శ్రీ బాబ్ అండ్ బాబ్ ఆర్ట్ పిక్చర్స్

"తాయారమ్మ–బంగారయ్య రెండవ భాగాన్ని కొమ్మినేని దర్శకత్వంలోనే నిర్మించబోతున్నాను," అన్నారు దిడ్డి శ్రీహరిరావు. జానకి, సత్యనారాయణలే నాయికా నాయకులు. ఈ వన్నెల చిత్రం తెలుగులో ఒక నూతన ప్రయోగం. ✪



బైస్కోపు బాతాఖానీ



అసలిదంతా అప్రస్తుత ప్రసంగం – అసలు కథ హిందీ సినిమాల్లో వచ్చిన ''స్టంట్ కామెడీ'' ఫార్ములా చైతన్యం – ''మిస్టర్ నట్‌వర్‌లాల్'' అయినా, ''డాన్'' ఐనా లేదా మరో ''షోలే'' మార్కు హీరో ఐనా ఎవడైనా హిందీ సినిమా హీరో – మళ్లీ మారుతున్నాడు...

ఆడదాని కొంగు పట్టుకుని, మోకాలితోను మోచేతోను (అవ్వ! ఎంతమాట! నిజమా చూడాల్సిందే ఓసారి!) పబ్లిక్‌గా పాడవరానిచోట

తాజా స్టంటు ఫార్ములా...

దక్షిణాది సినిమాలు ముఖ్యంగా మలయాళీ తెలుగు సినిమాలు 'సెక్సు' వోడుతూ – పడగ్గది గోడలమధ్య – మంచంకోళ్ళు పట్టుకుని – దబ్బులు చేసుకుందికి, క్రిందా మీదా దొర్లిపోతూంటే – ఉత్తరాది హిందీ బయస్కోపులు అమితాబ్‌బచన్, ధర్మేంద్రా మార్కు సూపర్ స్టంట్ సినిమాలమీదకి ఫార్ములా మళ్లించేశాయి!

అదో కాలం వుండేది. అప్పుడు ఫ్లాష్ గార్డన్, సూపర్‌మ్యాన్; హంటర్‌వాలీ; హంటర్‌వాలీ కీ బేటీ లాంటి బ్రహ్మాండమైన సినిమాలొచ్చేవి; అవిఅసలు మ్యాటినీ బైస్కోపులు! సినిమాల్లో కూడా మనం బాత్రూంలలోను, పడగ్గదుల్లోను చూసే దృశ్యాలు చూస్తూ లొట్టలువేసే రోజులు కావవి. అగ్నిపర్వతాలు పగిలిపోడం, సముద్రాలు పొంగడం, విమానాలు ఎగరడం, హిమాలయాల్లాంటి కొండలు; భయంకరమైన జంతువులు జలపాతాలులాంటి దృశ్యాలు, యుద్ధాలు హాయిగా నిర్భయంగా, బఠాణీలు తింటూ, చూసే ఆ రోజుల్లోకి సినిమా మళ్లీ వెళ్తుందా? అట్లా సినిమా అభ్యుదయ వాదులు వెళ్లనిస్తారా? కాని నట్‌వర్‌లాల్ లాంటి బొమ్మలు ఆ 'ఆశ' కలిగిస్తున్నాయి.

ఇవాళ పాప్‌కార్న్ తింటూ; అచ్చ తెనుగు కేకలు వేస్తూ ప్రక్కవాడి వీపు చరిచేస్తూ, ''సెక్సు స్టంట్''లు చూడ్డంలో 'మజా' వుంటుందన్న తమాషా నమ్మకం ఒకటి ప్రేక్షక రసిక జనావళిలో నిర్మాతలు పనిగట్టుకుని పెట్టేశారు! అసలు వాల్‌పోస్టర్‌లు చూస్తేనేచాలు జాతి వీర్యవంతం అయిపోతోంది! వేరే సెక్సు ఎడ్యుకేషన్ అక్కర్లేదు – కాంక్షలు తీర్చుకుంటూ ''కొక్కోక ప్రాతాల బొమ్మలు'' చూడొచ్చును!

హీరోయిన్‌ని కుళ్ల పొడిచేస్తూ – హిమాలయ పర్వతం మీదా, ఫైవ్ స్టార్ హోటల్ ఫోమ్ బెడ్ మీద వొకలాగే, గెంతులువేస్తూ; వచ్చివచ్చిగా పాటలు పాడుతూ విగ్గు పడిపోకుండా కాపాడుకొను ధీరచరితుడైన ''హీరో ఫేస్'' హిందీ బైస్కోపులో క్రమేపీ మారిపోతున్నది!

మళ్లీ ''రాబిన్‌హుడ్ సూపర్‌మ్యాన్''లను సరిగ్గా పోత తయారుచేసిన హీరోలు యిప్పుడు ప్రేక్షకుల మీదకు ధ్వజమెత్తుతున్నారు!

ఈ 'హీరో' అమ్మాయిల వెంటపడడు – యితని వెంట ఓ ''అమ్మాయి'' ఆడి రేఖా అయినా, హేమమాలినీ అయినా (జయమాలిని సంగతి తెలీదు – అలాంటి శాల్తీ హిందీ వాళ్లకు నై మిల్తీ హై) పడే పడుతూంటుందికాని యీ పురాణ పురుషుడు ఆ అమ్మాయిని ''కేర్'' చేయడు. 'స్మగ్లర్స్'ను వాళ్ళలాగే లక్షలు లక్షలు ఆర్జించేసిం తర్వాత పట్టుకుందికోసం రకరకాల ఆశయాలతో పరిగెడుతూవుంటాడు – అంత పొడుగుంటాడు, పైగా హైహీల్ వేసుకుంటాడు. ఈదగలడు, చెట్లెక్కగలడు, టార్జాన్‌లాగా అరుస్తాడు, సూపర్‌మ్యాన్‌లాగా ఎగురుతాడు – జీపు క్రింద వేసి మట్టేస్తే – వొళ్లు దులుపుకొని లేచి, విలన్‌ని (విలన్స్ కాదు ఏంటీ హీరో అనాలట) అరేబియా గుర్రంలాగా ఎగిరితంతాడు... తుపాకీగుళ్ళు థామ్ థామ్మని తగుల్తూంటే అటూ యిటూ హులా హులా తిరిగినట్లు డ్యాన్స్ చేస్తూ తప్పుకోగలడు – ఎట్లాంటి నిప్పులైనా కాలడు పెట్రోలు పోసినా తడవడు తగలడడు పైగా ఏకపాత్రాభినయం చేయగల ఈ ధీశాలి ప్రేక్షకులను నవ్విస్తాడేతప్ప హీరోయిన్ మొర్రోమని ఏడుస్తున్నప్పుడు కూడా కంటతడి పెట్టనివ్వడు ఇట్లాంటి ''మహానుభావుడు'' 'అవతార పురుషుడూ' హీరో అయితే ప్రేక్షకులకు యింకేం కావాలి? వేరే ''కమేడియన్'' అక్కరలేదు – ఈ హీరోకోసం, దేశ విదేశాలలో ''విలన్'' ఎన్నో సెట్టింగ్‌లు వేసుకొని కాచుకునివుంటాడు– చివరికి వీరమరణం పొందుతాడు. [ఈ సినిమాల్లో హీరోయిన్ నాయికా వాస్తే] ఇదంతా జనాన్ని మభ్యపెట్టినా కాస్సేపు కులాసాగా ఆరోగ్యంగా చూడ్డానికి పనికొస్తుంది – విలన్‌లాగ రేప్ చేయగలమని ఏ ప్రేక్షకుడైనా అనుకోవచ్చును. హీరోలాగ 'లవ్' చేయగలననీ కుర్రాడెవరైనా తలపోయవచ్చును. కాని నట్‌వర్‌లాల్‌లాగా, జీపు మట్టేసినా వళ్ళు దులుపుకుని లేచిపోదామనుకోలేదు కనుక, జనాన్ని యిది చెడగొట్టడం ఇంపాజిబిల్!

ఇట్లాంటి సినిమా హీరోలనే, హీరో వేషాలు వేసేవాళ్ళనే, [జాన్‌వేన్, స్టీవ్‌రీవ్స్, నాడియా లాంటి వాళ్లు మళ్లీ పుడతారా?] మ్యాటినీ ఐడల్స్ అంటారు! కాని దేవానంద్‌లు, దిలీప్‌లు, ఏ.ఎన్.ఆర్., ఎం.జీ.ఆర్.లు వచ్చి కథల్లో క్రాసింగులకీ, డ్యూయట్‌లకీ వాల్యూస్ పెంచడంతో కొత్త ''మ్యాటినీ ఐడల్''ల తరం వచ్చింది – అది చాలా దూరం వచ్చింది కనుక మళ్లీ తాజా హిందీ బైస్కోపులు చూసైనా మనవాళ్లు ''సినిమా ఫార్ములా'' మారుస్తారేమో... వెయిట్ అండ్ సీ. వేచిచూడుడీ...!

/ వీరాజీ /



కాలప్రభావం

వాణిశ్రీ

జట్కా బండి సీతమ్మ ఇంట ముందు ఆగింది.

ఇరుగుపొరుగు ఆడవాళ్ళు వాకిళ్ళలోకి వచ్చి చోద్యం చూస్తున్నారు సీతమ్మ ఇంటికి వచ్చిన చుట్టం ఎవరా అని.

జట్కాలోంచి దిగింది సీతమ్మ కోడలు ప్రమీల.

కోడల్ని చూస్తూనే నివ్వెరపోయింది సీతమ్మ.

''బాగున్నావా అత్తయ్యా ?'' అంటూ పలకరించింది ప్రమీల.

ఆమె పలకరింపుతో తేరుకుని ''ఆ... బాగున్నానమ్మా! అబ్బాయి బాగున్నాడా! పిల్లలూ క్షేమమేనా ? బుజ్జిగాడు బడికి వెళ్తున్నాడా లేక పేచీపెడుతున్నాడా ?'' అంది.

అత్తాకోడళ్ళు కుశలప్రశ్నలు వేసుకుంటూ వుండగా ''ప్రమీలా! బాగున్నావా ? ఇన్నేళ్ళకి మా వూరు గుర్తొచ్చిందన్నమాట!'' అంటూ ఇరుగుపొరుగు ఆడవాళ్ళు వచ్చి ఇంట్లో తిష్టవేశారు.

* * *

''కోడలు ఏం చేస్తూవుంది సీతమ్మొదినా!'' రహస్యం అడుగుతున్నదానిలా అంది కాంతమ్మ వస్తూనే.

''అన్నంతిని పడుకుంది. దూరం నుంచి వచ్చిందికదూ పెందరాళే నిద్రపోయింది'' అంది సీతమ్మ.

''ఎందుకొచ్చిందట ?'' అంది కాంతమ్మ.

''ఏమో! ఇంకా చెప్పలేదు. ఏదో పెద్ద పని మీదే వచ్చివుంటుంది. ఇక్కడ నేనేదో సుఖపడిపోతున్నానని పొలం అమ్మి డబ్బు ఇవ్వమంటుందేమో ?'' అంది సీతమ్మ దిగులుగా.

''పొలం అమ్మితే నువ్వేం తింటావు? అడుక్కుతింటావా? నీ కొడుకు వూరుకోడులే.''

''వాడిదేవుంది. పిచ్చినాన్న. అంతా దీని పెత్తనమేగా. ఆమధ్య వాటో అనవే అంది. ప్రతి ఏడాది తుఫానులు రావా పంట వూడ్చుకుపోవా మనకేం మిగులుతుంది ? పొలం అమ్మేసి ఆ డబ్బు బ్యాంకిలో వేస్తే బోలెడు వడ్డీ వస్తుంది అని.''

''అయితే ఆ పని మీదే వచ్చివుంటుందంటావా ?'' ఆశ్చర్యంగా అంది కాంతమ్మ.

''లేకపోతే ఇంకేం పని వుంది దానికి? నన్ను తీసుకెళ్ళడానికి వస్తుందంటావా ?'' వ్యంగ్యంగా నవ్వింది సీతమ్మ.

''ఆమాత్రం ప్రేమే వుంటే నీతో పోట్లాడి ఎందుకు తరిమేస్తుంది ? హాయిగా కొడుకు దగ్గరే మనవల్తో సుఖంగా వుండేదానివే గదా ?'' అంది కాంతమ్మ.

''ఎంతయినా పట్నం పిల్లగదా! మనవంటే ఎందుకు పడుతుంది.''

''పడకపోతే నీకేం దిగులు? వాళ్ళేం పెట్టి పోషిస్తున్నారా! పిచ్చైనాగానీ పొలం అమ్మడానికి నసేమిరా ఒప్పుకోకు.'' హెచ్చరించింది కాంతమ్మ.

''నా గొంతులో వూపిరుండగా ఒప్పుకుంటామా ?'' రోషంగా అంది సీతమ్మ.

* * *

మర్నాడు ప్రొద్దున్నే కోడలు నిద్రలేవకముందే పప్పు రుబ్బి గారెలు చేసింది సీతమ్మ.

''నీ కిష్టమని గారెలు చేశానమ్మాయ్! సాయంకాలం కజ్జికాయలు చేస్తా!'' అంది సీతమ్మ ప్రమీల లేవగానే.

''ఎందుకత్తయ్యా! లేనిపోనివన్నీ. మనం సాయంత్రం బయల్దేరిపోవాలిగదా!'' అంది ప్రమీల.

''ఎక్కడికి ?'' ఆశ్చర్యపోతూ అంది సీతమ్మ.

''ఎక్కడికేమిటి? మన ఇంటికే. అత్తాకోడలన్నాక మాటా మాటా అనుకోకుండా ఎవరుంటారు ? నేనేదో అన్నానని చెప్పాచెయ్యకుండా వూరెళ్ళిపోయినందుకు నేనెంత బాధపడ్డానో తెలుసా? మీ అబ్బాయి నన్ను చెడామడా తిట్టి ఆ పూట భోజనం చెయ్యకుండా పడుకున్నారు. అయినా ఈ వయసులో ఈ పల్లెటూళ్ళో ఒంటరిగా ఎందుకుండాలి? మేమంతా లేమూ? పిల్లలు మామ్మ ఎక్కడికెళ్ళిందని ? ఎప్పుడొస్తుందనీ? ఒకటే గొడవ...''

కోడలు చెప్పే మాటలు వింటూనే గాలి కొడుతున్న రబ్బరు బెలూన్‌లా వుబ్బిపోసాగింది సీతమ్మ.

పొలం గురించి ఒక్క మాట అనలేదు ప్రమీల. తన వూహలు తారుమారైనందుకు సీతమ్మ ఆశ్చర్యానికి అవధులు లేవు.

ఆఖరికి ప్రమీలే అంది ''ఎవరికన్నా కౌలుకు ఇచ్చేయండి అత్తయ్యా!'' అని.

కోడలు ఏం మంత్రం వేసిందోగాని పాత సంగతులన్నీ మర్చిపోయింది సీతమ్మ. సాయంకాలం కోడలితోపాటు పట్నానికి ప్రయాణమైంది సీతమ్మ.

జట్కా బండివెంట వూరి చివరివరకూ వచ్చి వీడ్కోలు యిచ్చారు బంధువులు, సన్నిహితులూను.

''ఎంత పోట్లాడుకున్నా అత్తాకోడలూ ఒక్కటే. అత్తంటే ప్రమీలకు ప్రేమే'' అంది కాంతమ్మ.

ఆమె మాటలకు అందరూ ఔనన్నారుగాని ఆమె చిన్నకొడుకు రఘు మాత్రం పకపకా నవ్వాడు తల్లి మాటలు విని.

తను అన్నదాంట్లో అంత నవ్వొచ్చిన సంగతి ఏముందో? కాంతమ్మకి అర్థంకాలేదు.

''ఎందుకురా పిచ్చాడిలా అట్లా నవ్వుతున్నావు ?'' అంటూ కొడుకుని కసిరింది కాంతమ్మ.

''కోడలికి అత్తమీద ప్రేమంటేమ నవ్వొచ్చింది. అసలు సంగతి మీకు తెలియదు. కోడలికి ఆపదలో అత్తగారు గుర్తొచ్చింది.''

''ఏమిట్రా నీ మాటలు ?''

''మొగుడూ, పెళ్ళాం ఇద్దరూ హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారుగదా ?''

''అవునూ. ఇప్పుడు వాళ్ళకి ఏం ఆపద ముంచుకొచ్చింది ?'' అంది కాంతమ్మ.

''ఇప్పుడేమో ఆఫీసుకి వెళ్ళే టైము మార్చారు గవర్నమెంటువాళ్ళు. ప్రొద్దున్నే ఏడున్నరకి వెళ్తే ఇక మధ్యాహ్నం రెండుంబావుకే వదిలేది.''

''అయితేమాత్రం ఏం? తెల్లవారుజామునే లేచి క్యారేజీలు పట్టుకువెళ్తారు'' అంది కాంతమ్మ.

''మరి పిల్లల్ని ఎవరు చూస్తారు? వాళ్ళు తొమ్మిదింటికి గదా బడికి వెళ్ళేది. అందుకే అత్తని తీసుకెళ్తున్నది'' అన్నాడు రఘు నవ్వుతూ.

అంతా తెల్లముఖాలు వేశారు.

మనోహర నర్సింగ్ హోమ్. ఫెన్సింగ్ చేయబడిన మొక్కలు, రంగురంగుల పూలచెట్లతో ఆసుపత్రి ఆవరణ అందాన్ని సంతరించుకొని చూడముచ్చటగా వుంది. రోగి అడుగు పెట్టగానే తన రోగాన్ని మరిపించేంత హంగులున్నాయి. గేటు దాటి లోపలకి వస్తుండగా కుడివైపు వున్న గది ముందు నీటుగా డ్రెస్ చేసుకొని కుర్చీ మీద కూర్చొని ఎవరితోనో మాటాడుతున్నట్లు మాటాడుతుండే వ్యక్తి గూడా అక్కడే చాలసేపు కూర్చున్న ఎవరి దృష్టిలోనైనా పడతాడు.

ఆ వ్యక్తి యెప్పటిలాగే మాట్లాడుతూ నవ్వుతున్నాడు. మెడకున్న టైని నాజూగ్గా అటూ ఇటూ తిప్పుతున్నాడు. అతన్ని చూస్తుంటే అందమైన ఊహాలలో తేలిపోతున్నాడనిపిస్తుంది.

అంతలో ఒక యువకుడు హాస్పిటల్ లోపలి నుండి వడివడిగా ఆ వ్యక్తి దగ్గరకు వచ్చాడు.

''నాన్నా'' భయాందోళనలతో పిలిచాడు.

అతడు పలకలేదు.

''నాన్నా'' అతడి స్వరం దాదాపు ఏడుస్తున్నట్లు పలికిందీసారి.

''గెటౌట్'' బిగ్గరగా అరిచాడతడు.

''వెళ్ళను. మీరిక్కడినుండి రానిదే ఒక్క అడుగు గూడా కదలను.'' దృఢంగా అన్నాడు.

''మై డియర్ బాయ్.'' లేచి అతడి భుజం మీద చెయ్యి వేశాడు.

''ఐయామ్ వెరి వెరి సారీ. శాంతి ఈరోజు ఏదో మీటింగ్‌కు వెళ్ళాలన్నది. తప్పకుండా వెళ్ళాలి. ఈ హాస్పిటల్ రోగులు, ఈ రొటీన్‌లో పడి పిక్చర్‌కే వెళ్ళడంలేదీమధ్య. అందుకే ఈరోజు అటునుండి అటు పిక్చర్‌కు వెళ్ళాలనుకుంటున్నాము. ప్లీజ్, నన్నీరోజుకు వదిలెయ్యి'' అన్నాడు.

''నాన్నా'' అతడి స్వరం దీనంగా పలికింది.

''శాంతిలేని మీకు మనశ్శాంతి కావాలంటే మీ వృత్తి ధర్మాన్ని నెరవేర్చాలి. ఎందరికో ప్రాణభిక్ష పెట్టగలిగే మీ శక్తి మరుగున పడగూడదు. మీ మతి స్థిరం కావాలి. రండి నాన్నా. ఈరోజు మీకు పరీక్ష దినమే కాదు, మనందర్నీ అదృష్టంలోకో దురదృష్టంలోకో నెట్టేరోజు గూడా నాన్నా.''

''ఆహాహా'' గట్టిగా నవ్వాడు. ''ఏం బాబూ, పిచ్చిపట్టిందా ?'' అన్నాడు.

''నాన్నా'' ఆవేశంగా అన్నాడు కుర్రవాడు.

''అరవకుండా ఇక్కడనుండి వెళ్ళిపో. శాంతి లోపల నిద్రపోతున్నది.''

''మీ జీవితంలో భాగం పంచుకొని మిమ్మల్ని మనసా, వాచా కావాలనుకొనే మీ అర్ధాంగి, మాకు జన్మనిచ్చిన తల్లి, మీ ఈ స్థితిని చూడలేక తల్లడిల్లుతూ చావుబ్రతుకుల మధ్య వుంది. లేనండి. ఆమెను రక్షించుకోలేకపోతే ఇక జీవితంలో 'శాంతి' అన్న మాట గూడా అనుకోలేరు.'' అతడి చేతులు పట్టి బలంగా లేపాడు.



''ఎక్కడికి ?''

''మీరు ఆపరేషన్ చెయ్యాలి. అమ్మను కాపాడాలి. ఈ పని మీరు తప్ప యెవరూ చెయ్యలేరు. అమ్మ చేయించుకోదు. రండి నాన్నా.'' ప్రాధేయపడ్డాడు.

''నేనిప్పుడు ఏమీ చెయ్యనని చెప్పడంలేదూ?'' తండ్రి వైపు చురుగ్గా చూసి ఏదో స్ఫురించగా చటుక్కున అతడి చేతిని గట్టిగా పట్టుకొని ''రండి నాన్నా. మీ శాంతి ఇక్కడ లేదు. అక్కడ మీకోసం యెదురుచూస్తున్నది'' అంటూ వడివడిగా ముందుకు లాక్కుపోయాడు.

ఆపరేషన్ థియేటర్ దగ్గర వున్న డాక్టర్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్ ప్రక్కకు తప్పుకొని వింతగా చూశారు.

ప్రేమపాశం

శ్రీమతి ప్రమీలా జనార్థన్



"ఏమిటే, ఆయన ఆపరేషన్ చెయ్యడమా?" ఏడ్వన్నట్లు అన్నాడు విష్ణువర్ధన్.

"మీ ఉద్దేశ్యం నాకు తెలుసు. ఏమైనా పరవాలేదు డాక్టర్. అమ్మ తుది శ్వాస ఆయన ముందు ఆగినా ఆనందమే. అతడి మాపులకోసం, మాటలకోసం తపించే అమ్మ అదొక అద్భుత వరంగా భావిస్తుంది."

"విజయ్..." ఏదో చెప్పబోతుండగా "ప్లీజ్ డాక్టర్. అడ్డుచెప్పకండి. నాన్నగారికి హెల్ప్‌చేసి అమ్మను మాకు దక్కించండి" అని ముందుకు నడిచాడతడు.

ఆపరేషన్ థియేటర్ లోపల టేబుల్ దగ్గర కొచ్చిన ఆ వ్యక్తి వూపిరాడనట్లు ఇబ్బందిగా కదులుతున్నాడు.

టేబుల్‌మీద యిద్దేందుకుకూడా శక్తిలేని దానిలా మెల్లగా రోదిస్తున్న ఆమెను, ద్రూప్‌ను మార్చి మార్చి చూస్తున్నాడు. ఆమె నోటినుండి ధారగా కారుతున్న రక్తాన్ని చూడలేక ప్రక్కకు తిరిగి బైటికి నడవబోతుండగా "నాన్నా" అంటూ గట్టిగా అరిచాడు విజయ్.

డాక్టర్ కుమార్, డాక్టర్ విష్ణువర్ధన్ అతడి భుజాలను పట్టుకున్నారు.

"మిస్టర్ మనోహర్" విష్ణు స్వరం తీవ్రంగా పలికింది. "ప్రాణంపోసే వృత్తిలో వున్న మీరు ప్రాణంతీసే దారిన నడవడం డాక్టర్‌గా నేను క్షమించలేను. మిమ్మల్ని ప్రాణప్రదంగా భావించుకుంటున్న మీ భార్యను దక్కించుకోండి."

"కమాన్ డాక్టర్! ఆమెను బ్రతికించి డాక్టర్లకే గర్వకారణ మవ్వండి." కుమార్ అతడి చేతిని పట్టుకొని ముందుకు నడిపించాడు.

టేబుల్ మీద పడుకున్న ఆమె వెక్కి వెక్కి ఏడుస్తున్నది.

"నేను అదృష్టవంతురాలినికాదు. ఆయన్ను వెళ్ళనివ్వండి."

"లేదమ్మా! నాన్న తప్పకుండా ఆపరేషన్ చేస్తారు. నీవు ఆరోగ్యంగా తిరుగుతావమ్మా." విజయ్ ఓదార్పుగా అంటే "వద్దు బాబూ, వద్దు. బ్రతికి ఈ క్షోభ భరించలేను" అంది ఏడుస్తూ.

కుమార్, విష్ణు ఆపరేషన్ కన్నీ సిద్ధం చేస్తున్నారు.

జారుకోవాలని ప్రయత్నించే దొంగలా నలువైపులా చూస్తున్నాడు మనోహర్. పేషెంట్ మాటలు అతడికి వినిపించడంలేదు. విజయ్ అతడి చేతిని పట్టుకొనేవున్నాడు.

"డాక్టర్!" మనోహర్‌కు దగ్గరగా వచ్చాడు విష్ణు.

"ఇన్నాళ్ళుగా మీ హాస్పిటల్లో వుంటూ మీ శిక్షణలో వున్న నాకు ఈ కేసు ప్రొసీడ్ అయ్యే ధైర్యం లేదని చెప్పేందుకు సిగ్గుగా వుంది. బొంబేకి పంపించి ఆమెకు బాగుచేయించాలను కున్నాము గాని, అందుకామె అంగీకరించలేదు. డాక్టర్‌గా మీ ధర్మం నెరవేర్చి ఆమెకు ప్రాణభిక్ష పెడతారో, మీ స్వార్థానికి, ప్రేమపాశానికి లో కొట్టుకుపోయి బలహీనులైన మీ పిరికితనానికి ఆమెను బలి ఇస్తారో మీ ఇష్టం." ధగధగ మెరుస్తున్న ఇన్‌స్ట్రుమెంట్స్ అతడి ముందుంచాడు.

ఫ్యాను వేగంగా తిరుగుతున్నా ముచ్చెమటలు పోస్తున్నాయి మనోహర్‌కు. అంతవరకు బైటికి వెళ్ళేందుకు దారులను తీవ్రంగా అన్వేషిస్తూ చలించిన నేత్రాలిప్పుడు పేషెంట్ వైపే చూస్తున్నాయి.

"డాక్టర్" అన్న కుమార్ పిలుపు అతడి హృదయాన్ని కదిలించినట్లు శరీరంలో ఏదో క్రొత్త శక్తిని వ్యాపింపచేసినట్లుగా వుంది.

"డాక్టర్... డాక్టర్..." పదే పదే గొణుక్కున్నాడు మనోహర్.

పేషెంట్ నోట కారుతున్న నెత్తురు ఇదివరకు భయమనిపింపచేస్తే, ఇప్పుడు దాన్ని

ఆరికట్టగలిగే శక్తి తనకే వుందన్నంత ఆవేశం కలుగుతున్నది.

"డాక్టర్, రోగనిర్ణయం జరిగింది. ఇక నివారణ మీ చేతిలో వుంది" మెల్లగా అన్నాడు కుమార్.

ఒక నిమిషం తర్వాత పేషెంట్‌వైపు పరీక్షగా చూశాడు మనోహర్. తెరలు తొలగుతూ యేవో దృశ్యాలు కనిపిస్తున్నాయతడి కళ్ళకు.

"వద్దండి వద్దు. మీరు బాధ పడుతుంటే నేను చూడలేను. నేనేమైనా పరవాలేదు. మీరింతకన్నా అధ్వాన్నస్థితికి వస్తేమాత్రం భరించలేను." అతడి చెయ్యి పట్టుకొని రోదిస్తున్న ఆమె మాటలు అతడి హృదయాన్ని తట్టి లేపుతున్నాయి.

"జా...న...కి..." ఆమె దిశ చూస్తూ అస్పష్టంగా అన్నాడు.

ఆమె కళ్ళు తళ తళ మెరిశాయి. ఆనందంతో వుక్కిరిబిక్కిరౌతూ లేవబోతుండగా విష్ణు బలవంతంగా ఆమెను పడుకోబెట్టి "వుద్రేక పడకండమ్మా" అన్నాడు.

"చాలు డాక్టర్. ఆయన పిలుపుతో నా జన్మ సార్థకమయింది. ఈ జన్మ కింత అదృష్టం దక్కుతుందని కలనైనా అనుకోలేదు" ఆయాస పడుతూ అంది.

"డాక్టర్! ఆలస్యం ఆపదలోకి నెట్టొచ్చు. తొందరగా ఆపరేషన్ చేసేందుకు సిద్ధమవ్వండి." మామూలు మనుష్యంతో మాట్లాడుతున్నట్లుగానే అని అతడ్ని వాష్ బేసిన్ దగ్గరకు తీసుకెళ్ళాడు విష్ణు యాంత్రికంగా అతడివెంట నడిచి అతడు చెప్పినట్లుగా చేస్తున్న మనోహర్ మెదడులో కోటి శబ్దతరంగాలు చెలరేగుతున్నాయి.

విష్ణు అందించిన గ్లవ్స్ తీసుకొని చేతులకు తగిలించుకొని పేషెంట్ వైపు నడిచాడు.

"డాక్టర్!" విజయ్ భయంగా విష్ణు దగ్గరికి వచ్చాడు.

"నాన్న ఆపరేషన్..." అతడి మాటల మధ్యలోనే మెల్లగా నవ్వాడు విష్ణు.

"గ్రాండ్ సక్సెస్ విజయ్. అతడి హృదయంలో చలనం ప్రారంభమైంది, మెదడులో గతానికి వర్తమానానికి సంఘర్షణ జరుగుతున్నది. ఈ పోరాటంలో వర్తమానం గెలిస్తే మనం ధన్యులం. జానకీదేవిగారి అదృష్టం. అలా జరుగుతుందనే నా దృఢనమ్మకం" అని అతడి భుజంతట్టి "నీవిక్కడుండటం మంచిదికాదు. బైటికి వెళ్ళు నేను చెయ్యవలసిన ప్రయత్నంలో లోపం రానివ్వనని నీకు తెలుసుగా" అన్నాడు.

'మొదట అతడున్న స్థితిలో ఆపరేషన్ చెయ్యమనడం వివేకం కాదనుకున్నాడు. కాని ఇప్పుడు అతడి ముఖంలో మార్పులను చూస్తుంటే చెయ్యగలడన్న నమ్మకం కుదురుతున్నది.

తను చచ్చినా పరవాలేదుగాని పై పూళ్ళ కెళ్ళనని జానకీదేవి పట్టుపట్టడంతో విజయ్ మొండిధైర్యం చేసి తండ్రిని పిలుచుకురావడం జరిగింది. దీనివల్ల మనోహర్ మామూలు మనిషౌతాడేమో!' అనుకున్నాడు.

ప్రేమ పాశం

చెయ్యి పట్టుకొని చూస్తున్న భర్త వంక సంతోషంగా చూస్తున్నది జానకి.

"మీలో ఈ మార్పు చూసేందుకే బ్రతికున్నానేమో! మనసు క్షోభపడుతూ మరణించే దురదృష్టవంతురాలని కాలేదు"

అత డామె మాటలు వినిపించుకున్నట్లు లేదు.

"కమాన్ డాక్టర్!" అతడి స్వరం నిశ్చలంగా పలికితే విష్ణు, కుమార్ ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు ఆనందంగా.

సంవత్సరంగా అలవాటుతప్పిన "ఒన్, టూ, త్రీ" అని గంభీరంగా పలికే ఆ నెంబర్లను ఆరోజు మళ్ళీ పలికిందతడి గొంతు.

మత్తులోకి జారిపోతున్న ఆమె కళ్ళలో వెలుగు నతడు గమనించకపోలేదు.

అతడు ఆపరేషన్ చేస్తుంటే కండ్లప్పగించి ఆశ్చర్యంగా చూస్తున్నారు నర్సులతోపాటు విష్ణు, కుమార్ గూడా.

అరగంట తర్వాత థియేటర్ నుండి బైటికి వచ్చిన మనోహర్ యెన్నాళ్ళుగానో మానసిక వ్యథతో కృంగిపోతున్నవాడిలా వున్నాడు.

"నాన్నా" అంటూ దగ్గరగా వచ్చిన విజయ్ అతడు తూలి పడబోతుంటే పట్టుకొని కుర్చీమీద కూర్చోపెట్టాడు.

"విజయ్" పెదవులు కదులుతున్నా మాటలు వెలికి రావడంలేదు.

తేలిపోతున్నట్లుగా చూస్తున్న తండ్రిని భయంగా చూస్తున్నాడు విజయ్

స్ట్రెచర్‌మీద రూమ్‌కు తీసుకెళుతున్న జానకి వెంట అతడూ వెళుతుంటే దిగ్భ్రమగా చూస్తున్నారందరూ.

రూమ్ దగ్గర వున్నవారందరి వదనాలు అతడ్ని చూడగానే వికసిత పుష్పాలయ్యాయి.

విష్ణు సైగ చెయ్యగానే అందరూ మౌనంగా ప్రక్కకు తప్పుకున్నారు.

మంచంమీద పడుకోబెట్టిన జానకి వైపు తదేకంగా చూస్తూ నిల్చున్నాడు మనోహర్. ఇప్పుడతడి మెదడులో ఇంతకుముందున్న సంఘర్షణలు, శబ్దాలు లేవు అతి ప్రశాంతంగా వున్న ఆ సమయంలో ఎర్రటి తిలకం చెదిరి నుదురంతా పులుముకొని నీరసంగా కనిపిస్తున్న జానకి వదనం యేవేవో స్మృతులను వెలికి తీస్తున్నది.

"కూర్చోండి" అంటూ విష్ణు కుర్చీ తెచ్చి వెయ్యగానే కూర్చున్నాడు. అతడి మౌనం యెదుటి వారి కెంత భయాన్ని కలిగిస్తున్నదో అతడి కంత హాయిగా వుంది. పోరాటం తర్వాత యేర్పడిన ప్రశాంతతలా వుందతడికి.

కొన్నిసేపటి తర్వాత కాఫీ తెచ్చిచ్చాడు విజయ్.

కప్పు నోటిదగ్గర పెట్టుకోబోతున్న అతడి దృష్టి గోడకు వ్రేలాడుతున్న పెద్దసైజు ఫోటో



మీద పడి ఆగిపోగా చేతిలో కప్పు జారిపోయింది.

"శాం...తి" గుండె చీల్చుకొచ్చిన పిలుపది. అతడి శరీరం బిగుసుకుపోయింది.

కళ్ళుతిరిగి పడబోతున్న అతణ్ణి విజయ్ పట్టుకొని ప్రక్క మంచం మీద పడుకోబెట్ట బోతుంటే "నాకేమీ కాలేదు. మీరు వెళ్ళండి" అరిచినట్లుగా అన్నాడు.

"డాక్టర్..." విష్ణు మాటలను త్రుంచేస్తూ "ప్లీజ్, నన్ను విసిగించకండి" అన్నాడు.

"ఇంతకాలం నేమున్నది తెర వెనుక. తెర ముందుకు వచ్చిన తర్వాత ఈ క్షోభ భరించలేక పోతున్నాను. ఎవరు? ఎవరు నన్నీ స్థితికి తెచ్చింది?"

విష్ణు సైగ చెయ్యడంతో కుమార్, విజయ్ గూడా అతడితోపాటు బైటికి వెళ్ళారు.

తల గిర్రున తిరుగుతూ ప్రపంచం తలక్రిందులౌతున్నట్లున్న మనోహర్‌కు "మంచినీళ్ళు" అన్న జానకి అతి మెల్లని స్వరం వినిపించి తూలుతునే మంచం దగ్గరికి వచ్చి ప్రక్కన స్టూలు మీద కూజాలో వున్న నీళ్ళు గ్లాసులోకి వంచి ఆమె నోట్లోకి పోస్తున్న అతడి కేవేవో జ్ఞాపకాలు!

తొండపు సామికి దండాలు

— రంగకవి

తొండమున్నసామి తోకవాహనమెక్కి
ప్రజల మేలుకోరి పర్యటించు —
కోరికలును లేవు — కుడుములుండ్రాళ్ళున్న,
భోగభాగ్యమిచ్చు — ఓ గణేశ!!

దేశప్రజలె కాదు — దేవాదిదేవులు
ప్రస్తుతించి నిన్ను పదముసాచ.
విఘ్నములను ద్రుంచి వెలుగు చూపెదవీవు
పార్వతీ సుపుత్ర — పాహి పాహి.

ఎంత స్తోత్రమున్న ఎన్ని గుళ్ళకు మ్రొక్క
నిన్ను బూజసేయకున్న ఫలమె.

ఆదిదేవ నీవె! ఆరాధనలు నీకె
బొజ్జ పెంచుకున్న పుణ్యపురుష.

సర్వ విఘ్నములను శాంతింపగాజేసి
చదువు పదవులొసగి సర్వప్రజకు
కంటిపాపలందు కనుపించుచుందువు.
ప్రగతి పథములెల్ల పరిమళించ.

నీవు దృష్టినిలుప నిఖిలంబు వికసించు.
నీవు కోపగించ నీరుకారు
మంచి చెడులకీవె మణిపూస — సర్వేశ
లోక శాంతిదూత — ఏకదంత!!

"ఏమండి!" మత్తు వదలగా సంతోష తరంగాలలో తేలిపోతూ అన్న ఆమె మోమును అప్రయత్నంగా రెండు చేతులతో నిమిరాడు.

"మిమ్మల్నిప్పటివరకు చిరాకుపరిచింది చాలు. ఇక నేను బ్రతికి మిమ్మల్ని విసిగించను నన్ను బ్రతికించే ప్రయత్నం చెయ్యకండి." మందస్వరాన అంటున్న ఆమె వంక అలాగే చూస్తున్న అతడికి గుండె పోటు పొడిచినట్లుగా అయింది.

"జానకీ!" ఆమె శిరసు మీద చెయ్యి వుంచాడు.

'ఆమె తనను చిరాకుపరిచిందా? తన సుఖంకోసం ఆమె బ్రతగ్గూడదనుకుంటున్నదా? యెంత గొప్ప దామె హృదయం! ఆ మంచితనాన్ని త్యాగాన్ని తను భరించలేడు.' నిద్రావస్థలో వున్న హృదయం మేల్కొని పరిసర పరిస్థితుల నవలోకిస్తున్నది.

"జానకీ! నీవు బ్రతకాలి. బ్రతుకుతావు." మస్తిష్కంలో ఆలోచనలను పెదవులు మాటల్లో పలికాయి.

"శాంతి కోసం తపించే ఈ హృదయం వాస్తవంనుండి జారుకున్నది ఆ ప్రపంచంలో స్వార్థపుటాలోచన తప్ప మరి దేన్నిగురించిన చింత లేదు. జానకీ, నీవు నాకు విసుగు గలిగించావా?" విరక్తిగా నవ్వాడు.

"రాగపులకాంకితుడనైన నేను నడిచిన మార్గం తప్పయినదో ఒప్పయినదో తెలుసుకోలేక పోతున్నాను." తల బరువుగా వున్నట్లుంటే రెండు చేతులతో పట్టుకున్నాడు.

"ఈ జీవితమెలా భరించను? తెలీ తెలియని వయసులో నా జీవితంలోకి అడుగుపెట్టి నన్ను నీవు మరిచి నీ శక్తినంతా సంసారానికి ధారపోసిన నిన్ను... జానకీ, యేమనుకోను? దేవతవనుకోనా? తనలో ప్రేమనంతా నాముందు కుమ్మరించిన శాంతిని మరవగలనా?"

"వద్దండి వద్దు." భయంగా చూసింది జానకి.

"మీరు తీవ్ర ఆలోచన్లు చేస్తూ మళ్ళీ..." కుట్లు నొప్పులు అప్పుడు బాగా తెలియగా "అబ్బ" అని కొద్ది క్షణాలాగి అంది:

"మీరు పూర్వస్థితికి వస్తే భరించలేను. నా గురించి దిగులు పడకండి." బాధ నాపుకో ప్రయత్నిస్తూ అంది జానకి.

"జానకీ, నీకీ స్థితిలో గూడా నా గురించి బాధపడుతున్నావంటే... ఓహో, నీ మంచితనం భరించలేకపోతున్నాను. నీకిప్పుడు పూర్తి విశ్రాంతి అవసరం. పడుకో జానకీ."

నొప్పి యెక్కువవ్వడంవల్లనేమో పళ్ళు బిగబట్టి మూలుగుతున్న మూలుగు స్వరం హెచ్చుతుంటే ఆ గది కవతలనున్న మెడిసన్స్ రూమ్‌లోకెళ్ళి ఇంజక్షన్ లోడ్ చేసుకొని వచ్చి ఇంజక్షన్ చేశాడు.

మత్తులోకి జారిపోయి ప్రశాంతంగా వున్న ఆమెవైపు చూస్తూ మంచంమీద ఆమె ప్రక్కన కూర్చున్న అతడి మెదడు గతాన్ని తిరగ తోడుతున్నది.

'గతం తన కానందాన్నిచ్చింది. కాని... కాని...' జానకి దీన బాధగా చూశాడు.

'తన జీవితం ఈ రీతి జరుగుతుందని తనసలు అనుకోలేదు. శాంతితో పరిచయం తన బ్రతుకులో యెంత మార్పు తెచ్చింది!' తలెత్తి చిరునవ్వు లొలుకుతున్న ఆమె ఫోటో వైపు చూశాడు స్వచ్ఛమైన ఆ నవ్వు తనను పలకరిస్తున్నట్లున్నది ఆ చూపుల్లో, నవ్వులో యెంత అనురాగం నిండివుందో తనకు తెలుసు. 'శాంతి తననెంత అభిమానించిందో తలుచుకొనే తను పిచ్చివాడయ్యాడు.' నీరు నిండిన కళ్ళ ముందు గతం దృశ్యాలుగా గోచరిస్తుంటే శిలలా కూర్చుండిపోయాడు.

* * *

"శాంతీ!" దిగ్భ్రాంతిగా చూశాడు మనోహర్.

"అడగరానిది అడిగానని అసహ్యించు కుంటున్నారా డాక్టర్?" ఆమె గొంతులో బాధకన్నా వేడికోలే యెక్కువగా వుంది.

"మీకీ అభిప్రాయం యెందుకు కలిగింది? నేనలా ప్రవర్తించానా?"

"ఔను." నిశ్చలంగా అంది.

"శాంతీ!" షాక్ తిన్నవాడిలా చూశాడు.

"ఎందుకలా బెదిరిపోతారు? మనసుకు నచ్చినది కావాలనుకోడం సహజంగాదా? మీ తత్వం నాకు నచ్చింది. మీరు కవ్వించే వయసును, నేనా కవ్వింపులకు పొంగిపోయే వయసును దాటిపోయాము. నన్ను ఆకర్షించినది మీ గంభీరత, మీలో ఏదో తెలియని..." అతడి ముఖంలోకి చూసి ఏదో చెప్పబోయి, సిగ్గు క్రమ్మగా తల వాల్చుకొని నేలచూపులు చూస్తుండిపోయింది.

"చెప్పండి..." రెట్టించి అడిగాడు మనోహర్.

"డాక్టర్! మీకెలా చెప్పను? శరీరాలు కోసి రోగాన్ని కుదిర్చే మీరు మనసు తెలుసుకోలేరా? మీ ఎదుట నిల్చున్నది కేవలం రక్తమాంసాల ముద్ద కాదు..." ఆమె మాటల మధ్యలోనే. "ఆగండి, ఆగండి" అంటూ నవ్వుతూ ఆమె వంక చూసి రెండు చెవులు మూసుకున్నాడు.

"రక్తమాంసాలు క్రమబద్ధంలో వుండి అందమైన పసిమి చర్మంతో కప్పబడి, మెదడు మనసూ వున్న యువతి గంపెడు బరువు మోస్తున్న వాడి మీద అభిమానం పెంచుకున్నదంటే ఆశ్చర్యంగా వుంది. అంతేకాదు. అనుమానంగా గూడా వుంది."

"యేమిటది?" ఆత్రంగా చూసింది శాంతి

"మెదడు సరిగా పని చెయ్యడంలేదని మనసు తోడు కోరుతున్న సమయంలో, సరైన వ్యక్తి కనిపించకపోవడంతో కనిపించినవాడ్ని వదల గూడ..."

"డాక్టర్!" గట్టిగ అరిచింది.

"మీరలా అనుకున్నారంటే పొరబడ్డారన్న మాట. నేను కావాలనుకుంటే మీకంటే గొప్ప వాళ్ళను చేసుకోగలనన్న విషయం మీకు తెలియనిది కాదు. నాలో అందం తరగలేదు. నేను డాక్టర్ని. బాగా డబ్బు సంపాదించగలను. కాని మనసులో మీ రూపు ముద్రించుకున్న నేను మరెవర్నీ జీవితంలోకి ఆహ్వానించలేను."

"మీరెందుకిలా నామీద అభిమానం పెంచుకున్నారో నాకు తెలియడంలేదు. నేను వివాహితుణ్ణి."


"డాక్టర్, కొందరి మనస్తత్వాలు చిత్రంగా వుంటాయి. వాళ్ళు కోరరానిది కోరుతున్నామని తెలిసినా ఆ కోరికను చంపుకోలేరు. ఆ కోవకు చెందినదాన్నే నేను. నేనీ క్షణం మోహంతో మిమ్మల్ని కోరడంలేదు. అనురాగాన్నర్థిస్తున్న నాకు శూన్యతను మిగల్చకండి. మిమ్మల్నెప్పుడూ యే విషయంలోనూ బాధపెట్టను. మీ బాధ్యతలలో నాకూ భాగముంటుంది."

"శాంతీ..." చెప్పాలనుకున్నది చెప్పలేని వాడిలా చూశాడు.

"నన్నింకా అనుమానిస్తున్నారా డాక్టర్?" బాధగా అంది.

"లేదు. ఇలా మీరు కోరేందుకు నేనెంత వరకు బాధ్యుణ్ణోనని ఆలోచిస్తున్నాను." అన్నాడు పాలోచనగా.

యుద్ధరంగం కూడా స్త్రీలకు అతీతం కాదు!



అమెరికా జాతీయ రక్షణా వైమానికదళంలో పని చేస్తున్న లిండాహాల్. మొట్టమొదటిసారి అమ్మాయిలు యుద్ధరంగాన కార్యశూరులై రాణించగలరని నిరూపిస్తున్నది. ఈమె మిలిటరీ రేడియో ఆపరేషన్‌లో సుశిక్షితురాలు.

అమెరికన్ స్త్రీలు శతాబ్దంపాటు పోరాటం సాగించి 1920లో వోటుహక్కు సాధించారు. ఇప్పుడు అక్కడ ఆడవాళ్ళు కళ్ళు తెరిచారు. కొందరైతే మూడో కన్నే తెరిచారు. సమాజ స్వరూపమే మారిపోతున్నది. నేడు మగవారి దృష్టిలో స్త్రీ కేవలం అబల కాదు.

1960లో మగవానితో సమానంగా పనిచేసే ఆడదానికి సమాన వేతనం ఇవ్వాలనీ, చట్టం దృష్టిలో పురుషులతోపాటు స్త్రీలను కూడా సమానంగా పరిగణించాలనీ కోరుతూ ఉద్యమాలు సాగించారు.

అమెరికాలో నేటి స్త్రీ చైతన్యానికి ముఖ్యంగా మూడు కారణాలు. స్వర్గీయ శ్రీమతి ఎలీనార్ రూజ్వెల్టు అధ్యక్షతన స్వర్గీయ ప్రెసిడెంటు జాన్. ఎఫ్. కెనెడీ మహిళల ప్రతిపత్తిపై ఒక ప్రెసిడెన్షియల్ కమిషన్ నియమించటం. 1963లో ఈ కమిషన్ సమర్పించిన నివేదికను గుర్తించటం. ప్రతి రాష్ట్రంలోనూ ఒక కమిషన్‌ని ఏర్పాటు చేయటం జరిగింది. నేషనల్ ఆర్గనిజేషన్ ఫర్ వుమన్ (ఎన్. ఓ. డబ్ల్యు.) 1966లో ఏర్పాటు అయి అప్పటినుంచి స్త్రీల సమస్యలు గురించి ప్రజలకు తెలియజెప్పటానికి, వాటిని అమలుజరిపించటానికి ఆ సంస్థ కృషి చేస్తున్నది. మహిళల అభ్యుదయం కోసం తీవ్రవాదుల ఉద్యమం ప్రారంభం కావటం కూడా ముఖ్య కారణమే!

ప్రధానమైన సాంఘిక మార్పులు తీసుక రావటంలో అనేక క్లిష్ట సమస్యలు లేకపోలేదు. కుటుంబనియంత్రణ చట్టం అమలుపరచటంతో ఎన్నో మార్పులు వచ్చాయి. కుటుంబాలు చిన్నవి అవుతున్నాయి. స్త్రీలలో చదువులపట్ల ఆసక్తి పెరిగింది. అవివాహితులుగానీ, గృహిణులుగాని ఉద్యోగాలు చేయవలసిన అవసరమూ పెరిగింది.

స్త్రీలలో రవంత కరకుదనం చోటు చేసుకొన టానికి, కార్యశూరులుగా తీర్చిదిద్దటానికి ఈ ఉద్యమం తోడ్పడింది.

స్త్రీలు అన్ని దేశాలలోనూ పనిచేస్తున్నారు. కాని, అమెరికాలో ఆ మధ్యకాలం వరకు — భార్య ఉద్యోగం చేస్తుంటే — భర్త అది తన వైఫల్యంగా భావించేవాడు. ఇప్పుడు అట్టి పరిస్థితి మారి పోయింది. 1977 ఆగస్టు నాటికి 16 సంవత్సరాలు, ఆ పైబడిన వయసుగల స్త్రీలలో 50 శాతం మంది ఉద్యోగాలు చేయుటమో, ఉద్యోగాన్వేషణ చేయుటమో జరుగుతున్నది.


యువతులు పెళ్ళిళ్ళను వాయిదా వేసుకొంటు న్నారు. ఉద్యోగాలు చేసే గృహిణులు చక్కగా సంసారాలు చేసుకొంటూ డబ్బు మిగుల్చు కొంటున్నారు.

"ఆఫ్‌షోర్ ఆయిల్ రిగ్స్" ఇన్స్‌పెక్టర్లుగా, వ్యాపార సంస్థల డైరెక్టర్లుగా స్త్రీలు ఉంటున్నారు. జెట్ విమానం పైలట్లుగా, కో–పైలెట్లుగా కూడా పనిచేస్తున్నారు. బొగ్గు గనులలో సైతం వీరు పనిచేస్తున్నారు. స్త్రీలలో బ్యాంకు ప్రెసిడెంట్లు, ఆర్కిటెక్టులు, మత గురువులు ఉన్నారు. నౌకాదళ అధికారులు కూడా వున్నారు.

రాజకీయ చైతన్యం లేనిదే ఆర్థిక స్వేచ్ఛ సముపార్జించటం సాధ్యంకాదని మహిళా నాయకులకు తెలుసు. ఇందుకోసం 1973లో నేషనల్ వుమన్స్ పొలిటికల్ కాకస్ అనే రాజకీయ కార్యాచరణ సంఘాన్ని నిర్మించుకొన్నారు. స్త్రీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన అభ్యర్థుల విజయానికి ఈ సంఘం ప్రచారం చేస్తుంది. అంతేకాకుండా ఎన్నికలలో పోటీ చేసే స్త్రీ అభ్యర్థుల విజయానికి కూడా ఈ సంస్థ కృషి చేస్తుంది. స్త్రీలకు రాజకీయాలలో శిక్షణ గరపే కోర్సులను కూడా స్త్రీల కళాశాలలలో అమలుజరుపుతున్నారు.

— మైత్రేయి

స్త్రీల అసమాన హక్కులు





da Cunha/TFGT/4 T

సీరియల్

నళిని

చిట్టారెడ్డి సూర్యకుమారి

(గత సంచిక తరువాయి)

శంకర్‌గారి ప్రశ్నార్థకపు నొసలు ముడివిడలేదు, అనుకొని గౌరి అంది, "రామాయణంలో దుష్టపాత్ర కైక అంటే నీకు యిష్టం అన్నావు ఎందుకో ?"

"మనల్ని ఎవ్వరైనా 'మంచిది' అని చెప్పితే వుబ్బిపోతాం. సంతోషిస్తాం. ఒక్కొక్కసారి నలుగురిలో 'మంచి' అనిపించుకోవాలని మన కిష్టం లేకపోయినా, మంచి పనులు చేస్తాం. కాని కైకేయిదేవి, లోక కళ్యాణం కోసం ఆ మంచిని త్యాగం చేసింది. ఆ త్యాగం ఎంచలేనిది. దశరథ మహారాజు కంటే, చివరికి రాముని కంటే కూడా ఉదాత్తమైనది కైక పాత్ర.

అవతార పురుషుడైన రాముడు తండ్రి మాటను నిలబెట్టినా, ఒక్కొక్కసారి సామాన్య మానవునిలా దిగజారిపోతాడు. దుఃఖిస్తాడు. కాని కైక పురజనులు శపిస్తున్నా, ప్రాణప్రదమైన భర్త మరణశయ్యపైనున్నా, కన్నకొడుకు దూషించినా, ఏ సమయంలోను చలించలేదు. అందుకు బలమైన కారణమేదో వుంటుంది, మనము వూహిస్తే. యవ్వనంలో వున్న కైక దశరథమహారాజు దేవాసుర యుద్ధానికి పోయేటప్పుడు వెంట వెళ్ళుతుంది. శంబాసురుడనే రాక్షసుణ్ణి తప్పించుకొని ఒక రహస్య స్థలంలోకి రథాన్ని నడిపించుకుపోయింది. శైత్యోపచారములు చేసి బ్రతికించుకొంటుంది. ఒకసారి కాదు, అలా రెండుసార్లు రాక్షసుల బారినుండి రక్షిస్తుంది. అలాంటి కైకేయిదేవి రాముణ్ణి ఎక్కువగ ప్రేమించింది. అసలు భరతుడు అయోధ్యలో వున్నదెప్పుడు ? ఎప్పుడు తాతగారి దగ్గర వుండేవాడు. పెంచిన ప్రేమ అంత సులభంగా తీసివేసుకోలేదు. మరో సంగతి. దశరథమహారాజు కైక పుత్రునికే రాజ్యాభిషేకం చేస్తానని కూడా చెప్పివుంటాడు. మరల రామునికి పట్టాభిషేకమని దాసి ముందుగా చెప్పేంతవరకు కైకకు తెలియనే తెలియదు. దాసి నోట విన్నా సంతోషించి, దానికి హారాన్ని బహూకరిస్తుంది. అలాంటి కైక దాసి మాటలకు లొంగి, స్వలాభంతో రాముణ్ణి అడవులకు పంపలేదు. అసలు రామావతారానికి కారణం ఏమిటి ? రావణ వధ కావాలి. దానికోసం కొన్ని ఏండ్లుగ దేవతలు ఆయుత్తమవుతున్నారు. రామ రావణ యుద్ధానికి కారణం కల్పించాలి. రాముడు అడవికి పోవాలి. ఆ దైవ కార్యానికి పావుగా కైకను వాడుకున్నారు దేవతలు.

విశ్వామిత్రునితో తాటకిని చంపటానికి పోతున్న రామునికి విద్యలన్నీ నేర్పమంటాడు ఇంద్రుడు. 'ఆ ఇంద్రుడే కైకను లోక కళ్యాణం కోసం అలా చేయమని మభ్యపెట్టి వుంటాడు' అని మనం ఎందుకు అనుకోకూడదు. సువర్ణాక్షరాలతో లిఖించవలసిన కైకేయి పేరుకు మసిపూత పూశారు... ... అందుకే రామాయణంలో కైకేయి పాత్ర నాకు యిష్టం" అని నళిని ముగించింది.

అందమైన చిరునవ్వే కాని మాటలు రావనుకున్న నళిని ధారాళంగ మాట్లాడుతుంటే ముగ్ధుడై చూశాడు. మొగ్గలైన లవంగాలకున్న సువాసన, కారం వున్నాయి ఈ ముగ్ధ నళినికి అని తలచాడు అజయ్.

ఈ కాలం పిల్లల్లా బయటికి వచ్చినప్పుడు పిడికెడు అన్నం తిని అతి నాజూకుతనం చూపించక వారు వండిన వంటకాలను వారే విమర్శించుకుంటూ, "వాసవీ! ఇందులో వుప్పు ఎక్కువ వేశావోయ్ !" అని నళిని అంటే, ఇందులో కారం దంచేశావ్ అని వాసవి అంటే, ఆ వయస్సులో ఆరోగ్యవంతులైన పిల్లలు తిన్నట్టు తింటున్న వారిని చూసి, "అరమరికలు లేనివాళ్ళు" అని గౌరి ముచ్చటపడింది.

వారు ఐటమ్‌కి వచ్చారు. పిడికెడు అన్నంలోకి చారు పోసుకున్న శంకర్‌గారు వ్రేళ్ళతో శబ్దం కాకుండా చప్పరించసాగారు. అరచేతికి అన్నం అంటకుండ వ్రేళ్ళతోనే తిన్నారు. చారు మాత్రం మోచేతికి పడింది. కప్పులోకి పై తేటను వంపుకుంటుంటే, నళిని నవ్వుతూ, "రసం యిలా జుర్రుకొని శబ్దంచేస్తూ జుర్రుకుంటేకాని దాని రుచి తెలియదు. మద్రాసీలు తినటం చూడలేదా !" అంది.

ఆయన నవ్వుతూ, 'యస్, యస్' అంటూ రసం జుర్రుకున్నారు.

నవ్వుతున్న వాసవికి పొరపోయింది. నళిని యింకా సీరియస్‌గా ముఖంపెట్టి, "పెరుగన్నం చివర్లో ప్లేటు ఎత్తుకొని త్రాగండి. దాని టేస్టు అందులోనే వుంది" అని తినటంలోని మెలకువలు శంకర్‌గార్కి చెప్పసాగింది.

"మైగాడ్! నళిని తుంటరిగూడా" అనుకుంటూ నవ్వి పెరుగన్నపు ప్లేటును పైకెత్తాడు.

డాక్టర్ గౌరి కళ్ళు పెద్దవిచేసి చూసింది.

నళిని యిలాగే పవిత్ర పావనీలకి నేర్పింది. చివర్లో చేతికైన అన్నాన్ని ప్లేటు అంచులకి గోకి, ఆ గుజ్జును తినండి. హల్వాలా వుంటుంది — పచ్చడిని వ్రేలితో అద్ది నాకితే కమ్మగ, కారంగా వుంటుందని చెప్పింది. ఆ పిల్లలు లొట్టలు వేస్తూ వ్రేళ్ళు నాకుతుంటే రావుగారు నుదురు కొట్టుకుంటుంటే గదిలో నళిని, వాసవీలు విరగబడి నవ్వారు.

అమ్మాయిల చిలిపినవ్వులతో పొద్దు ఎంత అయిందో తెలియలేదు

ఆ రోజు సూర్యుడు అప్పుడే కృంగిపోతున్నాడు అని అనుకున్నారు ఆ వృద్ధదంపతులు

వాండ్లు వెళ్ళే సమయంలో గౌరి నళిని దగ్గరకు వచ్చి కూర్చుంది. "సెలవులు అయిపోయాక ఏంచేద్దాం అనుకుంటున్నారు ? ఎప్పుడు... సెటిల్ అవుదామనుకుంటున్నారు..." అంది నళిని ఒడిలో చెయ్యివేసి —

నళిని అప్రయత్నంగ అజయ్ వైపు చూసింది. అజయ్ ఆశక్తిగా, ఆశగా నళిని చెప్పేది వినటానికి ఆతురతగా చూశాడు.

"నాకోసం వాసవి బి. ఏ. చదివింది. దానికోసం నేను యం. ఏ. చెయ్యాలి. సంవత్సరానికిగాని దాని పెళ్లి అవ్వదు..."

"అయితే ఇద్దరూ ఒకేసారి రామలక్ష్మణుల్లా పెళ్లి చేసుకుంటారన్నమాట" రామాయణాన్ని అందుకొంటూ అన్నారు శంకర్.

నళిని వాసవీలు యిక వెళ్తాం అని లేచారు. గౌరి లోనికి వెళ్లి రెండు చిన్నవి జువెల్ బాక్సులు తెచ్చింది. ఒక బాక్సులోనుండి సన్నగా, పురితాడులా గట్టిగావున్న బంగారు గొలుసు తీసి, వాసవి మెడలో వేస్తూ, "ఇది అజయ్‌ది. చిన్నప్పుడు వేసుకొని తిరిగేవాడు. ఎగెవ్ ప్లాంటు (కిత్తనార) ఇరవై సంవత్సరాలకి ఒకసారి పూతకొస్తుంది. అలాగే నాకు ఒకే ఒక కొడుకు పుట్టాడు. వాడి వస్తువులు వాడుకోటానికి తోబుట్టువులు లేరు..." అంది. ఆ తల్లి యిచ్చిన కానుకను వద్దనలేకపోయింది వాసవి. మరో బాక్సునుండి వుంగరం తీసింది. హృదయాకారపు ఉంగరం. అజయ్‌కి అందించి నళినికి పెట్టమంది. ఉంగరం పట్టుకొని డాడి వైపు చూశాడు. ఆయన నవ్వుతూ, బొటనవ్రేలు చూపించారు. నళిని చేయి మృదువుగా పట్టుకొని ఉంగరం తొడిగాడు.

ఈ రోజు శుభదినం. మరువలేని రోజు.

వీడ్కోలు తీసుకొని వెళ్ళుతున్న ఆ అమ్మాయిలను వెనక్కి పిల్చి యింట్లో శాశ్వతంగ వుండిపొండి అని చెప్పాలనిపించింది గౌరికి.

పోతున్నవారివైపే చూస్తూ నిల్చున్న భార్య భుజంపై చేయి వేశాడు శంకర్.

జరిగిన కథ : తమ కాలేజీ చదువు ముగించుకొని బయటపడ్డారు వాసవి, నళినీలు. తరువాత వాసవితో కలసి వాళ్లవూరు వెళ్తుంది నళిని. అక్కడి ఆహ్లాదకరమైన గ్రామీణ వాతావరణానికి పరవశించిపోతుంది. కొన్నాళ్ళకు ఆ వాతావరణం విసుగుపుట్టగా, బావ మోహన్‌తో కలసి వాసవి, నళినీలు లేపాక్షి వెళ్లి అక్కడి సుందరమైన శిల్పములను, వాటి చరిత్రను తెలుసుకొంటారు. అక్కడినుండి హైద్రాబాద్‌లోని తనవాళ్ళ దగ్గరకు వెళ్తుండగా, రైల్వేస్టేషన్‌లో పరిచయమైన కెప్టెన్ అజయ్, తనని ప్రేమిస్తున్నానని చెప్పగా ఆశ్చర్యపోతుంది నళిని. తన తండ్రి మరణించగా, నళిని యిచ్చిన టెలిగ్రామ్‌ను అందుకొని అక్కడకు చేరుతుంది వాసవి. అజయ్ తన తల్లిదండ్రులకు వాసవి, నళినీలను పరిచయం చేస్తాడు.



హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణమే కాదు, ఉత్తరాదికీ, దక్షిణాదికీ సింహద్వారం వంటిది. హైదరాబాదు ఓ చిన్న ఇండియా అని చెప్పవచ్చు. ఇండియాలోనున్న నాగరికతా, సంస్కృతులకు సంగమము. పరిసరాలు, వాతావరణము, ఆహ్లాదకరంగా, శాంతియుతంగా వుంటుంది. ఇండియాలో వున్న పీస్‌ఫుల్ స్టేషన్‌లలో హైదరాబాదు ఒకటి.

సరిహద్దు ప్రాంతాలలో పనిచేసిన తర్వాతకాని, కొన్ని ప్రత్యేకమైన ట్రైనింగు కోసమైతేనేమి ఉత్తరాదివారిని దక్షిణాదికి పోస్టు చేస్తే, స్వప్రాంతాలకి దూరమైపోతున్నాం. ఆ వాతావరణం యెలా వుంటుందో, ఆచార సాంప్రదాయాలు యెలా వుంటాయో, ఆహారపుటలవాట్లు ఏమిటో అనుకొంటూ, ఎన్నో వూహించుకొంటూ వస్తారు. వారి వారి అలవాట్లు, సాంప్రదాయాలలో మార్పులవసరం వుండకపోగా, వాతావరణం అనుకూలం, యిష్టం కలిగిస్తే ఆయా ఋతువులలో సమృద్ధిగా దొరికే పూలు, పల కూరగాయలతో సంతృప్తి చెందితే, కాలక్షేపానికి, మనోల్లాసానికి కావలసినన్ని వినోదాలు, సదృశ్యాలు.

అమరావతి, అలకాపురిలా ఆ జంటనగరాలు ఎంతో హాయినిస్తాయి. శాంతంగా, ఉత్సాహంగా కాలం తెలియకుండానే ఎగిరిపోతుంది. వెళ్లే ప్రతి ఉద్యోగి రిటైర్డ్ లైఫ్ ఇక్కడనే గడపాల అని అనుకుంటారు.

ప్రపంచంలో ఏ మూల వున్నా, మనిషి మనస్సు, మమత ఒక్కటే. కాని సివిలియన్స్‌తో ఆర్మీ జీవితాలు పోలిస్తే కొన్ని కంటికి నదురుగా కనిపిస్తాయి. ..

నళిని, వాసవిలకు అక్కడ వున్న కొన్నిరోజులు ఆర్మీవాళ్ళ జీవితాలు పరిశీలించటం ఒక కాలక్షేపం. సివిలియన్స్ కంటే ఆర్మీ ఆఫీసర్స్ మంచి ప్రేమ గల భర్తలని తేల్చారు. ఆ కుటుంబ సభ్యులు మమతానురాగాలతో బంధింపబడినట్లు దగ్గరగా వుంటారు.

మధ్యాహ్నం ఒకటి, ఒకటిన్నర కాగానే రాజకుమారి శ్రవణేంద్రియులన్నీ స్కూటర్ శబ్దం కొరకు ఎదురుచూస్తూ వుంటాయి.

ఇక అప్పటినుంచి మరునాడు ఏడున్నర వరకు కలిసేవుంటారు. పీస్ టైంలో ఇంత దగ్గరగా, ప్రేమగా ఫామిలీతో, లైఫ్‌ని సంతోషంగా అనుభవిస్తున్నవారిని, యుద్ధం వస్తే అత్యవసర పరిస్థితుల్లో వదిలి వెళ్ళాలంటే ఎలా వుంటుంది ?

ఆ ఊహ ఎంతో భయంకరంగా వుందని పించింది.

చైనా యుద్ధంలో అప్పుడు వదిలి వెళ్ళిన పైలెట్స్ చాలామంది తిరిగి రాలేదు. చనిపోయారు. పైలెట్ జీవితాలు యుద్ధమప్పుడే కాదు. వాళ్ళది

ఎప్పుడూ రిస్క్ లైఫ్. రోజూ ప్రాక్టీసు ఉంటుంది. డ్రైవ్‌కి వెళ్ళాలి. ఏరోజు ఏమవుతుందో తెలియదు. అందుకే కాబోలు జీవితం అనుభవించటానికే అన్నట్లు ఎంజాయ్ చేస్తుంటారు.

చాలామటుకు నాగరికంగా, అందమైన

నళిని

భార్యలు వుంటారు వాళ్ళకి. నైట్ క్లబ్బుకి, డాన్సులకి వెళ్తుంటారు.

ఖరీదైన విదేశీ విస్కీ సేవిస్తూ ఉమర్ ఖయ్యాంలా జీవితాన్ని గడిపేస్తుంటారు. ప్రక్కింటి మిసెస్ మర్జిత్ వెంట్రుకలు కరల్స్ తిరగాలని రోజంతా రింగ్స్ లాంటివి పెట్టుకొంటుంది. సాయంత్రం కాగానే మాక్సి వేసుకొని బయటికి వెళ్తుంది. బ్రిగేడియర్



MCA-TT-50 Tel R

కూతురు, ఆ భర్త ఆమె తాకిడికి తట్టుకోలేక కష్టసుఖాలు వచ్చి రాజకుమారితో, రావుగారికి చెప్పుకుంటాడు. ప్రతిరోజూ తప్పనిసరిగా ఎక్కడికైనా వెళ్ళాలి. సినిమాకి, లేకపోతే సికింద్రాబాద్ క్లబ్‌కి, లేదా ఆర్. యస్. ఐ. క్లబ్‌కి వెళ్లి ఐస్‌క్రీమ్ తింటూ పిక్చర్ చూస్తుంది. మిస్టర్ సుర్‌జిత్ అవన్నీ చూపిస్తాడు. కావలసినవి కొనిస్తాడుకాని రోజూ తిండి బయట తినాలంటేనే కష్టంవేస్తుందని వాపోతాడు. ఒక్కపని ముట్టదు. భార్య చేత్తో చేసిన పుల్కా తినాలని యెంతో యిష్టం అంట. "రావుసాబ్ మీరెంతో అదృష్టవంతులు" అని అంటుంటాడు.

ఆదివారంరోజు ఒక్కనిముషం కాలు ఇంట్లో నిలుపదు. రోజంతా బయటనే. ఆ విలాసాలకి వచ్చే జీతం సరిపోక స్నేహితుల దగ్గరకు వెళ్లి "హలో హలో" అని అడవలసివచ్చేది.

ఒకరోజు సుర్‌జిత్ భార్య చెంపలు వాయించి పుట్టింటికి పంపేశాడు.

ఆరోజు రావుగారు మీసాలు దువ్వుతూ నవ్వారు. రాజకుమారి "పాపం మిసెస్ సుర్‌జిత్" అని సానుభూతి చూపిస్తుంటే నళిని అంది, "మూర్ఖుల వీపుమీద బెత్తం ఆడించటమే ధర్మం. సహనానికి, సానుభూతికి ఓ హద్దు వుంటుంది. కొంతమంది స్త్రీలు తమ మూర్ఖంతో పండంటి కాపురాలు పాడుచేసుకుంటారు. ఒక్కొక్కసారి యెంతో స్వార్థంతో ప్రవర్తిస్తారు. అలాంటప్పుడు కైకేయి రాణి గుర్తుకు వస్తుంది."

"ఆవిడేం చేసింది?" అన్నట్లుగా వాసవీ, రాజకుమారి, రావుగార్లు ఆసక్తిగా చూశారు.

"కైకేయి రాజుకి, ఓ మహాత్ముడి వలన సమస్త ప్రాణికోటుల భాషలు బోధపడే వరం దొరికింది. ఒకరోజు చీమలు చెప్పుకుంటున్న మాటలు విని పెద్దపెట్టున చాలాసేపు నవ్వుకున్నాడు. నవ్వుకి కారణం అడిగింది ఆయన భార్య. 'అది, ఆ రహస్యం చెప్పితే తనకు చావు వస్తుందని చెప్పాడు. ఆమె ససేమిరా అంది. చావండి, బ్రతకండి, మరేమన్నా అవండి. నాకు మాత్రం చెప్పవలసిందే" అని అందట.

"నాకు చావు మూడుతుందో" అని కైకేయరాజు గోల, ఆయన బాధ గ్రహించక భర్త చావు కూడ లెక్కచేయక ఆయన్ని చెప్పమని నిర్బంధించింది. అప్పుడాయనకి కోపం వచ్చింది సుర్‌జిత్‌లా. ఆ రాణిని వెళ్ళగొట్టి కుబేరుడిలా సుఖంగా వున్నాడట" అంటూ పకపకమని నవ్వింది.

రావుగారు అతిహాసితం చేశాడు.

"పిల్లలూ! ఏర్‌ఫోర్స్ స్టేషన్‌కి వస్తారా? రష్యా నుంచి కొత్త విమానాలు వచ్చాయి" అన్నారు. వాసవి, నళిని 'ఓ'మని సంతోషంతో అరిచారు. ఆరోజు మెస్‌లో పార్టీ వుందని రాజకుమారి గుర్తు చేసింది.

ఓ ఫ్రెండు కారులో వారిని హకీమ్‌పేట్ ఏర్‌ఫోర్స్ స్టేషన్‌కి తీసుకెళ్లారు రావుగారు. గేట్లు రావటానికి ముందే పర్మిషన్ తీసుకున్నారు. కారు నంబర్ నోట్ చేసుకుని చెక్‌చేసి ముందుకు పోనిచ్చారు.

విశాలమైన సిమెంటు రోడ్డుమీద కారు మెత్తగా జోరుగా పోతూంది. అక్కడక్కడ షెడ్స్‌లాటి కట్టడాలు, భవంతులున్నాయి. ఆ ప్రదేశమంతా దాదాపు నిర్మానుష్యంగా వుంది. గంభీరంగా నిశ్చల సముద్రాన్ని చూసిన భావన కలిగింది.

హేంగర్స్‌లో వరుసగా క్రొత్త పెండ్లికొడుకుల్లా నిలుచుని వున్నాయి విమానాలు. బయటనుండి చూస్తే లోపల అంతా విశాలంగా, ఎత్తుగా, పొడుగ్గా వున్నట్లు కనుపించదు. వాటికేవో పక్షుల పేర్లున్నాయి. తర్వాత ప్లెయిన్స్ వెళ్లి దిగే స్థలంలోకి వచ్చారు. రోడ్డుమీద కార్లులాగా పార్క్‌చేసి వున్నాయి. అవన్నీ ఒకరు, ఇద్దరు వెళ్లి యుద్ధంలో పాల్గొనే విమానాలు. రావుగారు వాటి గురించి వివరంగా చెప్పుతున్నారు. వింటున్నారేగాని, మనస్సు మాత్రం అక్కడలేదు. యుద్ధ సమయంలో యెంత బిజీగా, యెంత జాగ్రత్తగా, యెంత టెన్షన్లో వుంటారో. యుద్ధ వార్తలు వింటూ ... ఆ మంచులో పరుగెత్తే జవాన్లను వూహించుకున్నారు.

"ఈ కాక్‌పిట్‌లో పైలెట్ కూర్చుంటాడు. పైన కనోపితో కప్పబడి వుంటుంది. ఇది చూశారు (......) వోల్డు మోడల్, బ్రిటిష్ డిజైన్. ఇప్పుడు చాలామట్టుకు మనమే తయారు చేసుకుంటున్నాం. ఇందులో ఫ్యూయల్ కెపాసిటీ 330 గాలన్స్ వుంటుంది. ఒక నలభై నిమిషాలు ఎగరవచ్చు."

"అంతేనా మరి. యుద్ధంలో అప్పుడు ఆకాశంలో యెక్కువసేపు వుండవలసివస్తే..." అని వాసవి అడిగింది.

"మరో 100 గాలన్స్ ఇరుప్రక్కల వుంచుకోవచ్చు. ఎంతైనా 2 గంటల 15 నిమిషాల కంటే ఎక్కువసేపు వుండదు. ఎగిరి వచ్చి మరో విమానం ఎక్కవలసిందే."

"ఫ్యూయల్‌గా ఏం వాడుతారు?"

"కిరోసిన్."

"ఆక్సిజన్ 3 గంటల వరకు వస్తుంది."

"ఎంత వేగంలో వెళ్తారు?"

"సుమారు మూడువందలయాభై మైళ్లు. దిగేటప్పుడు ఎయిర్ బ్రేక్స్ వేసుకొని వేగం మాటయాభై మైళ్లకు తగ్గిస్తారు." అలా చెప్పుతుండగా నిచ్చెనమీద నుంచి లోనికి దిగి పైలెట్ సీటులో కూర్చుంది నళిని.

"ఎలా నడిపేది?" అంది అవి, యివి కదిలిస్తూ.

వాసవి భయంగా, "భద్రం నళినీ! అన్నీ కదిలిస్తున్నావు. ఎగిరిపోతుందేమో" అంది.


రావుగారితో వచ్చిన మరో ఇంజనీర్ పెద్దగా నవ్వాడు. "పైలెట్ వచ్చి పొమ్మన్నా పోదు" అని చెప్పాడు.

జీప్‌లో గేర్స్ మార్చే రాడ్‌లా వుంది. దాన్ని ఎటు తిప్పితే అటు విమానం తిరుగుతుంది నడిపే విధానం టూకీగా చెప్పారు ఆ ఇంజనీర్. అతను చెప్పుతున్నట్టు తిప్పుతూ, "ఛస్, ఇంతేనా! జీపు నడపడంకంటే సులువు. విమానం నడపటం త్వరగా వచ్చేలావుంది" అంది నళిని.

డిగ్రీ క్లాసు పిల్లలు అంత అమాయకంగా మాట్లాడుతుంటే ఆ ఇంజనీర్ తెలుగువాడే ముచ్చటపడ్డాడు.

రెక్కల క్రింద బాంబులు భూమిమైపుకు అమర్చివుంటాయి. యుద్ధ సమయంలో మీటర్ నొక్కితే అవి తెరుచుకొని యెలా పడతాయో చెప్పాడు.

రాకెట్స్ ఎనిమిది ఇరుప్రక్కలా వుంటాయి. ఎదురుగా వస్తున్న శత్రు విమానాన్ని పెరిస్కోప్‌లో ఎలా గురిచూసి వదులుతారో అన్నీ యిష్టంగా,



విడమరిచి మాష్టారిలా చెప్పాడు. అంత ఓపికలేని రావుగారు ఎప్పుడో అక్కడనుంచి వెళ్ళిపోయారు.


ఆయనే పిల్లల్ని వెంటబెట్టుకొని ఆఫీసుకు తీసుకెళ్ళారు. అక్కడ మనుష్యుల ఎలవం కనిపించింది. వివాహితులు, పిల్లలు గలవాళ్ళు ఆఫీసులో పని చేసి దానితో తృప్తిపడుతున్నారు కాని ఉడుకురక్తం వున్న యువకులు, అవివాహితులు యుద్ధాన్ని చవిచూడాలని యాక్షన్ కొరకు ఆతురతపడే మనస్సును అణచివుంచినట్టుగా కనిపించారు.

ఆఫీసర్ కుర్చీలో వున్న రావుగారు, గౌరవనీయ అతిథులకొరకు అక్కడ కాంటీన్ నుంచి వేడి వేడి గారెలు, సామాసాలు తెప్పించారు. కారకారంగా వున్నాయి.

"వాసవీ! రావుగారు యివి తింటూ ఆఫీసు పని చేస్తారన్నమాట." కిసుక్కున నవ్వారు. వారి నవ్వుకు అలవాటుపడిన రావుగారు మీసాలచాటున నవ్వును దాచుకున్నారు. పవిత్ర, పావని అక్కడ వున్నవి లాగుతూ, అల్లరి చేశారు. అందరూ వీరిని పలుకరించారు. అందరితో చుట్టరికం వున్నట్టు పిల్లలు మాట్లాడారు. వారి పిల్లల గురించి విచారించారు. ఆఫీసు రూములకు ప్రక్కనే విమానాలు వున్నాయి. చెడిపోయినవాటిని రిపేర్ చేస్తున్నారు. వర్క్ షెపులో వున్న ఆ షెడ్‌ని చూసి తిరిగి బయటికి వచ్చారు

* * *

సంజ్ఞ ఆగతపతిక నాయికలా పశ్చిమాద్రిని చాటుచేసుకొని సూర్యునికోసం ఎదురుతెన్నులు చూస్తూంది. సంధ్య కామాభిసారికలా అలంకరించుకొని తిమిరమనే తెప్పమీద సూర్యుని కెదురేగింది. సంజ్ఞ నిట్టూర్పులు ప్రకృతిని చల్లబడనీయలేదు.



నళిని

ఆ వేళలో ఇంటి నుంచి బయటికి వచ్చారు వాసవి, నళినీలు. వారి వెంట రావుగారు, రాజకుమారి వున్నారు.

పవిత్ర, పావనీలు బయటదాకా వచ్చి గునుస్తూనే "వాయ్! వాయ్!" అన్నారు.

"ఇటీస్ నాట్ ఫెయిర్ ... మీకు న్యాయం కాదు. పార్టీలన్నీ పెద్దవాళ్ళకేనా? పిల్లల్ని పార్టీకి యెందుకు ఆహ్వానించరు? మాకు పార్టీ యిచ్చి చాలారోజులైంది సి. వో. అంకుల్‌కి (కమాండింగ్ ఆఫీసర్) చెప్పాలి" అని అంటూనే, వారిని యింట్లో వుంచిపోతున్నందుకు నష్టపరిహారంగా రేపు ఏమేమి చేయాలో, యెక్కడికి తీసుకొనిపోవాలో చెప్పి ప్రామిస్ చేయించుకొనికాని వదలలేదు వాళ్ళని

ఆఫీసర్స్ మెస్ అనబడే ఆ భవంతికి వచ్చారు. రాజసం వుట్టిపడుతున్న ఆ భవంతి విశాలమైన ఆవరణం పచ్చికబయళ్ళ మధ్య వుంది. అది ఒకప్పుడు నవాబుగారి ఆర్థిక మంత్రి భవంతి. అందుకే చెరిగిపోని రాచలాంఛనాలు కనిపిస్తున్నాయి అని తలచారు.

వరండాలలో ఒకప్రక్క పేము కుర్చీలో విశ్రాంతిగా కూర్చున్న ఆమె వీళ్ళని చూడగానే "హల్లో రావ్!" అంటూ పలుకరించింది. ఇందిరాగాంధి క్రాప్‌తో బెల్‌బాటమ్, షర్ట్ వేసుకొంది. చామనఛాయ వర్ణం. ఆమె ప్రక్కనే ఓ అందమైన యువకుడు బుద్ధిమంతుడిలా కూర్చుని అంతవరకు ఆమె మిసెస్ బెంజిమన్ చెప్పేది వింటూ మధ్య మధ్య రంగు ద్రవం సిప్ చేస్తున్నాడు. ఆమె చేతిలో కూడ డ్రింకు వుంది. రావుగారు అక్కడే ఆగిపోయి, "మిస్టర్ బెంజిమన్ యెలా వున్నారు? మీరు కట్టుతున్న యిల్లు యెంతవరకు వచ్చింది?" అని కుశలప్రశ్నలు వేశారు.

రాజకుమారి చెప్పింది మెల్లిగా "పదండి. ఆమె పట్టుకుంటే వదలదు" అని వారిని తీసుకొనిపోయింది.

"ఆమె హబ్బీకి బెంగుళూర్‌కి ట్రాన్స్‌ఫర్ అయింది. ఈమె యిక్కడే వుండి ఇల్లు కట్టిస్తూంది. మరో సంవత్సరానికి రిటైర్ అవుతారు. పిల్లల స్కూలు పెట్టుదామని ప్లాను వేస్తూంది" అని చెప్పింది.

ఆవిడకి నలభైఐదు సంవత్సరాలకి పైనే వుంటాయి. కాని పాతిక సంవత్సరాల యువతిలా వుంది. ముక్కుమీద వ్రేలు వేసుకొనేటంతగా ఆశ్చర్యపోయారు అమ్మాయిలు.


వారు వెళ్ళిన రూమ్ లైబ్రరీలా వుంది. పెద్ద బీరువాలల్లో పుస్తకాలు, రాక్‌లలో పుస్తకాలు, బల్లలపై ఇంగ్లీష్ మాగజైన్స్ అన్నీ వున్నాయి. అక్కడక్కడ చిన్న బల్ల చుట్టూ ఆడ మగ గుంపులుగా కలగాపులగంగా కూర్చుని వున్నారు. వడిలో మాగజైన్, చేతిలో బీర్ గ్లాసులు. కాని ఎవ్వరూ చదవడం లేదు. సంభాషిస్తున్నారు. స్త్రీలు అందంగా, ఇంపైన శరీరఛాయలో నాగరికంగా, నాజూకుగా వున్నారు. పురుషులు పొడుగ్గా దీటైన అందంతో ఏనుగుల్లా గంభీరంగాను, సింహాలవలె అప్రతిహారముగాను వున్నారు.

చేతులు లేని బెత్తెడు జాకెట్టు వారికి అతికినట్టు సరిపోయింది. శరీరంమీద నిలువకుండా జారిపోతున్న సిల్కు చీరలో ఎత్తుపల్లాలు ఆకర్షణీయంగా వున్నాయి. ఎబ్బెట్టుగా తోచలేదు. అది వారికి నప్పింది. ప్రక్కనే అందమైన బొమ్మలాటి భార్య వున్నా మరోవాడి భార్యవైపు ఆశగా, ఆసక్తిగా చూస్తున్నారు (మగబుద్ధి పోనిచ్చారుకాదు) కొందరు. లోనెక్ బ్లౌజు నుంచి కనుపించే అందమైన పసిడి ఎత్తులను చూడకుండా వుండలేకపోయింది నళిని. నళిని తత్వం తెలిసిన వాసవి జబ్బపట్టి గిల్లింది.

"వాసవీ! నాగరికులైన ఆ మగవాండ్లలో యెందరు కాకాసురులు వున్నారో?" అంది.

రాజకుమారి బేరర్‌ని పిలిచి "కోకా-కోలా" తెప్పించింది. ఫిలింఫేర్, ఫెమీనా తిరగవేశారు. అక్కడనుంచి లేడీస్ లౌంజ్‌లోకి వెళ్ళారు.

అక్కడ సోఫాల్లోను, కుర్చీలలోను అన్ని సైజులు, అన్ని వయసువాళ్ళు తీరిగ్గా కూర్చుని కబుర్లు వేస్తున్నారు. ఒకరినిమించి మరొకరు పోటీపడినట్లు అలంకరించుకొని లైటు కాంతుల్లో 'జిగేల్' మంటున్నారు. జడలల్లిన వారెవ్వరూ లేరు. అలంకరణలో, నాగరికంలో ఒకరికొకరు పోటీపడుతున్నా, వారి సంభాషణ పక్కా గృహిణిలా సాగిపోతూంది. సివిలియన్స్ లేడీస్ క్లబ్‌లా వుంది. పనివాళ్ళతో పడే కష్టాలు చెప్పుకొంటున్నారు. అక్కడా హెచ్చుతగ్గుల తారతమ్యాలు కనిపించాయి. ఒకరికి లేనిది మరొకరికి హెచ్చుగా ఏముందో? నేను వన్ అప్ అన్నట్టుగా వున్నారు కొందరు. ఒకామె పెద్ద కొప్పుతో సౌమ్యంగా కనిపించింది. ఆమెకు దగ్గరగా కూర్చున్న రాజకుమారి


"స్మార్ట్!"

నళిని



అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా మే 30 న బ్రిటన్‌లో జరిగిన పిల్లల వేడుకలో బ్రిటిష్ రాణి ఎలిజబెత్‌ని శ్రీకృష్ణుని పూలమాలతో అలంకరిస్తున్న హరేకృష్ణ ఉద్యమ బాల భక్తురాలు చిరంజీవి భక్తిమతిదాసి కెనడాలో పుట్టిన ఈ 8 ఏండ్ల బాలిక భగవద్గీతలోని 100 సంస్కృత శ్లోకాలని అనర్గళంగా గానం చేస్తుంది. హిందీ, సంస్కృత, బెంగాలీ భాషల్లోని భజన గీతాలని పాడుతూ అర్చన చేస్తుంది రోజూ హరేకృష్ణ మంత్రజపాన్ని పెక్కుసార్లు చేస్తుంది. లండన్ గురుకులంలో విద్యాభ్యాసం చేస్తోంది భక్తిమతి బ్రిటిష్ రాణిని పూలమాలాలంకృతురాల్ని చెయ్యడం అన్నది ఈ అంతర్జాతీయ బాలల సంవత్సరంలో ఇంగ్లండ్‌లో చెప్పుకోదగిన గొప్ప విశేషంగా అభివర్ణించబడటం జరిగింది.

ఏదో మాట్లాడుతూ, వాసవి, నళినిలను చూపించింది తర్వాత రాజకుమారి చెప్పింది, ఆమె వింగ్ కమాండర్ భార్య అని. అతను పెండ్లి కాకముందు విస్కీలో సోడా కలుపుకోకుండా ఫిష్‌లా తాగేవాడట పెళ్లయిన తర్వాత ఆమెను బాగా ఏడిపించాడు మెస్‌లో కూర్చుని రెండు గంటలవరకు తాగుతూ కార్డ్సు ఆడి ఆడి, సిరిచుక్క పొడిచే వేళకి ఇంటికి చేరుకొనేవాడు. వచ్చే జీతం యింటిదాక వచ్చేది కాదు. ఆమె తన సహనం, ప్రేమతో ఏమి మంత్రం వేసిందోకాని అతని చెడు అలవాట్లన్నీ మాన్పించింది. అతనికి ఇప్పుడు భార్య పట్ల ఎంత ప్రేమ వుందంటే... ... స్పెషల్ కోర్సుకి రష్యా వెళ్లి ఆరు నెలలు ఆమెను చూడకుండా వుండలేక పోయాడు. వెంటనే వుత్తరం వ్రాశాడు. "నీ అంత అందంగా నాకు ఎవ్వరూ కన్పించలేదు. నా కోర్సు సరిగ్గా పూర్తిచేయాలంటే నీవు పాస్‌పోర్టు సంపాదించుకొని రావలసింది" అని ఇప్పుడు ఫ్రెండ్స్ ఎంత బలవంతం చేసినా ఒక్క పెగ్ కూడా ముట్టుకోడు... "ఆమె సీత, సుమతి కంటె గొప్పదని ఒప్పుకోవాలి. స్త్రీని కాని, విస్కీని గాని, మరో మారు కావాలని అతను కోరలేదు" అని నళిని ఆమెను ప్రశంసించింది.

ప్రక్క గది బార్ నుంచి గ్లాసులు, బాటిల్సు అందమైన అమ్మాయి స్వరంలా శబ్దం చేస్తున్నాయి. కొందరు తాగుతూ, హుషారెక్కి ఏవేవో మాట్లాడుతూ నవ్వుతున్నారు. ఒకరినొకరు టీజ్ చేస్తున్నారు. మరొకతను తనకు ప్రమోషన్ రాకపోతే బొంబే నుంచి ఢిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్‌ని కలిసాడట (వాళ్ల నాన్న, ప్రెసిడెంట్ కలిసి చదువుకున్నారట) ఫలానా అని చెప్పి పరిచయం చేసుకొంటే, ఆయన ంబరపడి కూతుకో, కూతుకో అన్నాడట ఛైర్ చూపిస్తూ అది వింటున్న మరొకతను కోస్తున్నాడు అన్నట్లుగా కన్నుగీటాడు

కొంతమంది కార్డ్సు ఆడుతూ, వాళ్ళ హనీమూన్ ముచ్చట్లు చెప్పుకొంటున్నారు

ఒక ఫ్లైయింగ్ ఆఫీసర్ తనతో బిల్లియర్డ్సు ఆడటానికి ఎవ్వరూ లేక బేరర్‌తో ఆడుతున్నాడు

మైక్‌లో నుంచి టేప్ రికార్డర్‌లోని ఇంగ్లీష్ మ్యూజిక్ చక్కని బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌లా మందస్వాయిలో వీనులవిందుగా హృద్యంగా వినవస్తోంది.



'మనవూరి మారుతి'లో ప్రభ, కోతి

సి. వో. వచ్చి డిన్నర్ రెడీగా వుందని అక్కడి లేడీస్‌కి విశాలంగా నవ్వుతూ చెప్పి 'బౌ' చేశాడు.

కమాండింగ్ ఆఫీసర్‌ని చూడగానే ఉత్సాహంగా లేచి, కొందరు అతివినయం చూపిస్తూ ఫ్రీగా, ఆయనతో మాట్లాడుతూ వెళ్లారు.


భర్తలకి మంచి రిపోర్టు కావాలన్నా, ప్రమోషన్ త్వరగా అందుకోవాలన్నా, సి. వో. తో మంచిగా వుండాలి. టాగ్ డాన్స్‌తో ఆయన అడగగానే వాళ్ళు డాన్స్ చేస్తారు. సైంధవుడి లాంటి సి. వో లు వుంటారు అలాటివాళ్ళతో లోలోన తిట్టుకుంటూ డాన్స్ చేస్తారు. కొందరు తిరస్కరిస్తారు. అలాటివారి ఛాయలకే పోదు రాజకుమారి.

అంతకంటే కోపదారి రావుగారు. ఒక్కమాట పడడు. ఎంత సి. వో. అయినా వూరుకోడు తగవు పెట్టుకుంటాడు.


"ఆంధ్రావాళ్ళు కారం యెక్కువ తింటారు కోపం ఎక్కువ" అని "చిల్లీ రావ్" అని పిలుస్తుంటారు రావుగార్ని

నళిని అక్కడ చేరిన వాళ్ళందరిని చూసింది ఆ గుంపులో యెక్కడా 'అజయ్' లేడు. అజయ్ కోసం చేసుకున్న ఈ అలంకరణ అంతా వ్యర్థం అయినట్లు భావించింది. సుతారంగా చేతి ప్రక్కనే వున్న గులాబీని అందుకొని రేకులు రాల్చుతూ విప్రలంబ నాయికలా నిలుచుంది.

క్రీగంటితో నళినిని చూసింది వాసవి నవ్వుతూ, మోచేత్తో పొడిచింది. కిటికీవైపు చూసింది. కిటికీ అవతల అజయ్ నవ్వుతూ చూస్తున్నాడు. ఉషోదయంలా, వికసించిన చెంగల్వలా నళిని ముఖం సంతోషంతో వెలిగిపోయింది. త్వరగా వెళ్ళాలి, బావని చూడాలి అని మనస్సు ఉవ్విళ్ళూరింది. వాసవి మనస్సు ఇంటివైపుకి మళ్ళింది. [ఇంకా వుంది]



కుక్కదెబ్బ



నిష్టల వెంకటరావు

బావిగాడు ఎక్కడ్నుంచో కుక్క పిల్లని లాక్కొచ్చాడు కుక్క పిల్ల కోమలం అన్నట్టు ముద్దొస్తూంది ముండ.

క్రీము కలరు, కోమలం బొచ్చు, పుష్టిగా కాళ్ళు, పొట్టి తోక, ముద్దుగా మూతి, బొద్దుగా వొళ్ళు మొత్తం మీద తగువు లడ్డూ వుండలా వుంది ముండ.

"కూత్ కూత్ కూత్..." అని బావిగాడు హొంకుని పిలిస్తే వాడివేపే గిల్ గిల్ మంటూ పరిగెడతుంది. దాని మెడలో పూస వాడే కట్టేడు కాబోలు. అదీ ఆ గిల్ గిల్.

"అమ్మా బంతిని పెంచుకుందామే" అన్నాడు నాతో. దాన్ని అభిమానంగా దువ్వుతున్నాడు వస్సు జాలిగా చూస్తున్నాడు— నే నెక్కడ వద్దంటానో మోనని. బంతిలా వున్న ఆ బంతి ముందని చూస్తే కాదు అనడానికి నా ప్రాణం ఒప్పింది కాదు. ఏమీ అనకుండా ఊరుకున్నాను. వాడు ఎవానం ఖుల్లా పోలిసేడు వాడు.

"అమ్మా నీన్ని ఎలా పెంచడమే?"

రకాల ఆటలు నేర్పుతున్నాడు. దానితో దాగుడు మూతలు ఆడుతాడు. వాడు ఎక్కడ దాక్కున్నా అది పోల్చుకునే వరకీ దీని వంగలి ఇలాగ కాదని దాని కళ్ళకి రుమాలు గుడ్డ కట్టి వెతుక్కో మన్నాడు. బంతి గంతులన్నా ఒళ్ళు ఖాళీ పేది వాడు ఎక్కడున్నదీ— ఇహ లాభం లేదని, —

"బంతీ నా బరి ఎక్కడుందో తెలుసా?" అన్నాడు బరికి అయితే బంతి రాలేదు. బావిగాడు ఆశ్చర్యపడ్డాడు. బంతి నా ఒడికి ఆర్పొన్నలో ఆరో వంతు వుండదు వాడి బరి దానికేం తెలుస్తుంది?

"ఓ నూరు చూపిస్తే తెలుస్తుందిరా" అన్నాను.

"అమ్మా! దీన్ని బరికి రాస్తావా? కాంతమ్మగారి వేణుగాడు అప్పుడే దీన్ని ఇప్పిస్తున్నాడు" అంటూ దాన్ని దగ్గిరా తీసి బుగ్గలకి రాసుకున్నాడు.

బంతీకి బావిగాడు నేర్పిన ఆట లన్నిటి లోను 'షేక్ హేండ్' దిపొప్పు. 'బంతీ షేక్ హేండ్' అవడం తడవు దాని

మనిషి పిల్లలని పెంపెకం గని కుక్క పిలల పూసు నాకు తెలీదు. "కుక్క పిల్లల పెంపకం" అంటూ ఓ మొగాడే ఓ పుస్తకం రాసి పెళ్ళాం పేరు పెట్టి అచ్చే యించేదని ఆ మధ్య ఊసుపోని కబుర్లలో ఊర్మిళాదేవి అన్నట్టు గుర్తు. మనిషి పిల్లలని ఎలాగూ ఆడవాళ్ళే పెంచుతూ వుంటే; కుక్క పిల్లల్ని మొగాళ్ళు పెంచులే ఏం కొంప మునిగిపోయింది?

"ఆ ముండని పెంచడం ఏమిటూ. అదే పెరుగుతుంది" నేనంటే అది ఎలా పెరుగుతుంది? అన్నట్టు ప్రశ్న మార్కు ఆశ్చర్యం మార్కుగా మారింది వాడి మొహం.

"రెండు పూట్లా ఇంత అన్నం పడేద్దాంలే" అన్నాను. ఆహా, అన్నానికా పిల్లలు పెరుగుతారు అన్నట్టు, తెలుసు కున్నట్టు, అర్థం చేసుకున్నట్టు పెట్టేడు మొహం.

బంటీని నంకలో పెట్టుకుని పెరట్లోకి వెళ్తున్నాడు. దాని మెడలో కట్టిన పురికొస తాడు, కిందకి వేళ్ళాడుతూంది. పెరట్లోకి దిండుకు వెళ్ళేడా అని ఓ నిముషం పోయేక నేనూ వెళ్ళేసరికి, ఇంకేముంది! కుంపి దగ్గర నీళ్ళు పోస్తున్నాడు. అది కుయ్యో మొర్రో అంటున్నా సరే పారిపోకుండా పురి కొస తాడు తన పాదం కింద నొక్కిపెట్టి వుంచేడు.

"చస్తుందిరా, వేళా పాళా లేకుండా మిట్టమధ్యాహ్నం నీళ్ళు పోస్తే నూ" అన్నాన్నేను.

"మరి పొయ్యను లేవే" అంటూ దాన్ని మళ్ళీ ఎత్తుకుని ఇంట్లోకొచ్చి వాళ్ళనాన్న బొచ్చు తువ్వాలుతో బంటీ బొచ్చు తుడుస్తున్నాడు. గుర్రుగుర్రు మంటూవున్నా ఇష్టంగానే తుడిపించుకుంది బంటీ.

"అమ్మా దీనికి ఆకలేస్తూందే."

"ఆకలేస్తే వెయ్యనీ ఇప్పుడు ఎక్కడ నుంచి వస్తుంది అన్నం?" అన్నానేగాని దాని బ్రేక్ ఫాస్ట్ ఎప్పుడు చేసిందో తెలీదు. ఆకలో, ఆ చంటి గుండెని ఇగరగట్టడానికి ప్రాణం ఒప్పింది కాదు.

"మరి ఎలాగే?" మళ్ళీ వాడి నాదే అడిగేడు.

"ఉండు మరి" అంటూ ఉట్టిలో పాల గిన్నె తీసేసరికి వాడి సంబరం చెప్పశం నా తరం కాదు.

"బంటీ నీకు పాలు టాటా" అని దాన్ని రెండు చేతుల్తో పట్టుకుని కిందికి మీదికి వూపుతున్నాడు

ఓ ఇస్పీపాలు గిన్నెమీద పోసేను. బంటీని పాల దగ్గరికి వదిలేడు వాడి. ఆ నాలుగు చుక్కలూ కతికేసి "నువ్వూ నా ఫ్రెండు వేనా" అన్నట్టు నా పక్క చూసి, ఇంకా కావాలి అన్నట్టు గిన్నె పక్క, నా పక్క చూసింది. మాటలు రావు అనుకుంటాం గాని ఎంతెంత ఆలోచనలుంటాయి కుక్కలకి!

మరో ఇన్ని పాలు పోస్తే అవీ కతికింది. మళ్ళీ పోస్తే మూడొంతులు తాగి రెండొం తులు వదిలేసింది. అది తాగితే గిన్నెడు పాలూ పోసేద్దునేమోగాని వదిలేసేసరికి ప్రాణం కష్టుక్కుమంది సరి దీని కడుపు లెక్క ఇదా అని పూరుకున్నాను. అంతేకాని దాన్నిగాని వాడిని కాని ఓ ముక్కా అనలేదు.

ఇలాగ్గా బంటీ మా యింట్లో ఆసీ ఒకటైపోయింది. వాడిగాడు దానికి రక తుంది. రాము రాను అందరికి షేక్ హేండ్ ఇప్పిస్తున్నాడు. అప్ప డప్పుడు అది మునగొత్త 'షేక్' అనేసరికి 'హేండ్' అనే లోపల దాని కాలుతో-వ్వెప్పి వేసే, లెటు వెలిగినంత వేగంగా — ఓ చిన్న దెబ్బ వేస్తూంది.

బంటీ షేక్ హేండ్ ఇచ్చేక తను చెక్కుర నోయిన కాలు వేగం నయము బందని కంట్రాక్టరు రాజాగారి పాంజడు బంటీకి కాంపిమెంటు ఇచ్చేడు ఓరోజు. అప్పట్నుంచి ఎవరికి దెబ్బలు తగిలినా, నాకు చిన్న జ్వరం వచ్చినా, బంటీ షేక్ హేండ్తో నయం అవుతున్నాయి.

బంటీ ఇంకా కుక్కపిల్లే అయినా బాగా పెరిగింది. ఎంత ఎదిగినా దాని షేక్ హేండ్ మామూలే.


వాళ్ళ నాన్న మొన్ననే కొత్త ఆకు జోళ్ళ జత కొనుక్కున్నారు. ఊరంత ఖరీదు పోసి కొన్నా పాదు జోళు కరవడం మానేయు కావు. ఆ చెప్పుల్ని ఓ మూల పారేసేరు. కాని అవి కరచిన చోట చిన్న బొబ్బ లేక్కి చితికినా నొప్పి ఇంకా నుతరాం పిలేదు అన్నారు వాళ్ళనాన్న.

"ఎక్కడ కరిచిందినాన్నా..." అంటూ వాడిగాడు బంటీని నంకలో పెట్టుకుని లొక్కొచ్చి —

"బంటీ నాన్నకి ఇక్కడ షేక్ హేండ్" అనడమే తడవు బంటీ వాళ్ళనాన్న పాదం మీద ఓ దెబ్బ వేసింది. నొప్పిమాట దేవుడెరుగు కాని వాళ్ళనాన్న మరి నవ్వు ఆపుకో లేక —

"బావుందిరా నీ వైద్యం ... హ..హ్హా హ్హా ... చెప్పుకాటుకి కుక్క దెబ్బ-హ... హ్హా. హ్హా" అదేనవ్వు.

మర్నాడు మరి నొప్పే లేదుట! ●



సీరియల్

రాగరేఖలు

మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్

(గత సంచిక తరువాయి)

వెంకట్రావుగార్ని చిరునవ్వుతో చూస్తూ "నమస్కారమండీ" అన్నాడు కృష్ణ.

"బావున్నారా చిత్రా?" పలకరించాడు చిత్రని. ఇన్నేళ్ళల్లోనూ రెండు మూడు సార్లు చిత్రని చూశాడు యాదృచ్ఛికంగా కృష్ణ. కానీ వాళ్ళ నాన్నని మాత్రం ఆ తరువాత ఇదే చూడడం!

"కూర్చోండి" అన్నాడు మర్యాదగా.

అందరూ కూచున్నారు

"ఎంతపని జరిగిందయ్యా-కృష్ణా... విన్నప్పటి నించీ బాధపడుతూనే వున్నాం." మళ్ళీ అన్నాడాయన.

చిత్రకి మాట పెగలడమే లేదు.

"ఎట్లా జరిగింది ఘోరం" అడిగాడాయన

వివరించి చెప్పాడు కృష్ణ.

"మంచివాళ్ళకే బాబూ కష్టాలొస్తాయి" సానుభూతిగా అన్నాడాయన.

చిత్ర అంతా విని వెక్కివెక్కి ఏడ్చింది.

చిత్ర ముఖాన బొట్టు లేకపోవడం గమనించాడు కృష్ణ. బాధనిపించింది. అశుభంగా తోచింది.

అయినా...

"చిత్ర—భర్తగారూ పిల్లలూ కులాసాయేనా?" అడిగాడు.


"ఆ అదృష్టం లేదు బాబూ... దాని బతుకు బండలయి పోయింది..." అంటూ చిత్ర వైవాహిక జీవితం గురించి చెప్పాడాయన.

చిత్ర కథ విన్నాక చాలా బాధ పడ్డాడు కృష్ణ. "ఎంతపని జరిగింది?" అన్నాడు.

"వీలాంటి మంచి వాళ్ళని బాధ పెట్టినందుకు మాకీ శిక్ష విధించాడు భగవంతుడు!"

"అట్లా అనకండి. ఇందులో బాధలూ—శిక్షలూ ఏమీలేవు" అన్నాడు కృష్ణ.

"కాదు బాబూ జీవితం పిల్లలున్నావుంటే వాళ్ళని చూస్తూ వున్నా బతికేది. ఇప్పుడే



ఆశా లేదు, దాని జీవితంలో. నేను దాటి పోయిన తరువాత దాని గతేమిటో ?...అన్నిటికీ ఆ భగవంతుడే దిక్కు !"

కాసేపు ఏ విషయాలో మాట్లాడుకున్నారు. ఆ తరువాత శిల్ప కాఫీ, పకోడీలు తెచ్చింది.

"పాప కదూ ? ఎంత పెద్దదయింది ? బంగారు బొమ్మలాగా వుంది కదూ ? మా చిత్ర మూర్ఖురాలయి కాలదన్నుకుందిగానీ, లేకపోతే ఈ సంసారం, ఈ పాప అన్నీ దాని వయ్యేవి గదా ?"

ఎవరూ ఏమీ మాట్లాడలేదు.

"అయినా జరిగిన దాన్ని గురించి విచారించుకుని ఏం లాభం ?" తనలో తనే అనుకున్నాడాయన.

ఆయనని ఆ ధోరణి నుంచీ మార్చాలని— "అవునూ...అరుణ్... నీ కెట్లా తెలుసు వీళ్ళు ?" అడిగాడు కృష్ణ.

"వీళ్ళు నాకు మొన్న రైల్లో పరిచయమయ్యారు." అంటూ ఆ రోజు రైల్లో వాళ్ళమధ్య జరిగిన సంభాషణంతా చెప్పాడు అరుణ్.

"మంచి అబ్బాయిని ఎంచుకున్నావయ్యా కృష్ణా, అమ్మాయికి తగిన వరుడు. అదృష్టవంతుడివి. సౌమ్యుడు, బుద్ధిమంతుడు, ముఖ్యంగా పెద్దలంటే గౌరవం ?"

అరుణ్‌ని మెచ్చుకున్నాడు వెంకట్రావు గారు. కృష్ణ మనసులో మెల్లగా బాధ మెలి ! చిత్ర ముఖం ముడుచుకుంది.

అరుణ్ పేలవంగా నవ్వాడు.

శిల్ప తల వంచుకుంది.

వాళ్ళ ముగ్గుర్నీ అట్లా చూసి మరింత ఆశ్చర్యపోయింది చిత్ర !

వెంకట్రావుగారు వాళ్ళవంక ఆశ్చర్యంగా చూస్తూ "ఇంతకీ ముహూర్తం ఎప్పుడు నిశ్చయించారు ?" అడిగారు.

శిల్ప ఏదో పని వున్నట్టు లోపలికి నడిచింది. అరుణ్ ఏదో గుర్తుకి వచ్చినట్టు బయటికి వెళ్ళాడు.

ఆ ముక్క అడుగగానే కృష్ణ అసలు విషయం చెప్పేస్తాడేమోనని ఇద్దరికీ భయం ! అందుకే అట్లా తప్పుకున్నారు. వాళ్ళు వెళ్ళాక మౌనంగా వుండిపోయాడు కృష్ణ.

"పెళ్ళికి మేము తప్పకుండా వస్తాం... ఈ ఊళ్ళోనేగా ? ఇంతకీ ఇంట్లోనే చేస్తారా, లేకపోతే ఏదైనా కళ్యాణ మంటపం లోనా ?" అడిగాడాయన కుతూహలంగా మళ్ళీ.

"పెళ్ళికింకా టైముంది" నెమ్మదిగా అన్నాడు కృష్ణ.

"ఏం ఇదిగా ఆలస్యం ఎందుకు? పెళ్ళికొడుకూ పెళ్ళికూతురూ రెడీగా వున్నారు. ఈ నెలలోనే మంచి ముహూర్తాలు కూడా వున్నాయి."

"చిన్న చిక్కు వచ్చింది..." చెప్పాలా వద్దా అని సంశయించాడు కృష్ణ.

"ఏమిటది ?" చిత్ర కూడా అడిగింది అప్రయత్నంగా.

"మాతో చెప్పడానికి సందేహిస్తావెందుకయ్యా? మేము నీకు కొత్తవాళ్ళమా ? మన మధ్య వుండే పరిచయం ఈనాటిది కాదు. చెప్పు. వీలుంటే మేమేదయినా చెయ్యగలిగితే చేస్తాం. వెయ్యి అబద్ధాలు ఆడి అయినా ఒక కళ్యాణం జరిపించాలన్నారు పెద్దలు" అన్నాడు వెంకట్రావుగారు.

శిల్ప, అరుణ్ లేచి వెళ్ళినప్పుడే చిత్రకి అనుమానం వచ్చింది.

అది గమనించాడు కృష్ణ. ఇంక సంభాషణ ఇంత దాకా వచ్చాక, ఇంక దాచి లాభం లేదనుకున్నాడు.

"శిల్ప పెళ్ళి వద్దంటోంది. నా కోసం తను అవివాహితగా వుండి పోతుందిట—" అంటూ జరిగింది చెప్పాడు అంతా

జరిగినకథ: 14 శిల్పకి బెంగుళూరు లోని కెనరా బ్యాంక్‌లో ఉద్యోగం రాగా, కృష్ణ అక్కడ చేర్పించటానికి వెళ్తుంటే రైలు కోసం పరుగెడుతున్న చిత్రను చూచి అతని మనస్సు గతంలోకి పరుగెడుతుంది. తల్లి ప్రసవ వేదనతో మరణించగా, తన తండ్రి అయిన వెంకట్రావ్‌ను చిత్ర ద్వేషించటం కృష్ణకు చిత్రంగా తోస్తుంది. అవివాహితుడైన తనతో శిల్ప ఉంటున్న కారణంగా ఆమెకు వివాహం జరుగదేమోనని బాధపడ్తాడు కృష్ణ. అరుణ్‌తో అర్చనకి పెళ్ళి నిశ్చయమయిందని శిల్పకి చెప్తుంది వైదేహి. అర్చనని పెళ్ళి చేసుకోవటం అరుణ్‌కి గాని, అరుణ్‌ని పెళ్ళి చేసుకోవటం అర్చనకి గాని ఇష్టముండదు. అరుణ్ శిల్ప ఒకరి నొకరు ప్రేమించుకుంటారు. చిత్రని పెళ్ళి చేసుకుంటానని ఆమె తండ్రి వెంకట్రావ్‌కి కృష్ణ చెప్పగా, ముహూర్తం పెట్టిస్తాడు. శిల్ప పూర్వ వృత్తాంతం గురించి అరుణ్‌తో చెప్తూ వుంటాడు కృష్ణ. తను ప్రయాణించే రైలులో దొరికిన పాపను తీసుకొని తన ఇంటికి చేరుకుంటాడు కృష్ణ. ఆ పాప మూలముగా కృష్ణ, చిత్రల మధ్య మనస్పర్థలు చెలరేగుతాయి. కొన్నాళ్ళకు చిత్ర మరొకరిని పెళ్ళి చేసుకొంటుంది. శిల్ప పెళ్ళి అరుణ్‌తో నిశ్చయమవుతుంది. ఆ పెళ్ళి పనుల తొందరలో కృష్ణకి 'యాక్సిడెంట్' జరుగుతుంది. ఆ యాక్సిడెంట్‌లో కృష్ణకి ఒక కాలూ, చెయ్యీ పోగా, శిల్ప పెళ్ళి వాయిదా పడుతుంది. అర్చన పెళ్ళి అనిరుధ్‌తో జరిగిపోతుంది. కృష్ణ ఇచ్చిన టెలిగ్రామ్‌ను అందుకొని రైలులో వస్తుండగా, చిత్ర, ఆమె తండ్రి వెంకట్రావ్‌తో పరిచయమవుతుంది అరుణ్‌కు. శిల్ప పెళ్ళి విషయంలో కృష్ణ, అరుణ్, శిల్పల మధ్య వాగ్వాదాలు జరుగుతుండగా చిత్ర, వెంకట్రావ్‌గారు అక్కడకు వస్తారు.

సంబంధం ఎట్లా కుదిరిందో కూడా చెప్పాడు. చెప్పాక, "ఎన్ని విధాల నచ్చ చెప్పినా వినడం లేదు. ఏం చెయ్యాలో తెలీడంలేదు. అరుణ్ చాలా బాధ పడుతున్నాడు. పాపం అరుణ్‌ని చూస్తే జాలేస్తోంది కూడా!" అన్నాడు.

వింటూ మౌనంగా వుండిపోయారు చిత్ర, రావుగారూ కూడా!

చాలా సేపయ్యాక నోరు విప్పింది చిత్ర. "దీనికి ఏదో ఒకటి చేద్దాం... శిల్ప అవివాహితగా వుండకూడదు" అంది

"అవును. మనం ముగ్గురం కలిపి ఆలోచించి ఎట్లాగయినా ఈ పెళ్ళి జరిగేట్టు చెయ్యాలి" అన్నాడు రావుగారు కూడా!

వాళ్ళకి అంతా చెప్పెయ్యడం వల్ల మనసు తేలికైంది కృష్ణకి!

29

వారం రోజులు గడిచాయి. ఏదీ తేలలేదు. కృష్ణ ఎంతో నచ్చచెప్పి, ఒక్క వారం రోజులన్నా వుండమని బలవంతం చేశాడు. అరుణ్ ఎదురు చెప్పలేక వుండిపోయాడు. మళ్ళీ చిత్ర గానీ, రావుగారు గానీ రాలేదు. తను తెలివి తక్కువగా అంతా వాళ్ళతో చెప్పాడేమో? నిజానికి వాళ్ళు మాత్రం ఏంచెయ్యగలరు? ఇన్నాళ్ళూ తన దగ్గిర పెరిగిన పిల్ల తన మాట వినలేదే? పిల్ల చెప్తే వింటుందా? అరుణ్ మళ్ళీ వెళ్ళిపోతానంటాడేమో...? వెళ్ళిపోతే, ఇంకేమైనా వుందా? ఈ పెళ్ళి జరుగుతుందా? శిల్ప కిష్టంలేకుండా బలవంతపు పెళ్ళికి అరుణ్ సుముఖంగా లేడు ఇంక తన కర్తవ్యమేమిటి? ఏదయితే అదవుతుంది అని ఊరుకోవడమా? అవును అంతే చెయ్యాలి. భగవంతుడి మీదే భారం వెయ్యాలి అనుకున్నాడు.

శిల్ప అరుణ్ ఈ వారం రోజుల్నూ, తమ ముభావాలు మాని బాగానే మాట్లాడుకుంటున్నారు. కానీ పెళ్ళి విషయం ఎత్తితే మాత్రం శిల్ప మౌనంగా వుండి పోతోంది. లేకపోతే లేని పని కల్పించుకుని అక్కణ్ణించి వెళ్ళి పోతోంది. అరుణ్ ఇది మాత్రం భరించలేక పోతున్నాడు, బాధపడుతున్నాడు.

ఆ రోజు సాయంత్రం కాఫీలయ్యాయి. కృష్ణ, అరుణ్, శిల్పలు, మాట్లాడుకుంటున్నారు. మాటల్లో వాకిలి తలుపు చప్పుడు వినిపించ లేదు వాళ్ళకి.

చిత్ర ముందూ, వెనక వెంకట్రావు గారూ వచ్చారు.

అరుణ్, శిల్ప లేచి "రండి ఆంటీ, కూర్చోండి" అంటూ ఆహ్వానించారు.

కృష్ణ కూడా "రండి రండి" అన్నాడు.

ఒక పది నిముషాలు మౌనంగా గడిచాయి. ఎవరి ఆలోచనల్లో వారున్నారు. చిత్ర లేచి శిల్ప దగ్గిరికి నడిచింది తల వంచుకుని కూచుంది శిల్ప! గడ్డం పట్టి మొహాన్ని పైకెత్తింది!

"చూడు పాపా... ప్రేమించిన వాడికి దూరమైతే పడే బాధ నీకు అర్థం కాదు. చెబితే తెలీదు ఆ బాధ ఏమిటో నాకు తెలుసు..." అంది చిత్ర.

శిల్ప లేచింది. "ఆంటీ" అంది ఆమె భుజానికి తల ఆనిస్తూ. ఆమెనలాగే పొదివి పట్టుకుని లోపలికి తీసుకొచ్చింది చిత్ర!

"చూడమ్మా తల్లి లేని పిల్లవి నువ్వు. పిల్లలు లేని తల్లిని నేను! ఈ క్షణంనుంచీ నువ్వు నా బిడ్డవమ్మా! మనస్ఫూర్తిగా నిన్ను నా కూతురిగ స్వీకరిస్తున్నాను. అమ్మ మాట కూతురు వినాలి కదూ?..."

"అమ్మా...అమ్మ..." ఆ మాట తన నోట పలికి ఎన్నాళ్ళయిందో! 'అమ్మ' అంటే ఏమిటో కూడా తెలియకుండా పోయింది కృష్ణ తనకి తండ్రిలేని లోటును తీర్చాడు. కానీ తల్లి లేని లోటు మాత్రం లోటుగానే వుండిపోయింది.


"అమ్మ" ఎంత మధురంగా వుంది ఆ మాట! ఏవేవో జ్ఞాపకాలు తరుముకొచ్చాయి "ఎన్నో ఏళ్ళ క్రిందట, రైల్వే స్టేషను, కలకలం... మా... మా..." ఏడవడం లీలగా గుర్తుకొచ్చింది. కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. కన్నతల్లి రూపం కూడా లీలగ అయినా గుర్తు లేదు తనకి! చిత్ర భుజం మీద వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది శిల్ప.

ఇన్నాళ్ళనించీ మనసంతా అల్లకల్లోలంగా వుంది. అరుణ్‌ని మరచిపోలేదు అరుణ్ బాధపడుతుంటే చూడలేదు. అట్లాగని బాబాయిని వదలి తన స్వార్థం తను చూసుకోలేదు.

అరుణ్ కోపంగా వుంటే రోషంగా వెళ్ళిపోతానంటుంటే తన మనసు ఊరుకోలేక పోతోంది. ఈ మనస్సంక్షోభాన్ని తట్టుకోలేకుండా వుందామె. ఆ బాధంతా ఇప్పుడు కన్నీళ్ళరూపంలో ప్రవహించింది. బరువు కాస్త తగ్గినట్లుగా వుంది.

"నీ బాధ నా కర్థమయిందమ్మా.

మీరు కేవలం ఓ బల్బ్ కొనాలనుకుంటే, ధారాళంగా దేనినైనా కొనండి
కాని ఉత్తమమైన నాణ్యతను మాత్రం కొనాలనుకుంటే,
హెచ్ఎమ్‌టిని కొనండి



మంచి నాణ్యతగల బల్బులకై మీరు చూస్తున్నారా!
అవి చాలా ఉన్నాయి—కాని మీరు అంతకన్నా ఉత్తమమైన నాణ్యత కావాలనుకుంటే, మీకు ఒకటే మార్గం—హెచ్ఎమ్‌టి

హెచ్ఎమ్‌టి బల్బ్ వేరేగా వాటికన్నా ఎందుకు విశిష్టమైనది!

ఇతర ఉత్పాదకులకన్నా హెచ్ఎమ్‌టి కొన్ని అత్యుత్తమైన లాభాలను కలిగివుంది. హెచ్ఎమ్‌టి మాత్రమే తమంతట తామే, బల్బు యొక్క అన్ని భాగాలను తయారు చేసే ఏకైక సంస్థ. అందువల్ల ప్రతి దశలోనూ నాణ్యతను అదుపులో ఉంచేందుకు హెచ్ఎమ్‌టికి వీలౌతుందన్న మాట


అంతా, హెచ్ఎమ్‌టి వారు బల్బులు తయారుచేయడం ప్రారంభించకముందే వారు బల్బులను తయారుచేసే యంత్రాలను ఉత్పాదనచేస్తూ వస్తున్నారు. అందువలన కేవలం సాధారణ బల్బులు కాక విశిష్టమైన ఉత్తమమైన బల్బులు తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానపు అధిక్యత హెచ్ఎమ్‌టి కలిగివుంది.

అంతేకాదు, హెచ్ఎమ్‌టి వారు టంగ్‌స్రామ్ వారి—అంటే ప్రపంచంలో ల్యాంపులు తయారుచేయడంలో అత్యంత అనుభవం కలిగిన ఒకానొక విశిష్ట సంస్థ—అనుభవం, విజ్ఞానం కలిగివున్నారు. అది హెచ్ఎమ్‌టి బల్బులకు అంతర్జాతీయ నాణ్యతనిస్తుంది.

అంతా హెచ్ఎమ్‌టి వారికి వారి గడియారాలు యంత్ర పరికరాలు మరియు ట్రాక్టర్లు తయారుచేయడంలో 25 ఏళ్ళగా సంపాదించిన ఖ్యాతి వుంది. మరి ఆ ఖ్యాతినంతా వారు, ఓ గాజు ముక్క పై కేవలంగా ఒడ్డుతున్నారంటే ఏదో వుందన్న మాటే మరి

ఆ వుంది మరి మరింత ప్రకాశవంతమైన కాంతి. ఎక్కువ కాలపు మన్నిక. ఇంకా ఉత్తమమైన నాణ్యత.

hmt



హెచ్ఎమ్‌టి బల్బులు - మీ జీవితంలో వెలుగులు

Rediffusion/H/749 TL

రాగ రేఖలు

బాబాయిని వదల్లేవు అరణ్ కూడా కావాలి కదూ? రెండూ సాధ్యం కావే మోనని నీ బాధ కదూ?''

''అవును అంటే. నేను ఎక్కడ ఉన్నా బాబాయిని ఎవరు చూసుకుంటారు? నాకో వ్యక్తిత్వం కల్పించి, నన్నింతదాన్ని చేశారు, బాబాయి. నేను ఏ స్థితిలో వుండేదాన్నో, నా వల్ల బాబాయి ఎన్ని సుఖాలను త్యాగం చేశారో, మీకు తెలియంది కాదు. అన్నీ తెలిసిన మీరు చెప్పండి. ఈ పరిస్థితిలో నేనేం చెయ్యాలో, నా బాధ్యత ఏమిటో?''

చిత్ర శిల్పని కన్నార్పకుండా చూస్తూ వుండిపోయింది కాసేపు. కన్న కూతురికైనా ఇంత అభిమానం వుంటుందా? ఎంత చేసినా, ఏం చేసినా అది డ్యూటీగానే వుంటుంది. 'మన్ను కన్నందుకు పెళ్ళవుతుంది!' కాని ఈ కృతజ్ఞత, విశ్వాసం వుంటాయా? తల్లిదండ్రుల సుఖాలన్నిటినీ గాలికి వదిలి, అవ్ మేరేజి అంటూ వాళ్ళకి ఎదురు తిరిగి, ఇంట్లోంచి వెళ్ళిపోయిన వాళ్ళెందరు లేరు? తన స్వార్థం కోసం నవమాసాలు మోసి, కని, పెంచి, పెద్ద చేసిన తల్లిని దూరం చేసుకున్న పిల్లలు ఎందరు లేరు? పుట్టిన దగ్గిర్నించీ వాళ్ళ సుఖాల కోసం — పొద్దస్తమానూ పడి పడి రోగాలూ, రొప్పులూ వస్తే కళ్ళల్లో వత్తులేసుకుని కాపాడి, ఆట కెళ్ళిన పిల్లలు ఒక్క క్షణం ఆలస్యంగా ఇంటికొస్తే ఎంతో గాభరా పడిపోయి, అలసటకుండానే అన్నం పెట్టి, ఇష్టాలేవో కనుక్కుని తీరుస్తూ పెంచి పెద్ద చేస్తే ఆస్తి తెగనమ్మి చదువులు చెప్పిస్తే చివరి రోజుల్లో కొడుకులు స్వంతం వాళ్ళ స్వార్థం చూసుకుంటూ తల్లిదండ్రులకు పట్టెడన్నం పెట్టడానికి కూడా ఏడిచే స్థితికి వస్తారు.

అట్లాంటి ఈ రోజుల్లో ఈ శిల్ప ఇట్లా ఆలోచిస్తోందంటే ఆశ్చర్యంగా ఆనందంగా అద్భుతంగా అనిపిస్తోంది.

చివరి దాకా ఎందుకు? తన మటుకు తను స్వార్థంతో కన్నతల్లికి దూరంగా పారిపోయి ఆమె చివరి రోజుల్లో ఆమెని బాధకి గురి చెయ్యలేదూ?

''అయితే, అంటే మీరేం చెప్తారు?'' శిల్ప మాటలతో ఆలోచనలకి స్వస్తి చెప్పింది చిత్ర.

వయసులో లేదు

వయసులో వున్నంతగా వివాహజీవితంగాను వుత్సాహంగానూ ఉల్లాసంగానూ వుంటారనుకోవడం సరియైనది కాదని బాన్‌లోని మానసిక శాస్త్రవేత్త నిరూపించారు. వయస్సు మళ్ళినప్పటికి మరింత వుల్లాసంగా వుండే అవకాశం వున్నదని ఆయన అన్నారు. మనోవ్యాధికి మందు లేదని అందరికీ తెలుసు. అలాగే మానసికంగా నిర్మలంగా వుండే వారికి ఎటువంటి ఒడుదుడుకులు వచ్చినా వారి మనసు నిర్మలంగా వుంటుంది కాబట్టి వారి ఆరోగ్యానికి ఏదీ భంగం కలుగదు. దిగులు చెందటం మూలాన, విశ్రాంతి లేనందువల్లా నానాటికీ క్షీణించటం అవడమే జరుగుతుంది. నిత్యం మానసికంగా ఉల్లాసంగా వుంటే వయస్సుతో సంబంధం లేకుండా సంపూర్ణ ఆరోగ్య వంతుడుగా వుండవచ్చును.

''ఏం లేదమ్మా. మీ బాబాయిని చూసుకునే వాళ్ళెవరూ లేరనే కదా నువ్వు పెళ్ళి వద్దంటున్నావు? ఇంత బాధ పడుతున్నావు? అందుకని దీనికి నేనో ఉపాయం ఆలోచించాను. మందిది చెప్పి మీ బాబాయిని చూసుకునే వాళ్ళుంటే, ఇంక నీకు పెళ్ళి చేసుకోడానికి ఏ అభ్యంతరమూ లేదు కదూ? అవునా?''

''అంటే''? శిల్ప కళ్ళు రెపరెపలాడాయి.

''చెప్పు మరి. అవునా కాదా?''

శిల్ప జవాబు చెప్పలేదు. తలవంచుకుంది.

''పిచ్చిదానా. ఇప్పుడు మీ బాబాయికి వచ్చేలోటు ఏదీ లేదు. మీ బాబాయిని చూసుకునే వాళ్ళు వచ్చేశారు.''

చటుక్కున తలెత్తింది శిల్ప. మరు క్షణంలోనే ఆమె కళ్ళు తళుక్కుమన్నాయి.

''అంటే...'' అంటూ చిత్రని గట్టిగా కౌగలించుకుంది!

ఆప్యాయంగా శిల్ప తల నిమిరింది చిత్ర.

* * *

కాఫీకప్పులతో లోపలికి అడుగు పెట్టారు చిత్ర, శిల్ప.

వెంకట్రావుగారు ఆ విషయమే చెప్తూ

మనసులో వుంది

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలోను, పశ్చిమ జర్మనీలోను ఈ మధ్య ముసలితనం రాకుండా నివారించడానికి కొన్ని ప్రయోగాలను చేస్తున్నా ఇది చాలా ప్రమాదభరిత మవుతుంది- ముసలితనం ఆలస్యంగా రావడానికి మనిషి ఆయుర్దాయాన్ని నూట ముప్పై సంవత్సరాలకు పెంచడానికి వీరు ప్రయత్నిస్తున్నా ముందు ముసలితనం ఎందుకు వస్తున్నదం? వారి వారి మానసిక దృక్పథంలో వుండే వ్యత్యాసాలే అన్నారు. ఈ శాస్త్రవేత్త ఎవరయితే మానసికంగా చ· కీగా వుంటారో వారి ఆరోగ్యం క్షీణిస్తూ వస్తుంది- ఇక తమ ఆరోగ్యం మెరుగుపడదు అనుకుంటే ఆరోగ్యం ఎప్పటికీ మెరుగు పడనే పడదు.

న్నారు. "చిత్ర తనంతట తనే ఈ నిర్ణయానికి వచ్చింది. ఇంక నాకు నిశ్చింత."

కృష్ణ ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

అరుణ్ కళ్ళు సంతోషంగా వున్నాయి.

"చిత్రా... తొందర పడుతున్నావేమో" అన్నాడు కృష్ణ.

"లేదండీ ఈ వారం రోజుల్నించి నిద్ర కూడా మానేసి నిదానంగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను. నేనే విధంగానయినా మీకు మనశ్శాంతి చేకూర్చగలిగితే చాలని పించింది నాకు. శిల్ప పెళ్ళి విషయంలో మీరు పడే బాధ నా కర్థమయింది. ఏదో విధంగా శిల్పకి పెళ్ళయితే మీకు మనశ్శాంతి వస్తుంది. అది నాకు తెలుసు" అంది చిత్ర.

"ఈ శుభవార్త ఇంత తొందరగా మీ చెవిన వేద్దామా అని నా ఆత్రుత!" వెంకట్రావుగారన్నారు.

కృష్ణ శిల్ప మొహంలోకి చూశాడు.

ఇన్నాళ్ళూ గూడు కట్టుకున్న విషాద గాంభీర్యాలు లేవు ఆ మొహంలో.

లేతగా, నిర్మలంగా, ప్రఫుల్ల పద్మంలాగా వుంది శిల్ప మొహం.

చిరునవ్వుతో మెరుస్తోంది.

నిశ్చింతగా నిట్టూర్చాడు కృష్ణ.

శిల్ప వైపు తనూ చూశాడు అరుణ్- ఒక్క క్షణం ఆ కళ్ళు అతడి కళ్లతో కలిశాయి. అందులో క్షమాపణ అడుగుతున్న భావం ద్యోతకమైంది అరుణ్‌కి. అంతే అతడిలో తిరిగి ఉత్సాహం నెలకొంది.

"ఊఁ ఇంకా ఆలస్యం ఎందుకు? ఆలస్యం అమృతం విషం అన్నారు. పురోహితుడ్ని సంప్రదించి ముహూర్తం పెట్టుకుందాం. ఏమంటావు కృష్ణా..." అన్నాడు వెంకట్రావుగారు.

"నాదో చిన్న కోరిక..." అరుణ్ అన్నాడు.

అందరూ అతడికేసి చూశారు

"ముహూర్తాలు వద్దు. పురోహితుడూ వద్దు. అవి మనకి అచ్చిరాలేదు అందుకని ఒక మంచిరోజు చూసుకుని, మనందరం రిజిస్ట్రార్ ఆఫీసుకి వెళ్ళి, అక్కడ క్లుప్తంగా పెళ్ళి తంతు ముగించుకుని, గుడికి వెళ్ళి తిరిగి వద్దాం. ఏమంటారు?"

"వెరీగుడ్. బావుంది" అన్నాడు కృష్ణ.

"భేష్! మంచి అయిడియా!" అన్నాడు వెంకట్రావుగారు.

చిత్ర మాట్లాడలేదు

అందరూ శిల్పవైపు చూశారు.

సిగ్గుగా - అందంగా - మనోహరంగా నవ్వుతూ అరుణ్ వైపు చూసి తల దించుకుంది శిల్ప సుందరి!


(అయిపోయింది)



అంకితం

నన్ను తల్లిదండ్రుల లాగా ఆదరిస్తున్న మా అత్త మామలు శ్రీమతి మాధవపెద్ది అన్నపూర్ణమ్మ- శ్రీ మాధవపెద్ది నాగేశ్వరరావు గారలకు నమస్కృతులతో....

— పుణ్యశీల.



హైదరాబాదు నోటుబుక్


దేశోద్ధారక స్మారకోపన్యాసం:

దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారి నూట పదకొండవ జయంతి జూలై 31వ తేదీన గాంధీ జ్ఞానమందిర్‌లో వైభవోపేతంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగే స్మారకోపన్యాసం ఈసారి డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం చేశారు. విషయం తెలుగు సాహిత్య విమర్శ — వెలుగునీడలు. సభకు రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి శ్రీ చల్లా కొండయ్య అధ్యక్షత వహించారు. ప్రారంభంలో ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ స్వాగతం చెబుతూ, స్మారక ప్రసంగం ఏర్పాటు చేయడంలోని ఉద్దేశం వివరించారు. ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షోపన్యాసంలో ఆంధ్రపత్రిక తెలుగుజాతికి, దేశానికి చేసిన, చేస్తున్న సేవను ప్రశంసిస్తూ శ్రీ నాగేశ్వరరావు సరసనే ఆయన దౌహిత్రులు శ్రీ రాధాకృష్ణ పత్రికను, సంస్థను నిర్వహిస్తున్నందుకు సంతోషం ప్రకటించారు. డాక్టర్ జి. వి. సుబ్రహ్మణ్యం తెలుగుసాహిత్యం ఆవిర్భావ వికాసాలను గురించి వివేచనాత్మకంగాను, విశ్లేషణాపూర్వకంగానూ అనర్గళంగాను ప్రసంగించారు. విమర్శ రెండు విధాలు— తీర్పుచెప్పేది, తీర్పుచెప్పేది. సంస్కృత లాక్షణికులు చెప్పింది తీర్పు పద్ధతి. వీరేశలింగం కాలం వరకు తెలుగు లక్షణ గ్రంథాలు సంస్కృత లాక్షణికులనే అనుసరించారు. పాశ్చాత్య పరిపాలన వల్ల కలిగిన పాశ్చాత్య సాహిత్య సంప్రదాయ సంబంధంతో తెలుగువారి విమర్శ దృక్పథంలోను మార్పు వచ్చింది. సాహిత్యానికి దర్శనం నిర్దేశించే వాడే మంచి విమర్శకుడు— అన్న దృష్టితో శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు, వీరేశలింగం ప్రభృతులు వారు సాహిత్య విమర్శకు పునాదులు వేసిన వారు. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డి పాశ్చాత్య సాహిత్య లక్షణాల పరవడితో విమర్శ చేసిన విజ్ఞుడైన విమర్శకుడు. ఆయనది ఇంగ్లీషు విజం. ఇది తెలుగు సాహిత్య విమర్శ చరిత్రలో మొదటిఘట్టం. రెండవ ఘట్టం శ్రీ విశ్వనాథ సత్యనారాయణతో ప్రారంభమయింది. ఆయనది జాతీయ దృక్పథం. మూడవ ఘట్టం శ్రీ ముటుకూరి కృష్ణారావుతో ఆరంభమయింది. ఆయనది తాత్త్విక దృక్పథం. శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మతో నాల్గవ ఘట్టం ఆరంభమయింది. ఆయనది ఔచిత్య దృక్పథం. ఈ విధంగా తెలుగు సాహిత్య విమర్శలో నాలుగు ప్రస్థానాలు ఏర్పడ్డాయి. విమర్శ బుద్ధికీ, హృదయానికీ సంబంధించింది. అది వివేచన వల్ల శాస్త్రమని, అనుభూతి వల్ల కళ. యువ హృదయాలలో తపన కలిగించే విమర్శకు ఇంకా అవకాశం వుంది — అని ఆయన ప్రసంగించారు. ఆంధ్రపత్రిక ప్రధాన విలేఖరి శ్రీ పి. వి. ఆర్ శర్మ వందనసమర్పణతో సంస్మరణసభ సమాప్తమైంది.

ఉపశ్రుతి :

ఏం తీసుకుంటారు, కాఫీయా, టీయా? అనడిగారు మిత్రులు శ్రీ రావూరి భరద్వాజ. ఏమీ తీసుకోనండీ అన్నాను. గురూగారూ క్షమించండి. వేడి కలిగించే పానీయాలు పుచ్చ వేమో! అన్నారు పక్కనున్నవారు. ఇంకేమి వేడి అరవయ్యేళ్ళు దాటాక. వంటల్లో కూచున్నా వేడి పుట్టదు అన్నారు శ్రీకాంత్ కరు. అప్పటికీ ఆపా మాత్రలుంటాయి అన్నాను. అబ్బో అంటూ విరగబడి నవ్వారు అంతా!

— తిరుమల రామచంద్ర ●



వారఫలం

31-8-1979 శుక్రవారం మొదలు
6-9-1979 గురువారం వరకు

మేషం :— గ్రహబలం అనుకూలం. వారఫలం యోగదాయకం. సర్వకార్యానుకూలత సంభవం. వారం చివరిరోజులు మిత్రసాంగత్యం, పెద్దల పరిచయ భాగ్యం లభ్యం. అనుకున్న విధంగా పనులు నెరవేరే మార్గాలున్నాయి. సన్నిహితులతో వాదులాడవచ్చు. వ్యాపారానుకూలత అవారం. స్త్రీలకు :— యోగాభివృద్ధికి లోపం లేదు.

వృషభం :— కుటుంబ విషయ పరిష్కారానికి, ఉపయోగపడే వారం. కుటుంబ పెద్దలతో వాదోపవాదాలుంటాయి. గౌరవానికి లోపం సంభవించే వారం. జాగ్రత్తగా వ్యవహరించకపోవడం మంచిదికదా! వ్యాపారంలో గాని, ఉద్యోగంలోగాని సామాన్య ఫలితమే. స్త్రీలకు :— సర్వరంగాలలో విజయం సమకూడే దినాలు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త!

మిథునం :— కొంతకాలంగా, ప్రయత్నించినా సాధ్యంకాక విడిచిన పనులు ఈ వారంలో నెరవేరే అవకాశమున్నది. లాభసాటి బేరాలుంటాయి. వస్తుసేకరణకు పనులకొనటానికి అనుకూల వారం. వారఫలం లాభదాయకంగా ఉంటుంది. చాలా కాలంగా దూరంగా విడిపోయిన మిత్రులు దగ్గర చేరుతారు. మీకు ఆనందమే గాక, కార్యభారం కూడ తగ్గుతుంది. స్త్రీలకు :— వివిధ రంగాలలో అనుకూల పరిణామాలుంటాయి.

కర్కాటకం :— ఇతరుల పనులలో జోక్యం కలుగజేసుకోకండి. చిక్కిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకోండి. అంతగా ఎవరినీ నమ్మరాదని గ్రహించండి. వారంమంచిదైనా మీకు సహాయపడుతారని విశ్వసించకండి. ప్రాతవాళ్ళు, బాగా కృషి చేయటం వల్ల మీకు రాణింపు ఉంటుంది. సంఘంలో గౌరవం ఉంటుంది. స్త్రీలకు :— సంఘ కార్యాలలో తృప్తి, ఆనందం కల్గుతుంది, ఉద్యోగస్థులకు లాభదాయకమైన వారం.

సింహం :— రోగట వగంలో నిలిచిన కార్యాలు మీ కృషిచేత ఈవారంలో సఫలమవుతాయి. కార్యరంగానికి దిగి మీ అభీష్టం నెరవేర్చుకోండి. వారగ్రహస్థితి అనుకూలప్రదం. ఉపాధ్యాయ వృత్తిలోని వారికి అవకాశాలధికం. కుటుంబవ్యవహారంలో ఆనందం అధికం. స్త్రీలకు :— వివిధ రంగాలలో అనుకూలత, లాభం చేకూరే వారం! కళారంగంలో కొందరకు ఖ్యాతి లభిస్తుంది.

కన్య :— కుటుంబ పరిస్థితుల, ఈవారం మీరు సుఖంగా కాలక్షేపం చేస్తారు. పుణ్యకార్యాలకు, దైవకార్యాలకు వ్యయం చేస్తారు. బంధు సాయం, మిత్రసహాయం ఈవారంమీకు సానుకూలపడుతుంది. ఆదాయం కలదు. అప్రయత్నంగా ద్రవ్యాదాయం ఉన్నది. మానసిక ఫలితం కాక పరోక్షవిధంగా లాభం సమకూడుతుంది. స్త్రీలకు :— సర్వతోముఖాభివృద్ధి కలదు.

తుల :— వారారంభ కాలమే లాభదాయకంగా కనిపిస్తుంది. పత్రిక, ఫిల్ము రంగానుభవం గల వారికి ఆదాయం కలిసివస్తుంది. వారఫలం అనుకూలంగా ఉండటం గమనించుతారు. ఒడిదుడుకులు అడపాదడపా కనిపించినా వారమంతా సుఖప్రదం. ఆనందదాయకమని, ద్రవ్యాదాయం కలదని గ్రహిస్తారు. స్త్రీలకు :— గృహకార్యభారంతో, అధికవ్యయంతో వారం గడుస్తుంది.

వృశ్చికం :— ఈ రాశివారికి వ్యాపారానుకూలత కలదు. కొన్ని నెలలుగా జరుగని పనులు ఈ వారంలో ముగిసిపోవటం గమనిస్తారు. సంతానాన్ని గూర్చి శ్రద్ధ తీసుకోవాలి. రావలసిన డబ్బు సమయానికి అందటం కూడ ఈవారం ప్రత్యేకత. ప్రమోషన్ సూచన కొందరి విషయంలో కలదు. పాతపట్టు ధోరణి సవరించి మంచి పనులు నెరవేర్చుకోండి. స్త్రీలకు :— సుఖశాంతి సంపదలుంటాయి.


ధనుస్సు :— భారీ వ్యాపారులకు అనుకూలసమయం. కృషి చేసి సర్వకార్యానుకూలత సంపాదించుకోండి. సారస్వత ప్రియులకు, రచనా వ్యాసంగం, కళారంగానుభవం గల వారికి సంతృప్తి. నిత్యకార్యక్రమాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహించండి. స్త్రీలకు :— ఉద్యోగాభివృద్ధి, శుభకార్యాలోచనలు, ఆదాయాభివృద్ధి కలదు.

మకరం :— ఈరాశివారిలో కొందరకు ఉద్యోగాభివృద్ధి సంభవం. కొందరు పైవారి ఆదరాభిమానాలతో పైమెట్టునెక్కుతారు. ఇంట జరుపదలచిన శుభకార్యాలోచనలు ఫలించవచ్చు. వృత్తివ్యాపారములలో అభివృద్ధికి చెప్పుకోదగిన మార్గం. అనుకోకుండా మిత్రసహాయం, పెద్దల ఆదరాభిమానాలు లభిస్తాయి. స్త్రీలకు :— వారమంతా మంచిగా జరుగుతుంది. బంధు సహాయం లభ్యం.

కుంభం :— సంతోషంగా వారం జరగాలని వాంఛిస్తారు. కాని, గ్రహస్థితి అందుకు దోహదం చేస్తే మంచిదే. మంచి ఫలితాలు పొందుటకు, ఇంకా కొంత కాలం పట్టులం నిజం. సుఖంగా కాలంగడపాలని వాంఛించటం ఉంటుంది. కష్టాల నెదుర్కొనక తప్పదు. కొందరు మిమ్ముల్ని కార్యశీలురుగా చూడటం కూడా సంభవిస్తుంది. స్త్రీలకు :— ఆరోగ్యం, ఉత్సాహాలకు లోటులేదు.

మీనం :— రేవతి నక్షత్ర జాతకులు సత్ఫలితాలనుభవించేకాలం. శుభ ఫలితాలే అధికం. పూర్వాభాద్ర వారికి, అదృష్టప్రదమైన కాలం. అనుకూల వాతావరణం సమకూడుటచేత, అన్ని పనులు క్రమంగా నెరవేరుతాయి. ఉద్యోగస్థులకు స్థలమార్పు చెప్పవచ్చు. స్త్రీలకు :— శుభాశుభ మిశ్ర ఫలితాలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.

విద్వాన్ కౌట సత్యరంగయ్య శాస్త్రి ★



ఉత్తరాలు

(5 వ పేజీ తరువాయి)

ముఖచిత్రం

ఒకనాడు తెలుగు సినీ పరిశ్రమలో సాటిలేని మేటి నటిగా వెలుగొంది, తన నటనా చాతుర్యంతో ఆంధ్రుల అభిమానాన్ని చూరగొని, ... కొన్ని రోజులు ఉన్నట్టుండి ... ముఖచిత్రం పత్రికపై చూడగానే మాకు కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. మళ్ళీ ఇప్పుడు ఈ ముఖచిత్రం వేసి మమ్మల్ని ఆనందపరిచిన మీకు మా కృతజ్ఞతలు. నవల సీరియల్ మంచిదిగా సాగుతోంది. ప్రతి వారం రెండు కథలు వేస్తున్నారు.

రవి యస్. ఉమకొండ, ఎమ్మిగనూరు.

తాజాకాలం

3 8 79 పత్రికలో తాజా కాలం చాలా బాగుంది. నిజానికి దేశమంతా రాజనారాయణ్ చేసిందే కదా. పదవి వ్యామోహం. ఎందరు ఎన్నాళ్లలో ప్రధాన మంత్రులుగా. అందుకే రాజకీయ చంద్రులు అన్నారు, ... రెండువారాలు ప్రచురించిన ప్రమాద సంభవం కథ బాగుంది. ఆఫీసుల్లో పని చేసే యువతుల పరిస్థితులు, ఎలాంటిది నాన్నగారు చిన్నప్పటినుంచి వారి జీవితాలు పాడుచేస్తున్నారో ఈ కథ వివరంగా తెలుపుతోంది. ... వారి జీవితాలు ... అందరికీ ... ఇలాంటి కథలు మరిన్ని ప్రచురించాలని కోరుతున్నాం.

... విజయవాడ

సామాన్యుని సణుగుడు

చిరునవ్వులు చిందించే ఎన్. టి. రామారావు ముఖచిత్రంతో ఆదివారం 17.8 79 ఆంధ్రపత్రిక వారపత్రికకు ఒక ప్రత్యేక ఆకర్షణను కలిగించింది. ... చాలా బాగా వేశారు.

ముఖ్యంగా ఆదివారం రాగతి పండరిగారి ... కార్టూన్లు ... చదివి కడుపు చెక్కలయ్యేటట్లు నవ్వుకున్నాం.

— (పత్రిం, రామచంద్ర, ..., జీ., ...)
(బరంపురం)

ధర్మపథం

10 8.79 సావిత్రి ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది.

ధర్మపథం చాలా బాగున్నది. సీరియల్స్ రసవత్తరంగా సాగుతున్నాయి. ప్రచురించిన రెండు కథలు బాగున్నాయి.

—బలిజపరమేశ్వరప్ప, పరిత (వ్యాలక్పురి)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



"ఊర్వశీ నీవే నా ప్రేయసి"లో
సుభాషిణి, ప్రకాష్


సమతా మూవీస్
ఈస్ట్మన్ కలర్
దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాత: కె. చటర్జీ
సంగీతం: చక్రవర్తి
లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర
SKEE PUBS